సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
సంపుటి: 17 | సంచిక: 106
పేజీలు: 08 | వెల: రూ.2:00
హైదరాబాద్ | మంగళవారం 14 ఏప్రిల్ 2026
Published from Hyderabad, Vijayawada.

## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు

- వికలాంగులకు ట్రై సైకిళ్లు
- మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ
- ఫోన్‌ల కొనుగోళ్లలో అక్రమాలు లేవన్న తుమ్మల



ఖమ్మం,ఏప్రిల్13(సాక్ష్యం): సంక్షేమ పథకాల అమలు, మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ముందడుగు వేసింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని,

మిగతా 3 లో..



## పోలింగ్ కేంద్రాల్లో బయోమెట్రిక్స్‌పై పిల్

కేంద్రం, ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ,ఏప్రిల్13(సాక్ష్యం): ఎన్నికల నిర్వహణ విషయంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. దొంగ ఓట్లను అరికట్టేందుకు

మిగతా 2 లో..



## దోస్త్ నోటిఫికేషన్ వచ్చేసింది

- వచ్చే విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు
- 15నుంచి సీట్ల భర్తీకి తొలివిడత ప్రక్రియ

హైదరాబాద్,ఏప్రిల్13(సాక్ష్యం): రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం 2026-27లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి నిర్వహించే

మిగతా 2 లో..




## టెట్ నోటిఫికేషన్-2026 విడుదల

- జూన్ 15 నుంచి 30 వరకు పరీక్షలు
- ఏప్రిల్ 15 నుంచి దరఖాస్తులు షురూ

హైదరాబాద్,ఏప్రిల్13(సాక్ష్యం): తెలంగాణలో టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష) నోటిఫికేషన్-2026 విడుదలైంది. ఏప్రిల్ 15 నుంచి దరఖాస్తులు ప్రారంభం కానుండగా, 30 వరకు ఆన్‌లైన్‌లో

మిగతా 2 లో..




# దక్షిణాదికి అన్యాయం

## ఇందులో బిజెపి రాజకీయ కుట్ర దాగి ఉంది

డీలిమిటేషన్ అనేది చాలా ప్రమాదకర దిశలో వెళ్తోందని రేవంత్ రెడ్డి అన్నారు. చిన్న రాష్ట్రాలు, దక్షిణాదికి అన్యాయం చేసే కుట్రను మోదీ చేస్తున్నారని, కుటుంబ నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలు సమర్థంగా అమలు చేశాయని, ఉత్తరాదిలో కుటుంబ నియంత్రణ సరిగా జరగకపోవటంతో జనాభా విపరీతంగా పెరిగిందని ఆరోపించారు. జనాభా అంతరం వల్లనే నియోజకవర్గాల పెంపును కేంద్రం గతంలో వాయిదా వేసిందని, జనాభా ప్రాతిపదికన చేస్తే చిన్న రాష్ట్రాలు నష్టపోతాయని భావించారని పేర్కొన్నారు 2026 వరకు సీట్ల పెంపు వద్దని 2001లో వాజ్‌పేయి సర్కార్ చట్ట సవరణ చేసిందని గుర్తు చేశారు.

- మహిళలంటే బీజేపీకి చిన్నచూపు
- మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్
- పునర్విభజనను రాజకీయ పావుగా వాడుకుంటున్న మోడీ
- జనాభా లెక్కల అనంతరం మహిళా బిల్లు అని చెప్పారు
- ఆ మేరకే గతంలో బిల్లు పెట్టి.. ఇప్పుడీ హడావిడి ఎందుకు?
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై అనుమానాలు ఉన్నాయి
- 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలి
- జనాభా లెక్కల తరువాత నియోజకవర్గాల పునర్విభజనపై చర్చ
- దక్షిణాదిని దెబ్బతీసే కుట్రలో భాగంగానే ఉత్తరాది సీట్ల పెంపు
- 50శాతం సీట్ల పెంపు ఏ ప్రాతిపదకనో ఎందుకు చెప్పడం లేదు
- మీడియా సమావేశంలో కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం
- 15మంది బీజేపీ అధ్యక్షులు మారినా.. మహిళలకు చోటేది
- ముఖ్య పదవుల్లో కూడా మహిళలకు చోటివ్వని బీజేపీ
- కాంగ్రెస్‌లో ఇందిర, సోనియాలు అధ్యక్షులుగా పనిచేశారు
- బండి సంజయ్ విమర్శలు మాని నిజాలు తెలుసుకోవాలి
- మీడియా సమవేశంలో సీఎం రేవంత్ రెడ్డి చురకలు

హైదరాబాద్,ఏప్రిల్13(సాక్ష్యం): మహిళారిజర్వేషన్లు, పునర్విభజనను కలపడంతో రాజకీయ కుట్ర ఉందని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 2026 జనాభా లెక్కల ప్రకారం మహిళా రిజర్వేషన్లబిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు కట్టుబడి ఉంటామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. హిళల రాజకీయ సాధికారితకు కాంగ్రెస్ మొదటి నుంచి కట్టుబడి ఉంది..నియోజకవర్గాల పునర్వభజనను ప్రధాని మోదీ రాజకీయ పావుగా ప్రమాదకరంగా వాడుకుంటున్నాడని ఆరోపించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో సంబంధించిన అంశం కాదని స్పష్టం చేసిన సీఎం రేవంత్, దీనిని మహిళా రిజర్వేషన్లతో కలిపి చూపించడం సరైంది కాదన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను కలిపి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని విమర్శించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ఆయన మత్రులు, ఎంపిలు, ఇతర నాయకులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం జరుగుతోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఓటుహక్కు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళలు ముఖ్యమైన పదవులు

మిగతా 2 లో..

## ఐటీ ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి

- ఆదివాసీ, గిరిజనుల సమగ్ర అభివృద్ధికి కృషి
- సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టీకరణ




హైదరాబాద్,ఏప్రిల్13(సాక్ష్యం): ఆదివాసీ, గిరిజన ,ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మౌలిక వసతుల కల్పనకు అడ్డంకిగా ఉన్న సమస్యల పరిష్కారం పైన ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన తెలిపారు. ఆదివాసీ, గిరిజన,ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల పైన మంత్రి సీతక్క నేతృత్వంలో

మిగతా 3 లో..

# పతాక స్థాయికి..

- ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనం
- ఇరాన్ ఓడరేవులను అడ్డుకుంటోన్న అమెరికా
- పెద్దఎత్తున రంగంలోకి అమెరికా బలగాలు
- పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు
- ఇరాన్‌పై దాడికి ట్రంప్, ఇజ్రాయిల్ సమాలోచనలు
- ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన
- హోర్ముజ్ దిగ్బంధిస్తే తీవ్ర పరిణామాలు
- ఘాటుగా హెచ్చరికలు చేసిన ఇరాన్
- అమెరికా ట్యాంక్ విమానానికి తూట్లు
- భారీగా నష్టం కలిగించిన ఇరాన్



వాషింగ్టన్,ఏప్రిల్13(సాక్ష్యం): అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరో మలుపు తిరిగాయి. హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు ఇరాన్ ససేమిరా అంటుండగా ఆ దేశ ఓడరేవులను అమెరికా దిగ్బంధించడం ప్రారంభించింది. ఇరాన్ ఓడరేవుల్లోకి ప్రవేశించే, అక్కడి నుంచి బయటకు వెళ్లే అన్ని నౌకలను అడ్డుకుంటోంది. తమ ఓడరేవులను దిగ్బంధిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించిన ఇరాన్, తమ ఓడరేవుల

మిగతా 5 లో..

## 22 నుంచి ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె

- సమ్మెకు వెళ్తున్నట్లు జేఏసీ ప్రకటన
- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి
- జేఏసీ వైస్‌ఛైర్మన్ థామస్‌రెడ్డి డిమాండ్



హైదరాబాద్,ఏప్రిల్13(సాక్ష్యం): తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఏప్రిల్ 22 నుంచి సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. గత నెల 13న సమ్మె నోటీసులు ఇచ్చామని, రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన రాలేదని ఆర్టీసీ జేఏసీ తెలిపింది. సమ్మె నివారణ చర్యలు ప్రభుత్వం

మిగతా 3 లో..

## మహిళా రిజర్వేషన్లపై రేవంత్‌కు అవగాహన లేదు

- పార్లమెంట్ చర్చలో ఎంపీలు ఎవరైనా మాట్లాడవచ్చు
- రేవంత్ ఎక్స్ పోస్ట్‌పై కిషన్ రెడ్డి అభ్యంతరం

హైదరాబాద్,ఏప్రిల్13(సాక్ష్యం): మహిళా రిజర్వేషన్లపైన సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లోపంతో మాట్లాడుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 15, 16, 17 తేదీల్లో పార్లమెంట్‌లో జరిగే చర్చలో అందరు ఎంపీలు మాట్లాడవచ్చని వెల్లడించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ప్రధానమంత్రి

మిగతా 3 లో..



## బీఆర్‌ఎస్‌తో పొత్తు ఇక్కడికే పరిమితం

ఖానాపూర్ సభలో బీజేపీ అధ్యక్షుడు రాం




నిర్మల్,ఏప్రిల్13(సాక్ష్యం): పొత్తులపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించడాన్ని పురస్కరించుకుని నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. ఖానాపూర్‌లో బీఆర్‌ఎస్‌తో జరిగిన పొత్తు స్థానిక నాయకుల మధ్య మాత్రమే జరిగిందని.. పార్టీ స్థాయిలో కాదని వివరించారు. ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, పోలీసుల బలంతో గుండాయిజం చేసినా ప్రజలు బీజేపీకి మద్దతు ఇచ్చి పట్టం కట్టారని అన్నారు.

మిగతా 3 లో..

సాక్ష్యం



# సంపాదకీయం

## అంబేడ్కర్ ఆశయాలకు పట్టం కట్టాలి !

అంబేడ్కర్ మహాశయుడు ఈ దేశం గురించి గొప్పగా కలలు కన్నారు. తన దేశాన్ని ఉన్నతంగా చూడాలను కున్నారు. అస్పృశ్యతను పూర్తిగా నిర్మూలించడంతో పాటు, అందరికీ విద్య దక్కాలన్న ఆశయం ఆయనది. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధి కారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారు. వివిధ రకాల భాషలు, ఆచారాలు, మతాలూ ఉన్నటువంటి ఈ దేశంలో ఆయన ముందు చూపుతో రాసిన రాజ్యాంగం అనుసరించి ఇప్పుడు మన దేశం నడుస్తుంది అంటే ఆయన గొప్పతనం ఏంటో అర్థం అవుతుంది. ఆయన కేవలం దళితుల కోసమో లేక వాళ్ళ రిజర్వేషన్ ల కోసమో మాత్రమే కృషి చేయలేదు. ఆడవాళ్ళకి మగవాళ్ళకి సమానమైన జీతాలు ఉండాలని, ఆడవాళ్ళకి ప్రెగ్నెన్సీ టైం లో లీవ్స్ ఇవ్వాలని, పని గంటల సమయాన్ని 12 నుండి 8 గంటలు చేయాలనీ, స్త్రీలకూ ఆస్తి హక్కు ఇవ్వాలని ఇలా ఎన్నో అంశాలలో ఈయన కృషి చేసారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యావత్ భారతావని ఆయన ఆశయాలపై ఇప్పటికైనా అధ్యయనం చేయాలి. ఎంతసేపు అంబేద్కర్ పేరు చెప్పి విగ్రహాలు పెట్టడం, సభలు పెట్టడం కాదు. ఆయన దేశానికి అందించిన విలువైన సూచనలు పాటించలి. ఆయన కోరుకున్న సమాజం కోసం పాలకులు ఆలోచన చేయాలి. అందుకు నడుం బిగించాలి. జయంతి సభల్లో ఉపన్యాసాలు ఇవ్వడం మానాలి. ఒకానొక సమయంలో అంటరానితనం పేరు తో అట్టడుగు వర్గాల ప్రజల పరిస్థితి ఏవిధంగా ఉండేదన్నది ఆయన జీవితమే పెద్ద ఉదాహరణ. అప్పటి వరకు మూగ బోయిన అణగారిన ప్రజలకు గొంతుకయ్యాడు. అయితే కొందరు రాజకీయంగా ఆయనను ఎదగకుండా చేశారు. స్వాతంత్య్రం రాగానే నెహ్రూ బదులు అండేబ్కర్‌ను ప్రధానిని చేసివుంటే మనదేశ రాత మరోలా ఉండేది. కానీ నెహ్రూ, గాంధీల కుట్రలకు ఆయన బలయ్యారు. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆర్థిక నిపుణుడు, దళితో ద్దారకుడు, మహా మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఇలా ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే. అందుకే నేమో ఆయనను ఆనాటి నేతలు దూరం పెట్టారు. ఈనాటి నేతలు విగ్రహాలు పెట్టి, కేవలం చెక్క భజనలు చేస్తున్నారు. కానీ ఆయన స్వప్నించిన భారతాన్ని ఆవిష్కృతం చేసే ప్రయత్నాలు చేయడం లేదు. 1891 వ సంవత్సరం ఏప్రిల్ 14 వ తేదీన రాంజీ మాలోజి సక్పాల్ ,భీమాబాయ్ దంపతులకు మధ్యప్రదేశ్ లోని మావ్ గ్రామంలో మహర్ కులంలో అంబేద్కర్ జన్మించారు. అప్పట్లో ఈ కులం వారిని అంటరానివారిగా పరిగణించేవారు. దళితుడు అనే కారణంతో ఈయన చిన్న వయసు నుండే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. చిన్నప్పుడు వాళ్ళ అన్నయ్యతో కలిసి వేరే ఊరుకి నడిచి వెళ్తుంటే బాగా దాహం వేయడంతో దగ్గరలో ఉన్న ఒక ఇంటికి వెళ్లి తాగడానికి నీటిని అడిగితే అంబేద్కర్ మహర్ కులానికి చెందిన వారు అని తెలిసి నీళ్లు ఇవ్వకపోగా, పక్కనే ఉన్న మురికి గుంటలో నీటిని తాగమని తిట్టి పంపించారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇలాంటి అనేక అవమానాలను అంబేద్కర్ ఎదుర్కొన్నారు. అందుకే ఇలాంటి వ్యవస్తను నిరసించాడు. అలాగని మిగతా కులాల వారిని ఏనాడూ ఆయన ఈసడించుకోలేదు. ఇది వ్యవస్థాగతమైన లోపంగా గుర్తించారు. తన ఆలోచనలను రాజ్యాంగ రచనలో చూపారు. భారత దేశం ఉన్నతంగా ఉండాని కోరుకున్నాడు. దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే విషయాన్ని నిర్మోహమాటంగా చెప్పారు. కానీ వారెవ్వరూ అంబేద్కర్‌ను లెక్కచేయలేదంటే, ఆయన పట్ల వారికి గల ప్రేమానురాగాలు ఏపాటివో వేరుగా చెప్పాల్సిన పనిలేదు. అమెరికాలో మొదటి సారిగా అంబేద్కర్ స్వేచ్ఛ అంటే ఏంటో చూసారు. అప్పుడు భారత దేశంలో ఉన్నట్టుగా కుల, జాతి వివక్షత లేదు. అందరికి సమానమైన గౌరవం, అవకాశాలు దక్కేవి. 1917 లో అంబేద్కర్ వెనక్కి వచ్చి ఒప్పందం ప్రకారం బరోడా సంస్థానంలో రక్షణశాఖలో ఉద్యోగంలో చేరారు.క్కడ ఆయనకి ఒక గొప్ప అధికారిగా ఉద్యోగం దక్కింది కానీ ఈయన నిమ్న కులస్తుడు కావడంతో ఆయన కింద ఉండే ఉద్యోగులు కూడా ఆయనని గౌరవించే వారు కాదు. ఏదైనా ఒక ఫైల్ ఇవ్వాలంటే దూరం నుండే ఆయన టేబుల్ మీదకు విసిరేసేవారు. చదవాలన్న, పని చేయాలన్న, ఉండడానికి ఇల్లు కావాలన్నా, చివరికి నీళ్లు తాగాలన్న కూడా కులం అడ్డు వచ్చేది. ఉద్యోగం చేసుకుంటూనే 1927 నుండి అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడం మొదలు పెట్టాడు. ఇలా మహద్ లో దళితుల మహా సభని ఏర్పాటు చేసారు. దేశంలో నలుమూలల నుండి కొన్ని వేళ మంది దళితులు ఆ సభకు హాజరయ్యారు. అప్పటివరకు దళితులు మహద్ లోని చెరువులో నీటిని తాగడానికి అనుమతి ఉండేది కాదు. కానీ అంబేద్కర్ ఆ సభలో దానికి వ్యతిరేకంగా పోరాడి ఆ చెరువులో నీటిని తాగడానికి అనుమతి వచ్చేలా చేసారు. కొల్హాపూర్ మహారాజ్ సాహు మహారాజ్ అస్పృశ్యత , అంటరానితనాన్ని నివారించడానికి కృషి చేస్తున్నారు అని తెలుసుకుని ఆయన సహకారంతో మూగ వాళ్ళకి నాయకుడు అనే అర్థం వచ్చేలా 'మూక్ నాయక్' అనే పత్రికను అలాగే బహిష్కృత్ భారత్, జనతా , ప్రబుద్ధ భారత్ అనే పత్రికలూ నడిపారు. ళితులకు బడులలోకి, గుడులలోకి వెళ్ళడానికి అనుమతి పొందేలా ఉద్యమాలు చేపట్టి విజయం సాధించారు. ఆయన అంత స్థాయికి ఎదిగారు అంటే కారణం చదువు. ఃూబట్టే ఆయన అందరికి చదువు అందాలని కృషి చేసారు. ఆయితే సంపద కోసమో, అధికారం కోసమో పోరాటం చేయలేదు అట్టడుగు వర్గాల స్వేచ్ఛ కోసం ఆయన పోరాడేవారు. శోధించు, సమీకరించు, పోరాడు అనే సిద్ధాంతంతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, కులమాత బేధాలు లేని సమాజం కోసం కృషి చేసేవారు.స్వాతంత్రం వచ్చిన తరువాత అంబేద్కర్ కి కేంద్ర మండలిలో మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రి గా పదవి వచ్చింది. అంతేకాదు భారత దేశపు రాజ్యాంగాన్ని రాసే అవకాశం దక్కింది. అయితే రాజ్యాంగం రచించడానికి నియమించిన సభ్యులలో ఒకరు రాజీనామా చేయడం, మరొకరు మరణించడం, కొంతమంది అమెరికాలో ఉండిపోవడం, మరికొంతమంది రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులవడం ఇలా రకరకాల కారణాల వలన భారత రాజ్యాంగం రచించే బాధ్యతంతా అంబేద్కర్ మీద పడింది. దాంతో ఆయన రాత్రీపగలు అనే తేడా లేకుండా నిరంతరం రాజ్యాంగ రచనలోని ఉండేవారు. తరువాత కొద్ది రోజులకి అనారోగ్యం కారణంగా 1956 డిసెంబర్ 6 వ తేదీన అంబేద్కర్ మరణించారు. ఆయన మరణించినగాని ఆయన కృషి ఇప్పటికీ ఎంతో మంది జీవితాలలో వెలుగుని నింపుతుంది. ఒకవేళ ఆయన పూనికుని ఉండకపోతే ఈనాటికి బడుగు బలహీన వర్గాల జీవితాలు ఇంకా అలాగే ఉండిపోయే వేమో.

## దోస్త్ నోటిఫికేషన్ వచ్చేసింది

మొదటిపేజీ తరువాయి..

దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. ఈనెల 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ ప్రక్రియ కొనసాగుతుంది. అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఒక మే 14వ తేదీన తొలి దశ సీట్ల కేటాయింపు జరగనుంది. సీట్ల కేటాయింపు అనంతరం ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఇక రెండో దశ సీట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 15వ తేదీ నుంచి మే 25వ తేదీ వరకు కొనసాగనుంది. మే 15వ తేదీ నుంచి మే 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. మే 30వ తేదీ సీట్లు కేటాయిస్తారు. మూడో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 31వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు జరగనుంది. జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. జూన్ 20వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో, మూడో విడత సీట్ల కేటాయింపు అనంతరం కూడా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్యలో



హాజరై అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. జూన్ 29, 30వ తేదీల్లో ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూలై 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

# దక్షిణాదికి అన్యాయం



మొదటిపేజీ తరువాయి..

చేపట్టిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ రెండూ వేర్వేరు అంశాలని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి, వీటిని కలిపి బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా 2011 జనాభా లెక్కల ఆధారంగా ఈ రెండు అంశాలను అనుసంధానించడం వెనుక రాజకీయ కుట్ర, వివక్ష ఉన్నాయని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పూర్తి మద్దతు ఉందని ప్రకటించిన సీఎం రేవంత్, ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ సీట్ల ఆధారంగానే ఈ బిల్లును అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే ఈ బిల్లును అమలు చేసి ఉంటే, మరింత మంది మహిళలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యేవారని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.రాజ్యాంగంలోనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అప్పటికిప్రపంచంలోని చాలా దేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేదు. పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా, లోక్ సభస్పీకర్ గా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్లుగా చాలా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో మహిళలకు కాంగ్రెస్ అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. మహిళలనాయకత్వంలోపనిచేసిన పార్టీ కాంగ్రెస్.. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లోమహిళలకురిజర్వేషన్లుతీసుకువచ్చారు.. సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు.. అప్పుడు రాజ్యసభలో ఆమోదించారు..బీజేపీ సహకరించకపోవడం వల్లనే లోక్ సభలోమహిళారిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదన్నారు. ఇంతకాలం ప్రధాని మోదీ ఈ బిల్లును పట్టించుకోలేదు. 2023 లో మహిళారిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుఇచ్చింది.. 2026 జనాభాలెక్కల తర్వాతగెజిట్ ఆధారంగా మహిళారిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేశారు... 2026జనభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011జనాభాలెక్కల ఆధారంగా చట్టం ముందుకు తెస్తున్నారు.. 2026జనాభా లెక్కలప్రకారం నిబంధనను సవరించుకుంటే 2029 లోక్ సభతో పాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలుచేయొచ్చన్నారు. ఇకపోతే 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేయాలని ఎన్డీయే చూస్తోందన్నారు. కానీ, 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నది కాంగ్రెస్ డిమాండ్ అని చెప్పారు. ఈ రెండింటినీ కలపడం, పాత జనాభా లెక్కల ప్రకారం వెళ్లడంలో కుట్ర ఉందని ఆక్షేపించారు. 33శాతం మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఈ రిజర్వేషన్లను ఆర్నెల్లలోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్ ప్రక్రియ చాలా ప్రమాదకర దిశలో వెళ్తోంది. చిన్న రాష్ట్రాలు, దక్షిణాదికి అన్యాయం జరిగేలా మోదీ కుట్ర చేస్తున్నారు. కుటుంబ నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలు సమర్థంగా అమలు చేశాయి. ఉత్తరాదిలో అది సరిగ్గా అమలు కాకపోవడం వల్లే జనాభా విపరీతంగా పెరిగింది. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు వద్దని దక్షిణాది రాష్ట్రాలు గట్టిగా చెప్పాయి. దక్షిణాది రాష్ట్రాల వ్యతిరేకత వల్ల మోదీ కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. ప్రతి రాష్ట్రంలో 50శాతం సీట్లు పెంచుతామని చెబుతున్నారు. ఇలా చేస్తే.. యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో సీట్లు బాగా పెరగనున్నాయి. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య లోక్‌సభ సీట్లలో అంతరం భారీగా పెరుగుతుందన్నారు. సీట్ల పెంపు తర్వాత దక్షిణాదిలో 195 లోక్‌సభ స్థానాలు అవుతాయి. ఉత్తరాదిలో సీట్లు 620కి పెరుగుతాయి. ఉత్తర, దక్షిణాది మధ్య ప్రస్తుతం ఉన్న 210 సీట్ల అంతరం 412కి పెరుగుతుంది. ఎన్డీయే ప్రభుత్వంలో దక్షిణాది రాష్ట్రాలకు ఏమాత్రం ప్రాధాన్యం దక్కడం లేదు. కేంద్రంలోని కీలక శాఖలు ఏవీ దక్షిణాది రాష్ట్రాలకు ఇవ్వడం లేదు. సీట్లు పెంచాలనుకుంటే అఖిలపక్షాన్ని పిలిచి మాట్లాడాలి. ఏ ప్రాతిపదికన 50 శాతం సీట్లు పెంచుతారు? సీట్లు 50 శాతం పెంచాలని మోదీకి ఏ దేవుడు చెప్పాడు? 50శాతం సీట్లు పెంచితే ఉత్తరాది, దక్షిణాది మధ్య తీవ్ర అంతరం ఏర్పడుతుంది. దక్షిణాదిపై చూపుతున్న వివక్షతో దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్షను మరింత పెంచేలా భాజపా వ్యవహరిస్తోందన్నారు. దక్షిణాది రాష్ట్రాల పరిస్థితి.. పన్నులు కట్టడం, దిల్లీకి వెళ్లి సలాం కొట్టడం అన్నట్లుగా ఉంది. దీనికి మేం వ్యతిరేకం. దక్షిణాది రాష్ట్రాలు దేశానికి ఫైనాన్షియల్ కేపిటల్స్. ఉత్తరాది రాష్ట్రాలు పొలిటికల్ కేపిటల్స్. పొలిటికల్ కేపిటల్స్ ఎప్పుడూ ఫైనాన్షియల్ కేపిటల్స్‌ని తక్కువగా చూస్తాయి. దక్షిణాది రాష్ట్రాలు ద్వితీయ శ్రేణి పౌరులుగా మిగిలిపోతారని అన్నారు. హైబ్రిడ్ ప్రాతిపదికన సీట్లు పెంచాలనేది మా డిమాండ్. కొత్తగా పెంచే సీట్లలో 50 శాతానికి జీడీపీని ప్రాతిపదికగా తీసుకోవాలి. కొత్తగా పెంచే సీట్లలో 136 సీట్లు జీడీపీ వృద్ధి ఆధారంగా పెంచాలి. మరో 136 సీట్లను జనాభా ప్రాతిపదికగా పెంచాలి. దేశానికి ఆదాయం ఇస్తున్న రాష్ట్రాలను గౌరవించాలి. చిన్న రాష్ట్రాలకు కూడా న్యాయం జరిగేలా గతంలో సీట్ల కేటాయింపు జరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియా సమావేశంల మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి, సీతక్క, పొంగులేటి, ఎంపిలు రఘురామిరెడ్డి, మల్లు రవి, సలహాదారు కేశవరావు తదితరులు పాల్గొన్నారు. సీట్ల పునర్విభజనలో పర్సంటేజీలు కాదు నెంబర్ ముఖ్యం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో నెంబర్ ముఖ్యం అంటూ.. వాజపేయి ప్రభుత్వం ఒక్క ఓటుతో పడిపోయిందని గుర్తు చేశారు. నెంబర్ లేకుండా రాజకీయాల్లో ఎవరూ ఎవరితోనూ చర్చలు చేయరని అన్నారు. ఇకపోతే ఇప్పటివరకు15 మంది బీజేపీ అధ్యక్షుల నియామకం జరిగింది.. కాని ఇప్పటివరకు భారతీయజనతా పార్టీ అధ్యక్షురాలి గా ఒక్క మహిళ నియామకంజరగలేదని సిఎం రేవంత్ చురకలంటించారు. బీజేపీకి మహిళ పట్లగౌరవం, చిత్తశుద్ధి ఉందో అర్థమౌతుందన్నారు. ఇందిరాగాంధీ, సోనియా గాంధీ నాయకత్వంలో అతి ఎక్కువ కాలం పనిచేసిన పార్టీ కాంగ్రెస్ మహిళలకు అన్యాయం చేస్తుందా.. అని ప్రశ్నించారు. బీజేపీకి మహిళను అధ్యక్షురాలిగా నియమించుకున్న తర్వాత బండి సంజయ్ మాట్లాడాలన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలుదక్షణాది రాష్ట్రాల్లోని ఎస్సీ,ఎస్టీ, మహిళలకు వ్యతిరేకం.. అన్నారు. మా ఎంపీలు తెలంగాణను సాధించారు.. ఇప్పుడు పునర్విభజన పైన కూడా పోరాడుతారని సిఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలను కూడా ఐక్యం చేస్తాం అని అన్నారు. పార్లమెంట్ లో బిల్లును ఎలా ఆమోదిస్తారోచూస్తాం.. 60యేళ్లలోమహిళల కోసం కాంగ్రెస్ పార్టీ చాలా చేసింది..46యేళ్లలో ఒక్క మహిళను పార్టీ అధ్యక్షురాలిని బీజేపీచేయలేదు.. జనరల్ సెక్రటరీ ఆర్గనైజేషన్పదవి కూడా ఇవ్వలేదన్నారు. మహిళలను చిన్న చూపు చూడటమే బీజేపీలక్షణం.. ద్వితీయ శ్రేణి పౌరులుగా మహిళలను చూస్తున్నారు..స్వాతంత్ర్యం తెచ్చింది, రాజ్యాంగాన్ని తెచ్చింది, రిజర్వేషన్లుకల్పించింది కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు దేశాన్ని కాపాడుకునే బాధ్యత కూడా కాంగ్రెస్ దే.. అన్నారు. యాభై శాతంతో సీట్ల పునర్విభజన జరిగితే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు మోదీ ఇంటి ముందు బంట్రోతులుగానిలబడాల్సివస్తుంది.. వాళ్ల అవసరం ఇక ముందు ఉండదన్నారు. అన్ని దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, పంజాబ్ లాంటి చిన్న రాష్ట్రాలకు కుదీనిపైన లేఖ రాస్తానని సిఎం రేవంత్ అన్నారు. గతంలోనియోజకవర్గాలపునర్విభజన మూడు సార్లు జరిగింది.. 1967 లో 520సీట్లకు పెంచారు,1976 లో 542సీట్లకుపెంచారు..తర్వాత సిక్కిం నుంచి ఒక సీటు పెరిగి 543 కి పెరిగింది.. 2001 లో వాజ్ పేయి పునర్విభజన పైన చట్టసవరణ చేశారు. దాని వల్ల 2009 లో తెలంగాణకు17 ఎంపీ సీట్లు , ఆంధ్రాకు25 ఎంపీ సీట్లు వచ్చాయి...తెలంగాణ కు 119 అసెంబ్లీ సీట్లు, ఏపీకి175శాసన సభ సీట్లు పెరిగాయి.. స్థూల ఉత్పత్తిలోఅత్యధికంగాభాగస్వామ్యం చేస్తున్న రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలి.. ఈశాన్య రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనాభాప్రాతిపాదికన సీట్లు లేవు.. 100 శాతం జనాభాప్రాతిపదికన సీట్ల పెంపు జరగలేదు.. ప్రాతినిధ్యం కోసమే ఈశాన్య రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎంపీ సీట్లు ఇచ్చారని సిఎం గుర్తు చేశారు. సీట్ల పునర్విజభన పైన అఖిల పక్ష సమావేశంతో పాటు అన్ని సంస్థలతోసంప్రదింపులు చేయాలి.. పార్లమెంటులోపునర్విభజన పైన చర్చించాలి.. నిపుణలతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలి.. అన్ని అసెంబ్లీల్లో చర్చకు పెట్టి పార్లమెంటులో ఆమోదించి నిర్ణయం తీసుకోవాలి.. 2028 మార్చి వరకు ఈ ప్రక్రియను పూర్తి చేయొచ్చు...హడావుడి గా చేసి దేశంలో దక్షణ, ఉత్తరాది మధ్యగ్యాప్ పెంచొద్దని సిఎం రేవంత్ డిమాండ్ చేశారు.



## పోలింగ్ కేంద్రాల్లో బయోమెట్రిక్స్‌పై పిల్

మొదటిపేజీ తరువాయి..

పోలింగ్ కేంద్రాల్లో ఫింగర్ ప్రింట్, ఐరిస్ బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థను అమలు చేయాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణను చేపట్టేందుకు సోమవారం సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ మేరకు కేంద్రం, ఎన్నిక సంఘానికి నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీతో కూడిన ధర్మాసనం ఆ అంశంపై విచారణ చేపట్టింది. అయితే ప్రస్తుత జరుగుతున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ఈ విధానం అమలు చేయలేమని స్పష్టం చేసింది. తదుపరి పార్లమెంట్ లేదా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ విధానాన్ని అమలు చేయాలా అనే అంశాన్ని పరిశీలించాల్సి ఉందని ధర్మాసనం పేర్కొంది. ఈ విధానం అమలు చేయాలంటే నిబంధనల్లో మార్పులు అవసరమవుతాయని, అలాగే ప్రభుత్వ ఖజానాపై భారీ ఆర్థిక భారం పడుతుందని తెలిపింది. ఈ అంశంపై తమ స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, ఈసీతో పాటు పలు రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్‌ను న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేశారు. ఓటింగ్ ప్రక్రియలో అవినీతి, అనుచిత ప్రభావం, నకిలీ, డూప్లికేటు ఓట్లు వంటి సమస్యలు ఇంకా కొనసాగుతున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇవి ఎన్నికల స్వచ్ఛత, విశ్వసనీయతను దెబ్బతీస్తున్నాయని చెప్పారు. ఆర్టికల్ 324 కింద ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పూర్తి అధికారాలు ఈసీకి ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికల కోసం బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టే అధికారం ఈసీకి ఉందని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో బయోమెట్రిక్ ధృవీకరణ ఉంటే నిజమైన ఓటర్లు మాత్రమే ఓటు వేయగలరని చెప్పారు. దీంతో ఒక పౌరుడు-- ఒక ఓటు అనే సూత్రం కచ్చితంగా అమలు అవుతుందని వాదించారు. ఈ



విధానాన్ని ముఖ్యంగా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అమలు చేయాలని ఈసీఐని ఆదేశించాలని సుప్రీంకోర్టును కోరారు. ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఓటర్ ఐడీ కార్డులు, మాన్యువల్ వెరిఫికేషన్ విధానాల్లో పాత ఫోటోలు, డేటా పొరపాట్లు, రియల్ టైమ్ ధ్రువీకరణ లేకపోవడం వంటి లోపాలు ఉన్నాయని పిటిషన్‌లో అశ్విని కుమార్ పేర్కొన్నారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1950లోని సెక్షన్ 23(4) కింద ఆధార్ ఆధారిత గుర్తింపును ఇప్పటికే చెల్లుబాటు అయ్యే గుర్తింపు రుజువుగా గుర్తించారని తెలిపారు. అదే తరహాలో పోలింగ్ కేంద్రాలలో బయోమెట్రిక్ ధృవీకరణను అమలు చేయవచ్చని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో వేలిముద్ర, ఐరిస్ ఆధారిత బయోమెట్రిక్‌ను అమలు చేయాలని కోరుతూ, 2026 మార్చి 28వ తేదీన సీఈసీ, ఎన్నికల కమిషనర్లకు ఒక వినతి పత్రం సమర్పించినట్లు పిటిషనర్ పేర్కొన్నారు. అయితే దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఈ పిల్‌ను దాఖలు చేశారు. ఇక అక్టోబర్ 2025లో, ప్రభుత్వ కార్యాలయాల్లో బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్ అమలు చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ కేసును జస్టిస్ పంకజ్ మిథల్, జస్టిస్ ప్రసన్న బి. వరాలేల ధర్మాసనం విచారించింది. బయోమెట్రిక్ వ్యవస్థల వల్ల జవాబుదారీతనం, సమయపాలన పెరుగుతాయని కోర్టు అభిప్రాయపడింది. ఇలాంటి సాంకేతిక మార్పులు చేయడానికి ముందస్తు సంప్రదింపులు తప్పనిసరి కాదని కూడా స్పష్టం చేసింది. ప్రస్తుతం విచారణ చేపట్టిన ఈ కేసు తీర్పు భవిష్యత్ ఎన్నికల్లో సాంకేతిక మార్పులకు దారితీయవచ్చు. బయోమెట్రిక్ ఓటింగ్ అమలు జరిగితే, భారత ఎన్నికల వ్యవస్థ మరింత పారదర్శకంగా మారే అవకాశముంది.

## టెట్ నోటిఫికేషన్-2026 విడుదల

మొదటిపేజీ తరువాయి..

దరఖాస్తులు స్వీకరించనున్నారు. జూన్ 9 నుంచి టెట్ హాల్ టికెట్లు జారీ చేసి, జూన్ 15 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించనున్నారు. జులై 28 నుంచి 31 మధ్య ఫలితాలు విడుదల చేస్తామని ప్రభుత్వం తెలిపింది.



## 22 నుంచి ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె

మొదటిపేజీ తరువాయి..

చేపట్టాలని ఆర్టీసీ జేఏసీ కోరింది. తెలంగాణ ప్రభుత్వం, యాజమాన్యం ముందు 32 డిమాండ్లు పెట్టామని తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని జేఏసీ వైస్‌చైర్మన్ థామస్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు ఇవ్వాలని అన్నారు. ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని కార్మిక శాఖ కార్యాలయంలో లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులతో ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ నెల 9న సమావేశమయ్యారు. ఇప్పటికైనా ప్రభుత్వం, యాజమాన్యం కార్మికుల సమస్యల పరిష్కారంపై దృష్టిసారించి తమ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే కార్మిక శాఖకు, తమ యాజమాన్యానికి సమ్మె నోటీస్ ఇచ్చామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి గత రెండేన్నరేళ్లుగా ఆర్టీసీ కార్మికులకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురి వెంకన్న డిమాండ్ చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ఆర్టీసీని విస్తరించడం మంచిదే



అయినప్పటికీ అదే పేరుతో దానిని నిర్వీర్యం చేయొద్దని తెలిపారు. ప్రైవేటు ఎలక్ట్రిక్ బస్సుల వల్ల గుత్తేదారుల చేతుల్లోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని అందువల్ల వాటిని ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలనే రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంకన్న కోరారు. ఏ ఒక్క సమస్య పరిష్కారం కాకపోవడం వల్లనే కార్మికుల ఆవేదనను అర్థం చేసుకుని సమ్మెదిశగా వెళ్లాల్సి వస్తోందని అన్నారు. ఒక వేళ ఏదైనా పరిస్థితుల వల్ల ఆర్టీసీ సమ్మె జరిగితే దానికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని తెలిపారు. తమ డిమాండ్లకు పరిష్కారం లభించేంత వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ప్రభుత్వం సామరస్యంగా డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో జేఏసీ నేతలు మార్చి 13వ తేదీనే సమ్మె నోటీసులు ఇచ్చారు. అనంతరం లేబర్ కమిషనర్ కార్యాలయానికి వెళ్లి సమ్మె నోటీసు అందజేశారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే చేపట్టాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని, మహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా మహాలక్ష్మి పథకం కింద ఇచ్చే రూ.350 కోట్లలో ఎలాంటి కోతలు, షరతులు లేకుండా సక్రమంగా విడుదల చేయాలని వారు గతంలో సమ్మె నోటీసు ఇచ్చిన సందర్భంగా పేర్కొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు

మొదటిపేజీ తరువాయి..

అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు, వికలాంగులకు ట్రై సైకిళ్లు, మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ సందర్భంగా మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు. అంగన్వాడీల సేవలు అమూల్యమని, రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 'అంగన్వాడీలకు రాజకీయాలతో పనిలేదు. పేద ప్రజలకు, చిన్నారులకు సేవ చేసే గొప్ప భాగ్యం మీకు దక్కింది. యూనియన్ల పేరుతో గొడవలు చేయడం వల్ల జీవితాలు బాగుపడవు, నిబద్ధతతో పనిచేస్తే మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది' అని మంత్రి చెప్పారు. స్మార్ట్ ఫోన్ల కొనుగోలుపై జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. నేరుగా కంపెనీ నుంచే అతి తక్కువ ధరకే ఫోన్లు కొనుగోలు చేశామని, పారదర్శకత కోసమే ఈ డిజిటల్ విప్లవాన్ని అంగన్వాడీల్లో ప్రవేశపెట్టామని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా అంగన్వాడీలకు కొత్త భవనాల నిర్మాణం చేపడుతున్నామని, గతంలో తానే మంత్రిగా ఉన్నప్పుడు రెండుసార్లు జీతాలు పెంచిన విషయాన్ని ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన 'ఇందిరా మహిళా శక్తి సంబరాల'లో భాగంగా 500 మంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమంపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చును మంత్రి వివరించారు. డ్వాక్రా మహిళల కోసం ఈ ఏడాది 23 వేల కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేశామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటివరకు 10 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. పేదలందరికీ సన్నబియ్యం అందించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 14 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన రేషన్ బియ్యం అక్రమాలకు అడ్డుకట్ట వేశామని చెప్పారు. ముఖ్యంగా మహిళలు తమ పిల్లల చదువుపై దృష్టి సారించాలని మంత్రి కోరారు. ఖమ్మం జిల్లాలో 3,000 మంది పిల్లలకు గురుకులాల్లో చదువుకునే అవకాశం ఉందని, ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం ఏడాదికి 1.50 లక్షల రూపాయలు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ఉన్నత విద్య చదివిస్తేనే కుటుంబాలు పేదరికం నుంచి బయటపడతాయని ఆయన వెల్లడించారు.

### బీఆర్ఎస్‌తో పొత్తు
## ఇక్కడికే పరిమితం

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ అధికారబలం ఖానాపూర్‌లో పనిచేయలేదని ఆయన పేర్కొన్నారు. తలసరి ఆదాయం ఉంటేనే అసెంబ్లీ సీట్లు పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని రాంచందర్ రావు విమర్శించారు. ఈ వ్యాఖ్యలు పేదవారిని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని అణచివేయాలనే ఉద్దేశంతో చేసినట్లుగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ మహిళల హక్కుల గురించి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ఏప్రిల్ 16న మహిళా రిజర్వేషన్ కోసం ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టనుందని రావు వెల్లడించారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి నా క్లయింట్లు **శ్రీమతి తిప్పరాజు వరలక్ష్మి భర్త టి. లింగ స్వామి** తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన షెడ్యూల్ ఆస్తులకు సంబంధించి ఎస్ఆర్ఓ వనపర్తి వద్ద నమోదైన ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ (లింక్) డాక్యుమెంట్ నెం. 12911/2017, తేది: 02-11-2017 మరియు డాక్యుమెంట్ నెం. 3326/2009, తేది: 02-03-2009 గల ఇరువురి పత్రములు పోగొట్టు కోవడమైనది. ఒక వేళ పైన తెలిపిన డాక్యుమెంట్లు ఎవరికైన దొరికినచో క్రింది తెలిపిన కార్యాలయములో తెలియజేయగలరు/ అందజేయగలరు. తదుపరి నా క్లయింట్ తెలుపడమేమనగా సదరు షెడ్యూల్‌లో తెలిపిన ఆస్తిని తనఖాపెట్టుట ద్వారా రుణము పొందుటకు ఉద్దేశించినారు. కావున ఒక వేళ ఏవరైన వ్యక్తికి సదరు లావాదేవీలపై ఏదైన క్లయిము/ ప్రయోజనము/వివాదములున్నచో ఈ ప్రచురణ తేదీ నుండి 7 (ఏడు) రోజులలోగా క్రింది సంతకముదారుకు తెలియజేయడమైనది. విఫలమైనచో ఎటువంటి తదుపరి క్లయిములు/ అభ్యంతరములను అనుమతించబడవు మరియు నా క్లయింట్ దానికి సంబంధించి ముందుకు సాగెదరు.

**ఆస్తి యొక్క షెడ్యూల్**

వనపర్తి జిల్లా, వనపర్తి మం॥, వనపర్తి మున్సిపాలిటీ, నాగవరం శివారు, వార్డు నెం. 42 వద్ద సర్వే నెం. 1161 మరియు 1162 లలో 166.66 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 122 యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** ప్లాట్ నెం. 123, **దక్షిణం:** ప్లాట్ నెం. 121, **తూర్పు:** 20 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 127.

**పి. సంతోష్ కుమార్, న్యాయవాది**
నెం. 1-8-506/2/ఎ/1, అద్నాన్ ఛాంబర్స్,
ప్రకాష్‌నగర్, బేగంపేట,
సికింద్రాబాద్-500016.
సెల్: 9440067560

## సమ్మెపై కార్మికులు ఆలోచించాలి

### సమ్మెపై మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,ఏప్రిల్13(సాక్ష్యం):** తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మెపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. రెండు అంశాలపై ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. కమిటీ నుంచి పూర్తి వివరాలు వచ్చిన తర్వాత కార్మికులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆర్టీసీ విలీనం, యూనియన్ అంశంపై కమిటీ వేసినట్లు తెలిపారు. మిగతా అంశాలు క్లియర్ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికులు ఆలోచించాలని.. తొందర పడవద్దని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు. సమ్మెకు సిద్ధమవుతున్న ఆర్టీసీ కార్మికులు.. లేబర్ కమిషనర్‌తో చర్చలు జరపాలని నిర్ణయించారు. లేబర్ కమిషనర్ కార్యాలయం వద్దకు భారీగా ఆర్టీసీ కార్మికులు చేరుకోవాలని జేఏసీ పిలుపునిచ్చింది. చర్చల అనంతరం సమ్మె తేదీ ప్రకటించే అవకాశం ఉంది . ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పందించకపోతే ఈనెల 20 నుంచి సమ్మెకు వెళ్లాలని ఆర్టీసీ కార్మికులు యోచిస్తున్నట్లు సమాచారం. మార్చి 13న యాజమాన్యానికి ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే.

## మహిళా రిజర్వేషన్లపై రేవంత్‌కు అవగాహన లేదు

మొదటిపేజీ తరువాయి..

నరేంద్ర మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. మహిళా రిజర్వేషన్లపై రాజకీయాలు చేయొద్దని కాంగ్రెస్‌ని కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఎక్స్ పోస్టుపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పరిపాలన చేసిందని.. అంబేద్కర్ చెప్పిన మహిళల రిజర్వేషన్ల గురించి ఎందుకు పట్టించుకో లేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహిళలకు రిజర్వేషన్లు తీసుకువస్తుంటే కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం కాంగ్రెస్ నేతలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 70 కోట్ల మంది మహిళల గౌరవాన్ని పెంచాలని.. వారికి హక్కులు కల్పించాలని రిజర్వేషన్లు తీసుకువస్తున్నామని చెప్పారు. తాము దక్షిణాదిలోనే ఉన్నామని.. ఎవరికీ అన్యాయం జరగకుండా మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలంటే డీలిమిటేషన్ చేయాల్సిందేనని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలు మహిళా రిజర్వేషన్లకు సహకరించాలని కోరారు. పూర్తిస్థాయి సెన్సెస్ రావాలంటే రెండు సంవత్సరాల సమయం పడుతుందని.. మిడిమిడి జ్ఞానంతో



మాట్లాడవద్దని హితవు పలికారు. వారానికి ఒకసారి ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు వెళ్తున్నారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక కార్పొరేషన్ పదవి ఇవ్వాలన్న ఢిల్లీకి కట్టలు మోయాలని విమర్శించారు. బీజేపీ విధానం అది కాదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## పోచారం గారు ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోండి

### టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

నిజామాబాద్,ఏప్రిల్13(సాక్ష్యం): రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఇబ్బందులు ఉన్న విషయం పోచారం శ్రీనివాస్ రెడ్డికి తెలుసని అన్నారు. కొంచెం ఓపిక పట్టాలని, త్వరలోనే అన్నీ సర్దుకుంటాయని స్పష్టం చేశారు. కేటీఆర్ రెండు విషయాలు



స్పష్టంగా ఒప్పుకున్నారని.. దోపిడీ దౌర్జన్యం చేశామని అంగీకరించారని మహేశ్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పాదయాత్ర చేయవచ్చని.. స్వాగతిస్తామని తెలిపారు. అయితే పాదయాత్రలో ప్రజలకు వాస్తవాలు చెప్పాలని సూచించారు. గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసానికి పాల్పడిందని టీపీసీసీ చీఫ్ ఆరోపించారు. సింగరేణిలో విద్యుత్ కొనుగోళ్లలో బీఆర్ఎస్ అవినీతి చెరిపేస్తే చెదిరేది కాదని వ్యాఖ్యానించారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసి భారతీయ జనతా రాష్ట్ర సమితిగా మార్చినా తమకు ఇబ్బంది లేదని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని ధీమా వ్యక్తం చేశారు. కవితకు తమకు ఏంటి సంబంధం అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఎవరు పార్టీ పెట్టుకున్నా స్వాగతిస్తామన్నారు. వారి కుటుంబ వాటాల పంచాయితీని తమపై అంటగట్టవద్దని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## ఐటీ ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి

మొదటిపేజీ తరువాయి..

గిరిజన,ఆదివాసీ ఎమ్మెల్యేల బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి పలు సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతు ఆదివాసీ,గిరిజనుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్ డ్యాం ల నిర్మాణంపైన దృష్టి సారిస్తామని వారికి సీఎం హామీ ఇచ్చారు. వీటి ద్వారా తాగు, సాగు నీటి అవసరాలను తీర్చవచ్చునని ఆయన అన్నారు. చెక్ డ్యాంలు, రహదారుల నిర్మాణం కోసం అటవీ శాఖ నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. వీలైనంత త్వరగా అటవీ శాఖ నుంచి అనుమతులు వచ్చేలా చూస్తానన్నారు. ఆదివాసీ,గిరిజన రైతులు సాగు చేస్తున్న భూముల్లో బోర్లు వేయడానికి అనుమతులు ఇవ్వాలని చేసిన విజ&ఝప్తికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. అటవీశాఖ అభ్యంతరాల వల్ల రహదారుల మరమ్మత్తులు ఆలస్యం అవుతాయని, కొన్ని చోట్ల కొత్త రహదారులకు అనుమతులు ఇవ్వడం లేదని వారు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. వీలైనంత త్వరగా వీటిపైన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోటా పెంచే విషయాన్ని పరిశీలిస్తామని ఈ సందర్భంగా ఆయన వారికి హామీ ఇచ్చారు. ఐటీడీఏ లను మరింత బలోపేతం చేస్తామన్న ముఖ్యమంత్రి ఆదివాసీ, గిరిజనులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసిన వారిలో ఉన్నారు.



## మహిళా మావోయిస్టు నాయకురాలు మృతి

రాయ్‌పూర్,ఏప్రిల్13(సాక్ష్యం): ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మహిళా మావోయిస్టు కమాండర్ రూపీ మృతి చెందారు. కాంకేర్ జిల్లాలోని ఛోటే బెట్టియా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రూపీపై రూ.5 లక్షల బహుమతి ప్రకటించబడినట్లు అధికారులు తెలిపారు. మావోయిస్టులు ఉన్నారనే విశ్వసనీయ సమాచారం ఆధారంగా భద్రతా దళాలు ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా, ఈ సందర్భంగా ఇరుపక్షాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి.ఎన్‌కౌంటర్ అనంతరం రూపీ మృతదేహంతో పాటు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు భద్రతా దళాలు వెల్లడించాయి. ఆ ప్రాంతంలో మరికొందరు మావోయిస్టులు దాగి ఉన్నారనే అనుమానంతో విస్తృతంగా గాలింపు కొనసాగుతోంది. గత నెలలో కూడా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు హతమైన సంగతి తెలిసిందే. ఎన్‌కౌంటర్ సమయంలో సుమారు పదిమంది మావోయిస్టులు అక్కడి నుంచి అడవుల్లోకి పారిపోయినట్లు సమాచారం. వారు దట్టమైన అటవీ ప్రాంతాన్ని ఉపయోగించి తప్పించుకున్నారని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. వారిని గుర్తించి పట్టుకోవడానికి ప్రత్యేక బలగాలు రంగంలోకి దిగాయి. ఎన్‌కౌంటర్ అనంతరం ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టి కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. భద్రతా బలగాలు అడవిలో గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. మరి కొంతమంది మావోయిస్టులు అటవీలో దాగి ఉండవచ్చనే అనుమానంతో ఆపరేషన్‌ను భద్రతా బలగాలు కొనసాగిస్తున్నాయి. మావోయిస్టుల కదలికలపై గత కొంతకాలంగా భద్రతా బలగాలు నిఘా పెంచాయి. వారికి వచ్చిన సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్‌ని చేపట్టినట్లు తెలుస్తోంది. దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో ఈ ఆపరేషన్ జాగ్రత్తగా కొనసాగుతోంది. ఈ ప్రాంతం గతంలో కూడా మావోయిస్టు కార్యకలా పాలకు కేంద్రంగా ఉంది. తరచూ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరుగుతు న్నాయి. మావోయిస్టులు ఉద్యమం ప్రభావం ఈ ప్రాంతాల్లో ఇంకా కొనసాగుతోండటంతో భద్రతా సవాళ్లు నెలకొన్నాయి. ఎన్‌కౌంటర్ నేపథ్యంలో సమీప గ్రామాల్లో భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అటవీ ప్రాంతానికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులకు హెచ్చరికలు జారీ చేశారు.

## మహనీయులు.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్

### జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్,ఏప్రిల్13(సాక్ష్యం): భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ గారు చేసిన కృషిని ఆయన కొనియాడారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు ఆయన నిరంతరాయంగా కృషి చేశారని గుర్తు చేశారు. దేశ భవిష్యత్తును తనముందుచూపుతో ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ గారు భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని స్మరించారు. అణగారిన వర్గాల ప్రజల హక్కులకు అంబేద్కర్ గారు చేసిన పోరాటం యావత్ ప్రపంచానికి ఆదర్శమని చెప్పారు. ఆ మహనీయుని ఆశయాల సాకారానికి మనమంతా కృషి చేయాలని ముఖ్యమంత్రి గారు పిలుపునిచ్చారు.

**ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రై.లి.** (Altum Credo Home Finance)
**రిజిస్టర్డ్ ఆఫీస్:** : ఫ్లోర్ నెం 7, కల్పతరు ఇన్ఫినియా, వాక్డేవాడి, శివాజీ నగర్, పూణే -411005. మహారాష్ట్ర (ఇండియా)

**అనుబంధం IV స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)**

దిగువ సంతకందారు **ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)** యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (**"SARFAESI యాక్ట్, 2002"**) కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (**ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్**) లోని సెక్షన్ 13(12) తో పాటు రూల్ 3 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో క్రింద పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు (సమిష్టిగా **"రుణగ్రహీతలు"** అని పిలుస్తారు) డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడం జరిగింది. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, రుణగ్రహీతలకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది, కింద సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో పాటు చెప్పబడిన చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) కింద అతనికి ఇవ్వబడిన అధికారాల ప్రకారం ఇక్కడ వివరించిన ఆస్తిని సింబాలిక్/భౌతిక స్వాధీనం చేసుకున్నారు. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి, అందుబాటులో ఉన్న సమయం అందిన తర్వాత, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) యొక్క ముందస్తు పరిశీలనకు రుణగ్రహీతల దృష్టిని ఆహ్వానిస్తున్నాము. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు దానిపై వడ్డీతో కింద పేర్కొన్న మొత్తానికి ACHFL ఛార్జీకి లోబడి ఉంటాయి.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్(లు) పేరు మరియు లోన్ అకౌంట్ నం. | డిమాండ్ నోటీసు తేదీ మరియు అమౌంట్ (రూ.ల్లో) | స్వాధీనతా తేది |
|---|---|---|
| మదూరి భాస్కర్ (దరఖాస్తుదారు) మదూరి యెల్లవ్వ (సహ-దరఖాస్తుదారు) LAN : S175202000006 | 31/12/2025 రూ. 3,58,707/- (రూపాయలు (రూపాయలు మూడు లక్షల యాభై ఎనిమిది వేల ఏడు వందల ఏడు మాత్రమే) 30-డిసెంబర్-25 నాటికి ఎన్‌పిఏ: 29-12-2025 | 10-ఏప్రిల్-26 |
| **సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** సిరిసిల్ల ఉప-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని ముస్తాబాద్ గ్రామం మరియు మండలం, ఇందిరమ్మ కాలనీ, సర్వే నంబర్(లు) 998 & 1001, ప్లాట్ నం. 179, గ్రామ పంచాయతీ ఇం.నం. 19-45 కలిగిన, 100 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మాణ దశలో ఉన్న పాక్షికంగా పూర్తయిన ఆర్.సి.సి. భవనం; ప్లింత్ ఏరియా: 480.58 చదరపు అడుగులు. తూర్పు: శ్యాగ మల్లవ్వ గారి ఖాళీ స్థలం; పడమర: 18 అడుగుల వెడల్పు జి.పి.సి.సి. రోడ్డు; ఉత్తరం: బాలసాని భాగ్యలక్ష్మి గారి ఖాళీ స్థలం; దక్షిణం: కొల్లూరి హారతి ఇల్లు. | | |
| నర్సల్ల్ రామంచ (దరఖాస్తుదారు) స్వరూప రామంచ (సహ-దరఖాస్తుదారు) LAN : S151208000017 | 31/12/2025 రూ. 9,78,641/- (రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై ఎనిమిది వేల ఆరు వందల నలభై ఒకటి మాత్రమే) 30-డిసెంబర్-25 నాటికి ఎన్‌పిఏ: 29-12-2025 | 10-ఏప్రిల్-26 |
| **సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** సిద్దిపేట జిల్లా, చిన్నకోడూర్ మండలం, యెల్లాయిపల్లి గ్రామం, సర్వే నం. 998/A1/1, ఆర్.సి.సి. హౌస్ బేరింగ్ ఇం.నం. 1-53, విస్తీర్ణం ఎక. 0-01 1/2 గుంటలు తూర్పు: రామంచ మల్లయ్య వ్యవసాయ భూమి పడమర: నిమ్మల బాలవ్వ వ్యవసాయ భూమి, ఉత్తరం: యెల్లాయిపల్లి నుండి రంగాయిపల్లి బండి మార్గం దక్షిణం: బోయిని కొమురయ్య వ్యవసాయ భూమి | | |

**రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు చట్టబద్ధమైన నోటీసు**

రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు, ఇకపై ఎప్పుడైనా బహిరంగ వేలం/టెండర్ల ద్వారా ఆస్తిని విక్రయించవచ్చు మరియు అందువల్ల దీనిని సెక్యూరిటీ (ఇంటరెస్ట్) ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 6, 8 & 9 ప్రకారం నోటీసుగా కూడా పరిగణించవచ్చు.

సం/-
**తేది: 14.04.2026** **అధీకృత అధికారి**
**ప్రదేశం: సిరిసిల్ల & సిద్దిపేట్** **ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రై. లి. (ACHFL)**

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** (BAJAJ FINANCE)
**రిజిస్టర్డ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ C/o బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్ ముంబాయి పుణే రోడ్ ఆకుర్తి పుణే 411035**
బ్రాంచ్ చిరునామా: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం. 3/6/23/2, 1వ అంతస్తు, ఏడిఆర్ సెంటర్, రోడ్ నం.2, వివేకానంద నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ 500072.

**స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కోసం)**

**(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని రూల్ 8(1)తో చదువబడు అనుబంధం IV ప్రకారం)**

దిగువ సంతకందారు **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (BFL)** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్స్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 లోని నిబంధనల ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3 తో చదివిన సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, **రిజిస్టర్డ్ పోస్ట్ ("నోటీసు")** ద్వారా డిమాండ్ జారీ చేయబడింది, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి **60 రోజుల** వ్యవధిలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరడం జరిగింది.
క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు చెప్పిన మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిబంధన 8తో పాటు చెప్పబడిన చట్టంలోని సెక్షన్ 13(4) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని క్రింద వివరించిన ఆస్తిని **సింబాలిక్ స్వాధీనం** చేసుకున్నారని రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలు పేర్కొన్న ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఈ ఆస్తితో ఏదైనా లావాదేవీ ఇక్కడ క్రింద పేర్కొన్న మొత్తానికి ఒప్పంద రేటు ప్రకారం దానిపై వడ్డీతో సహా బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఛార్జీకి లోబడి ఉంటుంది. **సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టికి తేవడం జరిగింది.**

| లోన్ అకౌంట్ నం. / రుణగ్రహీత(లు) తనఖాదారు(లు) గ్యారెంటర్(లు) పేరు | సెక్యూర్డ్ స్థిరాస్తి యొక్క వివరణ | డిమాండ్ నోటీసు తేదీ & అమౌంట్ / స్వాధీనత తేదీ |
|---|---|---|
| **400SHL43783889 & 400SHL43787246 ఆషిఫ్ పాషా సయ్యద్ (రుణగ్రహీత) షేక్ రుక్సానా (సహ రుణగ్రహీత) ఇద్దరి చిరునామా: 2-62/112 FL నం 402, చత్వాల్ రెసిడెన్సీ అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ చందా నగర్, రంగారెడ్డి, తెలంగాణ - 500050.** | రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, GHMC పరిధిలోని శేరినల్లగండ్ల గ్రామానికి చెందిన సర్వే నం. 1 నుండి 13, 17, 19 నుండి 21 వరకు గల భూములు మరియు నల్లగండ్ల గ్రామానికి చెందిన సర్వే నం. 12 నుండి 27 వరకు గల భూములలోని, ప్లాట్ నం. 12(C) యొక్క దక్షిణ భాగంలో ఉన్న మొత్తం 647.50 చదరపు గజాల స్థలంలో, 40 చదరపు గజాల అవిభాజ్య భూమి వాటాతో కూడిన; "సాయి రాఘవ టవర్స్" భవనంలోని రెండవ అంతస్తులో, 1388 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన, పాక్షికంగా పూర్తి చేయబడిన ఫ్లాట్ నం. 203 యొక్క యావత్తు. **సరిహద్దులుగా:** ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్ మరియుఎంట్రెన్స్ | 13/01/2026 & రూ. 47,97,344.88/- (రూపాయలు నలభై ఏడు లక్షల తొంభై ఏడు వేల మూడు వందల నలభై నాలుగు మరియు ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే) 12/01/2026 నాటికి / స్వాధీనం తేది: 10/04/2026 |

**తేది: 10.04.2026, ప్రదేశం: హైదరాబాద్** **అధీకృత అధికారి, M/s బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ కోసం,**

## టిటిడి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి చేతివాటం

**లగేజ్ కౌంటర్ వద్ద వసూళ్లకు దిగడంతో సస్పెన్షన్**

తిరుమల,ఏప్రిల్13: కలియుగ దేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనంకు వెళ్లే సమయంలో ఎంటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, ఇంకా మరికొన్ని వస్తువులు తీసుకెళ్లడం నిషిద్ధం. అయితే అలాంటి వాటిని దర్శనంకి ముందే భద్రపరుచుకొనేందుకు టీటీడీ కొన్ని ప్రత్యేక సేవలను పూర్తిగా ఉచితంగా అందిస్తుంది. భక్తుల సేవలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్న టీటీడీ ఈ విషయమై మరో కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమలలోని లగేజీ కౌంటర్ వద్ద భక్తుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసిన ఘటనపై స్పందించిన టీటీడీ, సంబంధిత ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని విధుల నుండి తొలగించింది. తిరుమల లగేజీ సెంటర్‌లో నరసింహారెడ్డి అనే వ్యక్తి భక్తుల నుంచి డబ్బులు తీసుకుంటున్నట్లు టీటీడీ దృష్టికి వచ్చింది. ఈ వ్యవహారంపై వెంటనే చర్యలు తీసుకున్న అధికారులు, అతడిని ఉద్యోగం నుంచి తొలగించారు. ఈ ఘటనకు సంబంధించి టీటీడీ స్పష్టంగా తెలిపింది. తిరుమలలో లగేజీ డిపాజిట్ సేవలు పూర్తిగా ఉచితంగా అందించబడుతున్నాయి. భక్తులు తమ సామాను భద్రపరచడానికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని.. ఈ విషయంలో ఎవరైనా డబ్బులు అడిగితే భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అలాగే ఇలాంటి అక్రమ వసూళ్లు ఎక్కడైనా గమనించిన పక్షంలో వెంటనే విజిలెన్స్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9866898630కు సమాచారం ఇవ్వాలని టీటీడీ భక్తులను కోరింది. భక్తుల విశ్వాసాన్ని కాపాడటం, సేవల్లో పారదర్శకతను కొనసాగించడం కోసం టీటీడీ ఇలాంటి చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు.

## ఉగ్రకేసులో ముగిసిన నిందితుల కస్టడీ

విలువైన సమాచారం రాబట్టిన పోలీసులు

విజయవాడ,ఏప్రిల్13: ఆంధ్రప్రదేశ్‌లో కలకలం రేపిన ఉగ్రవాద సంబంధాల కేసులో ఆరుగురు నిందితుల పోలీస్ కస్టడీ సోమవారంతో ముగిసింది. గత ఐదు రోజులుగా పోలీసుల విచారణలో ఉన్న నిందితులను అధికారులు క్షుణ్ణంగా ప్రశ్నించి, కీలక సమాచారాన్ని సేకరించినట్టు సమాచారం. నిందితులను ఐదు రోజుల పాటు ప్రత్యేక బృందాలు విచారించాయి. ఈ విచారణలో ప్రధానంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌ల ద్వారా ఉగ్రవాద భావజాలాన్ని ఎలా వ్యాప్తి చేస్తున్నారు? ఎవరెవరిని సంప్రదిస్తున్నారు? అనే అంశాలపై ఆరా తీసినట్టు తెలుస్తోంది. ఈ కార్యకలాపాలకు నిధులు ఎక్కడి నుండి అందుతున్నాయి? విదేశీ లింకులు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో విచారణ సాగినట్టు సమాచారం. వారి తదుపరి ప్రణాళికలు ఏమిటి? రాష్ట్రంలో ఏవైనా విచ్ఛిన్నకర చర్యలకు ఎ÷-లాన్ చేశారా? అన్న విషయాలపై పోలీసులు ప్రశ్నలు కురిపించారు. కస్టడీ గడువు ముగియడంతో, పోలీసులు నిందితులను వైద్య పరీక్షల అనంతరం విజయవాడ కోర్టులో హాజరుపరిచారు. నిందితుల నుంచి సేకరించిన ప్రాథమిక ఆధారాలను, విచారణ నివేదికను పోలీసులు న్యాయమూర్తికి సమర్పించారు. పోలీసుల వాదనలను విన్న న్యాయస్థానం, నిందితులకు ఏప్రిల్ 20 వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పోలీసులు వారిని తిరిగి జైలుకు తరలించారు. ఈ కేసులో మరింత సమాచారం కోసం నిందితుల డిజిటల్ పరికరాలను (ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు) ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపినట్లు తెలుస్తోంది.

## మత మార్పిడి జరిగితే 5 ఏళ్లు జైలు శిక్ష

డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు హెచ్చరిక

భీమవరం,ఏప్రిల్13: మత మార్పిడి జరిగితే 5 ఏళ్లు జైలు శిక్ష తప్పదని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు హెచ్చరించారు. కొంతమంది మతమార్పిడి విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని రఘురామకృష్ణంరాజు అన్నారు. సోమవారం మత మార్పిళ్లపై రఘురామ మీడియాతో మాట్లాడుతూ.. 'సుప్రీంకోర్టు క్లియర్‌గా చెప్పింది.. ఆర్టికల్ 25 మతం మారే స్వేచ్ఛ ఇచ్చింది. మతతత్వాన్ని మార్చే అధికారం రాజ్యాంగానికి లేదు. దయచేసి హిందూ దళిత సోదరులను మోసం చేయకండి. క్రిస్టియన్‌లకు ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టే హక్కు లేదని అన్నారు. గత నెలలో పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు లోని పెదపేటలో శిథిలావస్థకు చేరిన రామాలయంలో శ్రీరామనవమి పూజలు నిర్వహించేందుకు వెళ్లిన రఘురామకృష్ణరాజుతో పాటు జనసేన నాయకులపైనా కత్తులు, మేకులతో ఆందోళనకారులు దాడి చేశారు. దళితుల ముసుగులో క్రైస్తవులు తమపై దాడికి దిగారని రఘురామ ఆరోపించారు. అన్య మతస్థులు అనుమతిస్తేనే గానీ శ్రీరాముడి దేవాలయానికి వెళ్లి దండ వేయలేని దుస్థితిలో ఉన్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి 29వ తేదీన రఘురామకృష్ణరాజు తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'ఆకివీడు పెదపేటలోని పురాతన రామాలయ పునర్నిర్మాణాన్ని ప్రముఖ హిందూ సంస్థల ఆధ్వర్యంలో.. ప్రముఖ స్థపతి డా. ఈమని శివనాగిరెడ్డి నేతృత్వంలో శిల్పకళ, వాస్తు, ఆగమ శాస్త్రం ప్రకారం.. పూర్తిగా కృష్ణ శిలతో అద్భుతంగా కనీసం 8 శతాబ్దాల పాటు చెక్కు చెదరని విధంగా త్వరలో నిర్మాణం చేపడతాము' అని రాసుకొచ్చారు. అయితే ఇలాంటి ఘటనలు సరికాదన్నారు. ఎవ్వరైనా దళితులుగా ఉంటూ మతం మారితే హక్కులు కోల్పోతారని అన్నారు.

## అదుపుతప్పి కారు బోల్తా

ఇద్దరు యువకుల దుర్మరణం

కడప,ఏప్రిల్13: జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలిన




వివరాల మేరకు.. అట్లూరు గోపవరం మండలానికి చెందిన చెన్నకేశవులు, శివచందులు కారులో ప్రయాణిస్తున్నారు. బద్వేల్ పట్టణ శివారులోని మడకలవారిపల్లె దగ్గర కారు అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న చెన్నకేశవులు, శివచందు తీవ్ర గాయాలపాలయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సాయంతో గాయపడ్డ ఇద్దరినీ దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయినట్లు ధ్రువీకరించారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# అనుమతులు, నిబంధనల్లో రాష్ట్రం చాలా ముందుంది

**స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానం**

**ఏఐ టూల్స్ వినియోగానికి పెద్దపీట వేయాలి**

**నెలాఖరులోగా డీ-రెగ్యులేషన్ ఫేజ్-2**

**ఉన్నతాధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు**

**దరఖాస్తు నుంచి అనుమతుల వరకు ఆన్‌లైన్**

**కేంద్ర కార్యదర్శి సందీప్ పౌండ్రిక్ బృందంతో సమీక్ష**



అమరావతి,ఏప్రిల్13: మే నెలాఖరులోగా డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 అమల్లోకి వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు అన్నారు. దరఖాస్తు నుంచి అనుమతుల వరకు వివరాలన్నీ ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఉక్కు మంత్రిత్వశాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని కేంద్ర ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రతిపాదిత డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 విధానాలపై చర్చించారు. పరిశ్రమల ఏర్పాటులో వేగం, అనుమతుల సులభతరంపై మాట్లాడారు. కేంద్రం రూపొందించిన ప్రతిపాదనలను సందీప్ పౌండ్రిక్.. ముఖ్యమంత్రి ఎదుట ఉంచారు. ఈ ప్రతిపాదనలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతోనూ సీఎం సమీక్షించారు. పరిశ్రమలకు అనుమతులు, నిబంధనల్లో రాష్ట్రం చాలా ముందుందని సందీప్ పౌండ్రిక్ చెప్పగా.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానం అవలంబిస్తున్నట్లు వెల్లడించారు. డీ-రెగ్యులేషన్ ఫేజ్-3 చేపడుతున్నారా? అని సందీప్ పౌండ్రిక్‌ను సీఎం అడిగారు.

జూన్ నెల నుంచి ఫేజ్-3పై పని చేస్తామని ఆయన తెలిపారు. ఫేజ్-3లో టెక్నాలజీ అనుసంధానం, ఏఐ టూల్స్ వినియోగానికి పెద్దపీట వేయాలని సీఎం కోరారు. ప్రస్తుతం 800కు పైగా ఉన్న నిబంధనలను 100 లోపునకు తీసుకురావాలని చంద్రబాబు సూచించారు. ప్రజల భద్రత, పర్యావరణం విషయంలో రాజీపడొద్దన్నారు. వేధింపులు లేకుండా థర్డ్ పార్టీ తనిఖీలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. అటవీ చట్టాలను సరళీకరించాలని కేంద్ర బృందానికి సూచించారు. ఫైర్ సేఫ్టీపై నేషనల్ బిల్డింగ్ కోడ్ స్థానంలో రాష్ట్ర నిబంధనల విషయంలో పలు సూచనలు చేశారు. డబుల్ లైసెన్సింగ్ తరహా పద్ధతులను తప్పించాలన్నారు. ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే జీవితకాలం చెల్లుబాటు అయ్యేలా నిబంధనలు సవరించాలన్నారు. స్టీల్ సెక్రటరీ ప్రతిపాదనలపై రాష్ట్రానికి చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులతోనూ సీఎం సమీక్షించారు. పర్మిషన్లు, లైసెన్సులను సింగిల్ డిజిట్‌కు పరిమితం చేయాలని సీఎం చంద్రబాబు మార్గనిర్దేశర చేశారు. ప్రజల భద్రత, పర్యావరణం వంటి అంశాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. డబుల్ లైసెన్సింగ్ తరహా పద్ధతులను తప్పించాలని దిశానిర్దేశం చేశారు. ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే జీవిత కాలం చెల్లుబాటు కావాలని సూచించారు. మే నెలాఖరులోగా డీరెగ్యులేషన్ ఫేజ్-2 అమల్లోకి వచ్చేలా చూడాలని.. ఆ మేరకు ఆర్డినెన్సులు తీసుకురావాలని దిశానిర్దేశర చేశారు. దరఖాస్తు నుంచి అనుమతుల వరకూ మొత్తం ప్రక్రియను ఆన్‌లైన్ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఫేజ్-2 అమలు తర్వాత పరిశ్రమల అనుమతుల ఏర్పాటుకు ఇప్పుడున్న ప్రక్రియలో 40 శాతం మేర సమయం తగ్గాలని సూచించారు. పరిశ్రమలకు అనుమతులు, నిబంధనలను సడలించే విషయంలో తమ ప్రతిపాదనలకంటే ఏపీ చాలా ముందుందని కేంద్ర స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ తెలిపారు. ప్రజలకు సేవలు అందించడం కోసం స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానాన్ని అవలంబిస్తున్నట్లు సీఎం స్పష్టం చేశారు.

# స్వర్ణ నారావారిపల్లె అభివృద్ధి నమూనాలో స్వర్ణ చంద్రగిరి

**వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం**

**యూరియా వినియోగాన్ని తగ్గిస్తూ ప్రకృతి వ్యవసాయంపై ప్రోత్సాహం**

**మత్స్యకారులకు జీవనోపాధి కోసం చంద్రగిరి పరిధి చెరువుల అభివృద్ధి**

**అధికారులతో సమీక్షలో కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశం**

తిరుపతి,ఏప్రిల్13: స్వర్ణ నారావారిపల్లె అభివృద్ధి నమూనాను ఆదర్శంగా తీసుకొని, స్వర్ణ చంద్రగిరి ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి జిల్లా అధికారులు ప్రణాళికాబద్ధంగా త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో, స్వర్ణ చంద్రగిరి అభివృద్ధి అంశంపై తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, స్వర్ణ చంద్రగిరి ప్రత్యేక అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవి,ఇతర శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నూతన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. యూరియా వినియోగాన్ని తగ్గిస్తూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, చిరుధాన్యాల సాగుపై రైతులను ఆకర్షిస్తూ పీఎండీఎస్ కిట్లను అందించాలని తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు పాల ఉత్పత్తి అభివృద్ధి, రైతు బజార్ల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టాలని అన్నారు. ఉద్యానవన రంగంలో మామిడి తోటల అభివృద్ధికి మ్యాంగో ఫ్రూట్ కవర్ల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. చంద్రగిరి పరిధిలోని చెరువులను గుర్తించి, మత్స్యకారులకు జీవనోపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా రంగంలో డిజిటల్ ఎడ్యుకేషన్‌ను బలోపేతం చేయాలని, పాఠశాలలలో పెండింగ్ లో పనులను సమర్థవంతంగా అమలు చేయాలని, 'మనబడి ? మన భవిష్యత్తు' కార్యక్రమం కింద పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం,



ఇంప్రూవ్‌మెంట్ ప్యానెల్‌లు ఏర్పాటు చేయడం, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, యోగా తరగతులు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. స్వర్ణ చంద్రగిరిలో ప్రతి ఇంటికి రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని, అర్హులైన వారికి గృహాలు మంజూరు చేయాలని సూచించారు. జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్ అందించాల్సిందిగా చెప్పారు. పశువైద్య అధికారులు పశువులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు. గేదెలు, ఎద్దులు, మేకలు, గొర్రెలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది. అలాగే కీటకనాశన మందులు పంపిణీ చేసి పశువులను వ్యాధుల నుండి రక్షించే చర్యలు చేపట్టాలన్నారు.పశుసంవర్ధక శాఖ ద్వారా అందిస్తున్న పథకాలు, సబ్సిడీలు, బీమా సదుపాయాలపై రైతులకు వివరాలు తెలియ చేయాలన్నారు. ఆధునిక పద్ధతుల్లో పశుపోషణ చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. శిబిరంలో పాల్గొన్న రైతులు పశువుల సంరక్షణకు సంబంధించిన సందేహాలను నిపుణులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ శిబిరం ద్వారా పశువుల ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో పాటు రైతులకు ఉపయోగకరమైన సమాచారం అందించాలని తెలిపారు. సంజీవని ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని, ఏబిహెచ్‌ఏ నమోదును 100శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, పోషణ్ 2.0 పథకంపై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా యువతకు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఎంపీడీవోలు యూన్గి÷డ్ ఫ్యామిలీ సర్వేను పూర్తి చేయాలని, ప్రతి ఒక్కరికీ ఆధార్, జనన ధృవపత్రాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద స్వర్ణ చంద్రగిరి అభివృద్ధికి సంబంధించిన పనులను పూర్తి చేయాలని, జిల్లా అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. అన్ని శాఖ ల వారు అందరూ సమన్వయంతో వారికి కేటాయించిన విధులను నిర్దేశించిన సమయంలోపల పూర్తి చేయాలని సూచించారు. అనంతరం భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నారీ శక్తి వందన సమ్మేళనానికి సంబంధించిన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ప్రసంగిస్తున్న సందేశాన్ని వర్చువల్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. సమావేశంలో డి ఈ ఓ కుమార్, సి పి ఓ రాజశేఖర్, ద్వామా పి డి శ్రీనివాసరావు, డి ఆర్ డి ఏ పి డి శోభన్ బాబు, డి ఎమ్ అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్,వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# ఇకపై నిధి పోర్టల్ ద్వార ఆపెన్షన్ల పంపిణీ.. ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం

అమరావతి,ఏప్రిల్13:




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్ల మంజూరు ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు, జాప్యాన్ని తగ్గించేందుకు మరో కీలక అడుగు వేసింది. ఇకపై రాష్ట్రంలోని అన్ని రకాల పెన్షన్ కేసులను నిధి పోర్టల్ ద్వారా మాత్రమే ప్రాసెస్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఫిజికల్ అప్లికేషన్లకు స్వస్తి చెప్పి, మే 1 నుంచి ఈ కొత్త రూల్ అమలు చేయబోతోంది. ప్రస్తుతం కొనసాగుతున్న కాగితపు దరఖాస్తుల విధానానికి ప్రభుత్వం గడువు విధించింది. ఏప్రిల్ 30, 2026 వరకు అందిన ఫిజికల్ పెన్షన్ ప్రపోజల్స్‌ను మాత్రమే అధికారులు అంగీకరిస్తారు. మే 1, 2026 నుంచి ఎటువంటి పేపర్ అప్లికేషన్లను స్వీకరించబోమని ప్రభుత్వం చెప్పింది. ఆ తేదీ తర్వాత వచ్చే పెన్షన్ దరఖాస్తులన్నీ తప్పనిసరిగా నిధి పోర్టల్ ద్వారానే ఆన్‌లైన్‌లో సమర్పించాల్సి ఉంటుంది. వివిధ శాఖల్లో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఫిజికల్ దరఖాస్తులన్నింటినీ ఏప్రిల్ 30లోపు సంబంధిత కార్యాలయాలకు సమర్పించాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. పెన్షన్ ప్రాసెసింగ్‌లో వేగం పెంచడమే లక్ష్యంగా తెచ్చిన ఈ డిజిటల్ విధానం వల్ల పలు ప్రయోజనాలు ఉన్నాయి. ÷ల్ ఏ స్టేజ్‌లో ఉందో అభ్యర్థులు ఆన్‌లైన్‌లోనే తెలుసుకోవచ్చు. కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, డిజిటల్ పద్ధతిలో వేగంగా ఆమోదం పొందే అవకాశం ఉంటుంది. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారులకు సేవలు అందుతాయి.

ఈ కొత్త విధానంపై అన్ని ప్రభుత్వ శాఖల అధిపతులకు, జిల్లా అధికారులకు ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. ఉద్యోగులు పదవీ విరమణ పొందే ముందే వారి పెన్షన్ పేపర్లను నిధి పోర్టల్‌లో అప్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగులకు, పెన్షనర్లకు మేలు చేకూరనుంది. పెన్షన్ మంజూరులో ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను తొలగించి, సిస్టమ్‌ను మరింత బలోపేతం చేయడమే ఈ ఉత్తర్వుల ప్రధాన ఉద్దేశం.

# పతాక స్థాయికి..

మొదటిపేజీ తరువాయి..

భద్రతకు ముప్పు వాటిల్లితే పర్షియన్ గల్ఫ్, ఒమన్ సముద్రంలోని ఏ దేశపు ఓడరేవూ సురక్షితంగా ఉండదని ఇప్పటికే తేల్చిచెప్పింది. అమెరికా చర్యలతో ఇరాన్ ప్రతిచర్యలు ఎలా ఉ ంటుందనేది ఉత్కంఠగా మారింది. ఇరాన్–అమెరికా మధ్య శాంతి చర్చలు విఫలమైన తర్వాత హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిపించే వ్యూహంలో భాగంగా అధ్యక్షుడు ట్రంప్ కఠిన చర్యలకు దిగారు. ఇరాన్ ఓడరేవులకు వెళ్లే, అక్కడి నుంచి వచ్చే నౌకలను అడ్డుకోవాలని అమెరికా నౌకాదళాన్ని ఆదేశించగా ఆ మేరకు చర్యలు ప్రారంభమయ్యాయి. ట్రంప్ ఆదేశాల మేరకు అమెరికా నౌకాదళం పెద్దఎత్తున బలగాలను రంగంలోకి దించింది. ఖూా అబ్రహం లింకన్, ఖూా రోనాల్డ్ రీగన్ అనే రెండు క్యారియర్ స్ట్రైక్ గ్రూపులను మోహరించింది. ఈ రెండు యాంఫిబియస్ రెడీ గ్రూపుల్లో మొత్తం 20 యుద్ధనౌకలు, 200 పైగా విమానాలు ఉంటాయి. వాటిని ఇరాన్‌కు సమీపంగా తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. హర్మూజ్ జలసంధిలో ఇరాన్ అమర్చిన మైన్‌లను తొలగించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైనట్లు ఖూా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఇరాన్‌కు వచ్చి వెళ్లే అన్ని నౌకలను అడ్డుకుంటామని చెప్పిన అమెరికా, ఏ దేశమైనా సరే అనుమతి తీసుకోవాల్సిందేనని తేల్చిచెప్పింది. ఆహార, వైద్య సంబంధ నౌకలను మాత్రం తనిఖీల తర్వాత అనుమతిస్తామని తెలిపింది. దీంతో పాటు ఆంక్షలు విధించిన ఇరాన్ చమురును కొనుగోలు చేసే లేదా విక్రయించే ఎవరిపైనైనా తీవ్రంగా విచారణ జరుపుతామని అమెరికా హెచ్చరించింది. అమెరికా–ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియా మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరోవైపు, ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు వార్తలు రావడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా సెంట్రల్ కమాండ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో పాటు ఇరాన్‌పై పరిమిత స్థాయిలో సైనిక దాడులను పునరుద్ధరించేలా అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ సలహాదారులు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ఈ దాడులకు ట్రంప్ అంగీకరిస్తారా? లేదా అనేదానిపై ఇంకా స్పష్టత లేదు. ఇరాన్ (ఎసజీని)ను నలువైపులా నిర్బంధించి, హర్మూజ్ జలసంధిపై నియంత్రణ తెచ్చుకోవాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. మిత్ర దేశాలతో కలిసి ఈ మార్గంలో ప్రయాణించే నౌకలకు భద్రత కల్పించే అంశంపై అమెరికా అధ్యక్షుడు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అటు, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ కూడా ఇరాన్‌పై దాడులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉ ండాలని ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్ తన సైన్యాన్ని ఆదేశించినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇరాన్‌పై దాడుల పునరుద్ధరణ విషయంలో ట్రంప్ నిర్ణయం కోసం ఇజ్రాయెల్ ఎదురుచూస్తున్నట్లు ఆ కథనాలు తెలిపాయి.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుపై విచారణ

### దర్యాప్తు సంస్థల తీరుపై మండిపడ్డ కేజ్రీవాల్

న్యూఢిల్లీ,ఏప్రిల్13(సాక్ష్యం): ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు విచారణనుంచి జస్టిస్ స్వర్ణకాంత శర్మను తొలగించాలని కోరుతూ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ హైకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. సోమవారం హైకోర్టు పిటిషన్‌పై విచారణ జరిపింది. కేజీవ్రాల్ స్వయంగా తన వాదనలు వినిపించారు. విచారణ ప్రక్రియలో పక్షపాతం ఉ ండవచ్చంటూ ఆందోళన వ్యక్తం చేశారు. విచారణ సందర్భంగా సాక్షుల వాంగ్మూలాలపై చేసిన వ్యాఖ్యలు తనను దోషిగా, అవినీతిపరుడిగా చిత్రీకరించేలా ఉన్నాయని కేజీవ్రాల్ కోర్టుకు తెలిపారు. దర్యాప్తు సంస్థలపై కూడా కేజీవ్రాల్ సంచలన ఆరోపణలు చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ వంటి దర్యాప్తు సంస్థలు మొదట సాక్షులను అరెస్టు చేసి.. ఆ తర్వాత ఇతరులను ఇరికించేలా వారి నుండి బలవంతంగా వాంగ్మూలాలను తీసుకుంటున్నాయని అన్నారు. కాగా, ఈడీ నమోదు చేసిన రెండు వేర్వేరు కేసుల్లో కేజీవ్రాల్‌ను రౌస్ ఎవెన్యూ కోర్టు ఇటీవల నిర్దోషిగా ప్రకటించింది. దీనిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టరేట్ హైకోర్టులో సవాలు చేసింది. ఈడీ పిటిషన్‌పై జస్టిస్ స్వర్ణకాంత శర్మ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం ఏప్రిల్ 6వ తేదీన విచారణ జరిపింది. ఈ సందర్భంగా, కేజీవ్రాల్ సహా పలువురు దాఖలు చేసిన రెక్యూసల్ పిటిషన్లపై సమాధానం ఇవ్వాలని సీబీఐకి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 13వ తేదీకి వాయిదా వేసింది.

## ఓటుకు.. నోటుకు లంకె పెట్టినట్లు అనుకున్నారా

### మహిళా బిల్లు, డీలిమిటేషన్‌తో వచ్చే నష్టమేమిటో సీఎం వ్యాఖ్యలపై మండిపడ్డ మండి సంజయ్

కరీంనగర్,ఏప్రిల్13(సాక్ష్యం): డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లులతో జరిగే నష్టమేమిటో చెప్పే దమ్ములేక రాజకీయం చేయాలనుకంటున్నారా అని సిఎం రేవంత్‌రెడ్డిని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. డీలిమిటేషన్‌లో భాగంగా ప్రతి రాష్ట్రాని 50 శాతం సీట్ల పెంచితే దక్షిణాదికి జరిగే నష్టమేంటని.. ప్రజల్లో లేనిపోని భయాందోళనలు సృష్టించి విభజించాలనుకుంటున్నారా అని నిలదీశారు. అసలు.. మీరు చెప్పే శాస్త్రీయత ఏమిటి..? డబ్బు సమకూర్చే వాళ్లకే ప్రాధాన్యత ఇవ్వాలని చెబుతున్నారా అని ప్రశ్నించారు. డబ్బుకు, ఓటుకు, సీటుకు లింకు పెడతారా..? లక్ష కోట్లు ఉన్న మీ కుటుంబానికి లక్ష ఓట్లు ఇవ్వాలా..? డబ్బులేని పేదవాడికి ఓటు హక్కు కల్పించొద్దా అని ప్రశ్నల వర్షం కురిపించారు. ముంబయికి, ఢిల్లీకి మాత్రమే అత్యధిక సీట్లు ఉండాలా.. వెనుకబడ్డ ఆదిలాబాద్, పాలమూరు జిల్లాలకు సీట్లు పెంచాల్సిన అవసరమే లేదా అని నిలదీశారు. మీ హైబ్రీడ్ మోడల్ అంటే ఇదేనా అని అన్నారు. ప్రతి అంశాన్ని రాజకీయం చేయడం తగదని చురకలంటించారు. ఇకపోతే చావైనా, బతుకైనా కరీంనగరేనని.. తుది శ్వాస వరకు బీజేపీలోనే ఉంటానని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. బండి సంజయ్ సైతం డాక్టర్ లక్ష్మణ్ మాదిరిగా ఏదో ఒక రాష్ట్రానికి వలస పోక తప్పదంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 'వలసపోవడానికి నేను అవకాశవాదిని కాదు. రేవంత్ రెడ్డిని అంతకంటే కాదు. చావైనా బతుకైనా కరీంనగరంతోనే... నా రక్తం కాషాయమే. నేను చనిపోతే నా శవంపై కప్పేది కూడా కాషాయ జెండానే. ఆ సన్నివేశం చూడటానికైనా రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు బతికి ఉండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## మహిళా రిజర్వేషన్లపై విమర్శలు తగవు

### ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిందే డీలిమిటేషన్‌తో ఎవ్వరికీ అన్యాయం జరగదు సిఎం రేవంత్ వ్యాఖ్యలపై ఎంపి డీకే అరుణ

హైదరాబాద్,ఏప్రిల్13(సాక్ష్యం): మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌ను దేశ ప్రజలు స్వాగతిస్తున్నారని ఎన్డీయే కూటమి పార్టీల నేతలే చెబుతున్నారని బిజెపి ఎంపి డికె అరుణ అన్నారు. మహిళా రిజర్వేషన్ అంశానికి ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇస్తూనే డీలిమిటేషన్‌పై విమర్శలు చేస్తున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా విమర్శలు చేయడం సరికాదని ఆమె వ్యాఖ్యలు చేశారు.



దక్షిణాది, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రంగా స్పందించారు. మహిళా రిజర్వేషన్లు, పార్లమెంటు, అసెంబ్లీలలో మహిళల ప్రాతినిధ్యం పెంచడానికి సాయపడుతుందని డీకే అరుణ తెలిపారు. మహిళా రిజర్వేషన్ల అంశంపై రాజకీయం చేయవద్దని ప్రతిపక్ష పార్టీలకు ఆమె సూచించారు. ఈ రిజర్వేషన్ల ద్వారా చట్టసభల్లో మహిళలకు సమాన అవకాశాలు లభిస్తాయని, దీనికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి మద్దతును అవసరమని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఇలాంటి చట్టాలు మహిళలకు చాలా మేలు చేస్తాయని ఎంపీ తెలిపారు. రిజర్వేషన్లతో చట్టసభల్లో మహిళల ప్రాతినిథ్యం పెరుగుతుందని డీకే అరుణ అన్నారు. అలానే డీలిమిటేషన్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గాల పునర్విభజనపై సీఎం రేవంత్ రెడ్డికి అవగాహన లేదన్నారు. తాము కూడా దక్షిణాదిలోనే ఉన్నామని, అన్యాయం జరగనివ్వబోమని చెప్పారు. 2011 జనాభా లెక్కల ప్రకారమే డీలిమిటేషన్ జరుగుతుందని, ఈ ప్రక్రియకు రెండేళ్ల సమయం పడుతుందని అన్నారు. డీలిమిటేషన్, మహిళల రిజర్వేషన్లను రాజకీయం చేయొద్దని కాంగ్రెస్‌ను కోరుతున్నాని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారాన్ని రేవంత్‌కే వదిలేస్తున్నాని కిషన్‌రెడ్డి అన్నారు.

# కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ

### పరీక్షల వేగం కోసం స్టీరింగ్ కమిటీ ఏర్పాటు: ప్రాజెక్టుల మరమ్మతులపై ఉత్తమ్ సమీక్ష

హైదరాబాద్,ఏప్రిల్13(సాక్ష్యం): కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని బ్యారేజీల పునరుద్ధరణ పనుల వేగవంతంపై సర్కార్ దృష్టి సారించింది. వేల కోట్ల విలువైన సాగునీటి పథకాన్ని సాధ్యమైనంత త్వరగా వినియోగంలోకి తెచ్చేలా కసరత్తు చేస్తోంది. అందుకు అనుగుణంగా బ్యారేజీల పునరుద్ధరణకు పరీక్షిత్ మెహ్రా నేతృత్వంలో స్టీరింగ్ కమిటీ ఏర్పాట్లు చేసినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. మేడిగడ్డను కనీసం పాక్షికంగానైనా వినియోగంలోకి తేవాలని మంత్రి సూచించారు.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనుల పర్యవేక్షణకు నీటిపారుదల రంగ నిపుణుడు కర్నల్ పరీక్షిత్ మెహ్రా కన్వీనర్‌గా అత్యున్నత స్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉ త్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. సచివాలయంలో అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. పనుల పురోగతిని సమీక్షించేందుకు ఈ కమిటీ వారానికి రెండు సార్లు సమావేశాలు నిర్వహిస్తుందని వెల్లడించారు. అవసరమైతే తాను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొంటానని రోజూ పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేకాధికారిని నియమించాలని యంత్రాంగానికి మంత్రి నిర్దేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ కమిషన్ తదితర చట్టబద్ధ సంస్థలు ఇప్పటికే మూడు బ్యారేజీల ఫౌండేషన్, డిజైన్, ప్రణాళిక, అమలు అంశాల్లో తీవ్రమైన లోపాలను గుర్తించాయని మంత్రి పేర్కొన్నారు. మూడు బ్యారేజీల మరమ్మతుల ప్రక్రియలో 2027, 2028 సంవత్సరాలను అధికారులు కీలకంగా పరిగణించాలని దిశానిర్దేశం చేశారు. నిర్దేశిత గడువులోనే అన్నారం, సుందిళ్ల పనులు పూర్తవుతాయని సూచనప్రాయంగా వెల్లడించారు. అదే సమయంలో మేడిగడ్డ కొంత భాగాన్నీ పూర్తి చేస్తామన్న నమ్మకం ఉందన్నారు. బ్యారేజీల పునరావాస డిజైన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆఫ్రి ఇండియాకు బాధ్యతలు అప్పగించిందన్న ఉత్తమ్ వారంలో డిజైన్ల ప్రక్రియను పూర్తి చేయాలని అధికార్లను ఆదేశించారు. నిర్మాణ సంస్థలు ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే నీటిపారుదలశాఖ కార్యదర్శి శ్రీధర్, కర్నల్ పరీక్షిత్ మెహ్రాతో నిరంతరం సంప్రదింపుల్లో ఉ ండాలని మంత్రి ఉత్తమ్ సూచించారు. డిజైన్ల ప్రక్రియకు సంబంధించి భూభౌతిక, భూసాంకేతిక, మట్టి, హైడ్రాలిక్ మోడలింగ్ వంటి అన్ని అధ్యయనాలు సమగ్రంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. 45 రోజులపాటు నిరంతరం పరీక్షలు నిర్వహించేలా బ్యారేజీల ప్రాంతాల్లోనే ఉండాలన్న మంత్రి ఉ త్తమ్ వారికి నిర్మాణ సంస్థలు పూర్తి సహకారం అందించాలని నిర్దేశించారు.ఇటీవల కాళేశ్వరం మరమ్మతుల కోసం ఏజెన్సీలన్నింటినీ అప్రమత్తం చేసి, పనుల్లో వేగం పెంచాలని రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ సీడబ్ల్యూపీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న పరీక్షలు, నమూనాల సేకరణను వర్షాకాలం ప్రారంభానికి ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ, సీబ్ల్యూపీఆర్ఎస్, బ్యారేజీల నిర్మాణ సంస్థలు, డిజైన్ సభ్యులు ఉండేలా చూడాలన్నారు. మేడిగడ్డలో కుంగిపోయిన పిల్లర్లే కాకుండా మొత్తం 1.6 కి.మీ బ్యారేజీని అధ్యయనం చేయాల్సి ఉంటుందని ఇంజినీర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మూడు బ్యారేజీలకు మరమ్మతులు చేసి త్వరలో వాటిని వినియోగంలోకి తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం బ్యారేజ్ పనులను పూర్తి చేయాలనన్నారు.
వీలైనంత త్వరగా ఈ పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై సమీక్ష నిర్వహించారు. అలాగే మరమ్మతుల కోసం ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.

## ఉపాధి హామీ పేరు మార్పుపై ఉపాధి హామీ కూలీలతో కలిసి ఉద్యమం ఉధృతంచేస్తాం

### ఉపాధి హామీ పథకం పేరు మార్పుతో కూలీల పొట్ట కొట్టొద్దు: కాంగ్రెస్ నాయకులు

చిట్యాల ఏప్రిల్ 13(సాక్ష్యం):
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరు మారిస్తే ఉపాధి హామీ కూలీలతో కలిసి ఉద్యమం ఉద్ధృతం చేస్తాం కేకేసి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి.చిట్యాల మండలంలోని పేరేపల్లి, గుండ్రాంపల్లి






గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పేరు మార్చడానికి వ్యతిరేకిస్తూ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో సంతకాల సేకరణ చేయించడం జరిగింది.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరుని వి బి జి రామ్ జి పేరు గా మారుస్తూ నూతన చట్టాన్ని తీసుకురావడంతో ద్వారా ఉపాధి హామీకులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తక్షణమే వి బి బి జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి ఉపాధి హామీ కూలీలకు అండగా నిలవాలని అన్నారు.ఉపాధి హామీ పథకం వలన గతంలో ప్రజలు సంవత్సరానికి 100 రోజుల పని హక్కు ఉండేదని కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టం ద్వారా కూలీల పని అవకాశాలు తగ్గి తక్కువ వేతనాలకు పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ పార్లమెంటులో మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాల ని పోరాడుతున్నారని ఆయన పోరాటానికి మనందరం మద్దతు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుండ్రాం పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నమ్ముల విజయ్, బొంగోని చెరువు సర్పంచ్ కట్ట ఆశయ్య,గుండ్రాంపల్లి ఉపసర్పంచ్ ఆకుల కృష్ణ,రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అద్దెల లింగారెడ్డి, నాయకులు,బండ అంజయ్య,కుమారస్వామి,శ్రీను,మైనార్టీ సెల్ నాయకులు జిలాని,మున్న జానీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి: ట్రాన్స్పోర్ట్ డిప్యూటీ కమిషనర్

చిట్యాల ఏప్రిల్ 13 (సాక్ష్యం):
రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ట్రాన్స్పోర్ట్



డిప్యూటీ కమిషనర్ డా.వాణి తెలిపారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చిట్యాల పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రమేష్ తో కలిసి పాల్గొని మాట్లాడారు.రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు ప్రతి ఒక్కరు భద్రతా నియమాలు పాటించాలని రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు సీటు బెల్ట్ ధరించాలని తప్పకుండ హేల్మట్ దరించి వాహనం నడపాలని,వాహనం నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్,ఆర్సీ,ఇన్సురెన్స్ తప్పకుండ ఉండాలని మొబైల్ ఫోన్ మాట్లాడుతూ సేవించి వాహనం నడపవద్దని నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.స్కూలు పిల్లల భద్రత ముఖ్యమని,స్కూల్ బస్సుల ఫిట్ నెస్ లను యాజమాన్యం ఎప్పటి కప్పుడు సరి చేసుకోవాలని తెలిపారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,గ్రామస్థాయిలో యువత నాయకులు అధికారులు కలిసి రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని మున్సిపల్ చైర్మన్,వైస్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో డిటి ఆర్ బి సిఐ అంజయ్య, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మహా లక్ష్మయ్య,నార్కట్ పల్లి సిఐ నాగరాజు,ఎమ్మార్వో విజయ్ కుమార్,మున్సిపల్ చైర్మన్ పందిరి గీత,ఎస్సై రవికుమార్,వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కౌన్సిలర్ లు ఏర్పుల పరమేష్, బొబ్బలి సందీప రాంరెడ్డి, దేశపాక లతా రాజేష్,గాలి లింగమ్మ యాదయ్య,పలు వురు నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అరైవు ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

సాక్ష్యం ఏప్రిల్ 13 పాలేరు:
ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కేంద్రం లో రోడ్ల భవనాల శాఖ ఆర్ అండ్ బి ఎస్ హెచ్ మీ ఆధ్వర్యంలో మీ భద్రత మా లక్ష్యం అని అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా గమ్యం చేరుకోవడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ నిర్వహిస్తున్న



అరైవ్ ఆలైవ్ అవగాహన కార్యక్రమాలు నిర్మిస్తున్నారని అన్నారు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన లోపం వల్ల రోడ్డు ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయని వేగం పరిమితిని పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని అన్నారు నిర్లక్ష్యం డ్రైవింగ్, అతివేగం మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకుండా సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వంటి కారణాలవల్లే అధిక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని ఈ సందర్భంగా ఎంపీడీవో షేక్ సీలర్ సాహెబ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజా సంఘాల నాయకులు, మాజీ సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలపై దాడులు

హైదరాబాద్,ఏప్రిల్13(సాక్ష్యం):
గ్యాస్ సరఫరాలో గృహ వినియోగదారులకి ఎటువంటి ఇబ్బంది రాకుండా రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ నిరంతరం మానిటరింగ్ చేస్తున్నది.
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గ్యాస్ సిలిండర్ల ను అక్రమ నిల్వ, పక్కదారి పట్టించే వారిపై అధికారులు నిఘా ఉంచి, ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. డొమెస్టిక్ సిలిండర్ల సరఫరా పక్రియ నిబంధనల ప్రకారం సకాలంలో జరిగేందుకు బుకింగ్స్ / డెలివరీలను కమాండ్ కంట్రోల్ ద్వారా ఆయా ఏజెన్సీ లతో రోజువారీగా చెక్ చేస్తున్నారు. గత నెల రోజులుగా నిర్వహించిన దాడుల్లో అక్రమంగా తరలిస్తున్న, నిల్వ ఉంచిన 5,079 డొమెస్టిక్ సిలిండర్లు, మరో 70 చిన్న సిలిండర్లను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ 1 కోటి 50 లక్షలు ఉన్నది. ఈ సందర్భంగా 2,089 కేసులు నమోదు చేశారు. వీరిపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టారు. గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వ, తరలింపు, డెలివరీ లో జాప్యంపై రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్:1967 కు ఫిర్యాదు చేయాలని ప్రభుత్వం సూచించింది.

సాక్ష్యం
రాష్ట్రీయం STATE
హైదరాబాద్
మంగళవారం 14 ఏప్రిల్ 2026


# టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్

చౌటుప్పల్ ఏప్రిల్ 13 (సాక్ష్యం)
టీబీ ముక్త్ భారత్ అభియాన్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని టీబీ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడాలని చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ వందరోజుల ప్రణాళికలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

ఈ శిబిరాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ.. టీబీ వ్యాధి పూర్తిస్థాయి నివారణకు ప్రభుత్వం ప్రత్యేకంగా కార్యక్రమం నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టీబీ వ్యాధికి సంబంధించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆకలి మందగించడం, బరువు తగ్గడం, చెమటలు పట్టడం, గొంతు భాగంలో గడ్డలు ఏర్పడడం తదితర లక్షణాలు టిబి వ్యాధికి సంబంధించి ఉంటాయని అటువంటి వారు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించుకుని చికిత్సలు నిర్వహించు కోవాలని సూచించారు. పంతంగి గ్రామంలో



ఉచితంగా టీబీ పరీక్షలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రజలు దానిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

వైద్య శిబిరంలో మొత్తం 100 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఇందులో ఎవరికైనా వ్యాధి నిర్ధారణ కాబడినట్లు గుర్తించబడితే వారికి ఉచితంగా మందులతో పాటు పౌష్టిక ఆహారం ప్రతినెల రూ. 1000 బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో ఉపసర్పంచ్ మీసాల నరసింహ, వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమాదేవి , డి ఎం హెచ్ వో యశోద, సిహెచ్ఓ నరసింహారెడ్డి, ఎంపీహెచ్ ఈవో సత్యనారాయణ, మదన్మోహన్, టి ఎస్ ఎల్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ జయంత్, దేవిక, ఆశా వర్కర్లు, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ధర్బార్ లో వినతుల వెల్లువ

### సత్వర పరిష్కారాలు చేపడుతాం ఐటీడీఏ ఏపీవో వసంతరావు

ఏటూరునాగారం, ఏప్రిల్ 13, (సాక్ష్యం):
ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) సమావేశ గదిలో గిరిజన దర్బార్ కార్యక్రమం చేపట్టారు.



సోమవారం నిర్వహించిన ఈ దర్బార్ ఏపీవో జె వసంతరావు అధ్యక్షతన జరిగింది. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు దరఖాస్తులు ఆయనకు అందజేశారు. దరఖాస్తుల ద్వార వచ్చిన సమస్యలు ముఖ్యంగా ఆర్వో ఏఫ్ ఆర్ పట్టాల సమస్యలు, గిరిజనులు ఉపాధి కోసం రుణాల మంజూరుకై పెట్టిన వినతులే ఎక్కువగా వచ్చాయని వాటి పరిష్కారం సత్వరమే చేపడతామని వసంతరావు అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్డీసీ జి ప్రతాప్, డీడీ దబ్బగట్ల జనార్దన్, ఈఈ వీరబద్రం, ఎస్వో ఎమ్ సురేష్ బాబు, జీసీసీ డీఎం కే వాణి, మేనేజర్ వి శ్రీనివాస్, జేడీఎమ్ కొండలరావు, ఆర్ మహేందర్, ఏ కిషోర్, ఐటీఐ ప్రిన్సిపాల్ ఎస్ జగన్ మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు.

## ఉత్తమ్ పద్మావతి నగర్ అర్బన్ పార్క్ లో బోర్ ఏర్పాటు

కోదాడ ఏప్రిల్ 13, (సాక్ష్యం)
కోదాడ ఉత్తమ్ పద్మావతి నగర్ లోని అర్బన్ పార్క్ లో మునిసిపల్ చైర్



పర్సన్ యేర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ఆదేశాల మేరకు సోమవారం బోరు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 8వ వార్డ్ కౌన్సిలర్ ఉదయశ్రీ హరిప్రసాద్ అభ్యర్థన మేరకు పార్క్ ను శుభ్రం చేయించి, పునరుద్ధరణ పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. కౌన్సిలర్ ఉదయశ్రీ హరిప్రసాద్ మాట్లాడుతూ పార్క్ లో బోరు వేయించడంతో పాటు మరమ్మత్తులు చేయిస్తున్న మునిసిపల్ చైర్ పర్సన్ యేర్నేని కుసుమ వెంకటరత్నం బాబుకు ధన్యవాదాలు తెలిపారు.

## నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

### కోదాడ పట్టణ సీఐ శివశంకర్

కోదాడ ఏప్రిల్ 13 (సాక్ష్యం):
రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం సాధ్యమని పట్టణ సీఐ శివశంకర్ అన్నారు. ప్రజా పాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల్లో



భాగంగా సోమవారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్ లో నిర్వహించిన అరైవ్ అలైవ్ లో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుసుమ , వైస్ చైర్మన్ మల్లేశ్వరి రెడ్డి , పట్టణ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ,వార్డు కౌన్సిలర్ చైతన్య , హరి ప్రసాద్ , మాజీ కౌన్సిలర్ సైదా నాయక్ పాల్గొన్నారు.

## శివాలయంలో ఉత్సవ సేవ

యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్.
యాదాద్రి అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు.. యాదాద్రి కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్ధిని శ్రీ రామలింగేశ్వరుడు కి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హోమం ప్రత్యేక పూజలు చేశారు, పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలోని అర్చకులు కుంకుమార్చన జరిపారు..ఉదయం,శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో, బిల్వ పత్రాలతో ,ప్రత్యేకంగా అలంకరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్చారణ చేత ప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని



## విద్యుత్,త్రాగు నీటి సమస్య లేకుండా గ్రామాలలో అధికారులు పర్యటించి, సమస్యలను పరిష్కరించాలి

### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

డిండి. సాక్షం న్యూస్ :
వేసవి కాలంలో త్రాగునీరు సమస్య విధుత్ సమస్య లేకుండాతాగు జాగ్రత్తలు తీసుకోవాలి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అధికారులకు సూచించారు. అయన సోమవారం మండల కార్యాలయం లో అధికారుల్తో, ప్రజా ప్రతినిధులతో సమీక్షా సావేశం నిర్వయించారు. ఈ సందర్బంగా ఆయన అట్లాడుతూ, మండల పరిధిలోని గ్రామాలలో తాగునీరు సరఫరా పై తాజా పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ ఆదాయం మరియు బడ్జెట్ కు అనుగుణంగా



గ్రామాలలో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా, ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు మన ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఉపాధి హామీ పనులు ప్రారంభం కానీ గ్రామాలలో పనులు ప్రారంభించాలని సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే లబ్ధిదారులకు సాండ్ పాలసీ తీసుకోవచ్చాం. ఎదుల నుండి డిండి ప్రాజెక్టు కు నీటిని తీసుకోవచ్చి, రైతుల కష్టాలు తీర్చడమే లక్ష్యంగా పని చేస్తున్నా. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ ప్రమాద బీమా పథకం ద్వారా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు 5 లక్షల రూపాయల బీమా రక్షణ కల్పిస్తున్నాము. ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్'ను అందుబాటులోకి తీసుకువస్తున్నాం. పేద బిడ్డలు ఆకలితో చదువుకు దూరం కాకూడదని జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నాం. విద్యా రంగంలో మేము పెట్టే ప్రతి రూపాయి రేపటి తరాల ఉజ్వల భవిష్యత్తు కోసం చేసే గొప్ప పెట్టుబడి. ఇల్లు లేని ప్రతి కుటుంబానికి పేరు పేరునా ఇళ్లు శాంక్షన్ చేస్తున్నాము. మహిళలందరికీ లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తూ, పెద్ద ఎత్తున ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాము. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పినట్టుగా, ఈ దేశంలోనే కోటి మందిని కోటీశ్వరులు చేసే లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాలు అమలు చేస్తోందని అన్నారు. అనంతరం డిండి మండలంలోని చెర్కు పల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ BR అంబేద్కర్ గారి 136వ





జయంతి సందర్భంగా నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. డిండి మండలానికి సంబంధించిన 07మంది కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేష్, తహసీల్దార్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్, డి ఇ నాగేష్, ఏ ఓ రహేన,మండల స్థాయి అధికారులు , గ్రామాల సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గండి రామారం ఎత్తిపోతల పథకం పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలి

### మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హనుమకొండ 13 ఏప్రిల్ (సాక్ష్యం):
హన్మకొండ చింతగట్టు క్యాంప్ లోని నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో గండి రామారం ఎత్తిపోతల పథకం పనులపై నీటి



పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ సుధీర్ గారితో కలిసి అధికారులు, కాంట్రాక్టర్లు, చిల్పూర్, వేలేరు మండలాల సర్పంచులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గండి రామారం ఎత్తిపోతల పథకం పనులు ఎలా జరుగుతున్నాయి...? ఏమైనా అడ్డంకులు ఉన్నాయా....? అనే వివరాలను అధికారులు, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక నాయకులతో అదనపు చెరువులు ఏమైనా ఉన్నాయా.....? వాటిని నింపేందుకు ఫీజుబులిటీ ఎంత వరకు ఉంది అనే సమాచారాన్ని తీసుకున్నారు. లిఫ్ట్ –1 కాలువ ఏ ఏ గ్రామాల నుండి ఏ ఏ చెరువులు నిండుతున్నాయో క్షేత్ర స్థాయిలో మ్యాప్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... గండి రామారం ఎత్తిపోతల పథకం లోని లిఫ్ట్ –1 పనులను 30జూన్ 2026నాటికి పూర్తి చేసి వర్షాకాలం వరకు చెరువులు నింపి రైతులకు సాగు నీరు అందించాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. లిఫ్ట్ –1 పైన వేలేరు, చిల్పూర్ మండలాల రైతులు నుండి డిమాండ్ ఎక్కువగా ఉందని తెలిపారు. లిఫ్ట్ –1 పనులు పూర్తి చేసేందుకు ఏమైనా అడ్డంకులు ఉన్నాయా అని కాంట్రాక్టర్లను అడిగారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామంలో అదనపు చెరువులు, కుంటలు నింపేందుకు రైతుల నుండి వచ్చిన విజ్ఞప్తులకు వెంటనే ఎస్టిమేషన్లు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని అన్నారు. అధికారులు వారానికి రెండు సార్లు క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షించాలని అధిక ప్రాధాన్యత ఇచ్చి పనులు పూర్తి చేయించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో 30 జూన్ 2026 వరకు లిఫ్ట్ –1పనులు పూర్తి కావాలని జులై మొదటి వారంలో ప్రారంభోత్సవం చేసుకోవాలని ఈ డెడ్ లైన్ లో ఏవిధమైన మార్పు ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల చీఫ్ ఇంజనీర్ సుధీర్, ఎస్ఈ సీతారాం, డిఈలు, ఏఈలు, కాంట్రాక్టర్లు, చిల్పూర్, వేలేరు మండలాల సర్పంచులు, ఇతర నాయకులు, కార్యకర్తలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్:
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో 99రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరేవ్ అలేవ్ ,రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన గ్రామ ఉపసర్పంచ్ వెంకట్ రెడ్డి,బీర్ల శంకర్ గ్రామంలో ఉన్న ప్రతి వాహనదారుడికి ఉచితంగా హెల్మెట్స్ ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం తర్వాత వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత పై అవగహన కార్యక్రమంలో బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, ముఖ్యంగా నిర్లక్ష్యం, అధిక వేగం, హెల్మెట్ వినియోగం లేకపోవడం వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నామని తెలిపారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. "ప్రాణం విలువైనది... కుటుంబానికి మీరు అవసరం" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని కోరారు. యువత ముఖ్యంగా వేగానికి లోనుకాకుండా బాధ్యతతో డ్రైవింగ్ చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా మానుకోవాలని హెచ్చరించారు.ప్రభుత్వం ప్రజల భద్రత కోసం పలు చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగానే హెల్మెట్‌లను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో కూడా రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం చాలా అవసర




మని చెప్పారు.అలాగే, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి డిఎస్పి శ్రీనివాస్ నాయుడు, ఇన్స్పెక్టర్ భాస్కర్, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన నేహశ్రీ కి అభినందనల వెల్లువ

చౌటుప్పల్ ఏప్రిల్ 13 (సాక్షం):
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తోర్పునూరి నేహశ్రీ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ గ్రూప్ 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించిన నేహశ్రీ






కి అభినందనలు వెలివిరిసాయి. నిరుపేద కుటుంబానికి చెందిన నేహశ్రీ ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల కళాశాలలో చదివి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ నేహశ్రీని పలువురు ఘనంగా సన్మానించి అభినందించారు. చౌటుప్పల్ మున్సిపల్ చైర్పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్, 5వేల రూపాయలు, 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ గౌడ్, 10వేల రూపాయలు, 1వ వార్డు కౌన్సిలర్ కొసనం రాకేష్ రెడ్డి 5 వేల రూపాయలు,చౌటుప్పల్ గౌడ సంఘం నాయకులు10వేల రూపాయలు, ఓరగంటి ఎట్టయ్య అంజమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఒరగంటి శ్రీనివాస్ గౌడ్ 5వేల రూపాయలు, ఆర్థిక సహాయం అందజేశారు. నేహ శ్రీ విద్యలో మరింత ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశించారు. ఈ కార్యక్రమాలలో లింగారెడ్డిగూడెం గ్రామస్తులు గౌడ సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు

కోదాడ ఏప్రిల్ 13, (సాక్ష్యం)
కోదాడ మండలంలోని దోరకుంట గ్రామంలో ప్రజా పాలన– ప్రగతి



ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా తహశీల్దార్ వాజిద్ అలీ సోమవారం గ్రామ ప్రజల చేత రోడ్డు ప్రమాదాలపై భద్రత కొరకు ప్రతిజ్ఞ చేయించినారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి ఆసుపత్రికి తీసుకుపోవటానికి సహాయపడాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ పాలకి సురేష్ ,ఆర్ ఐ జగదీష్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు వైస్ సర్పంచ్ పత్తిపాక రమాదేవి, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ వార్డు సభ్యులు ,టీచర్లు ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి: ఎస్ఐ బాలకృష్

డిండి. సాక్షం న్యూస్ : రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్. ఐ బాకృష్ణ కోరారు. ఆయన సోమవారం మండల పరిధిలో ని చెరుకుపల్లి,కందుకూరు,



తవక్లాపూర్ గ్రామంలో రోడ్డు ప్రమాదాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ యా గ్రామాలలో ప్రజలకు రోడ్డు ప్రమాదాలు జరుకుండా జాగ్రత్తలు తీసువాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు మరియు మండల నాయకులు పాల్గొన్నారు. మరియు అన్ని గ్రామాలలో వీపీ ఓ లు కార్యక్రమం లు నిర్వహచడం జరిగింది.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన టీఎంఆర్ఐఈ బాలికల కళాశాల విద్యార్థులు




**నారాయణఖేడ్, ఏప్రిల్ 13:( సాక్ష్యం న్యూస్ )** ఇంటర్మీడియట్ ఫలితాల్లో నారాయణఖేడ్ పట్టణంలోని టీఎంఆర్ఐఈ బాలికల కళాశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటినట్లు ప్రిన్సిపల్ డి. మంజుల తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ..ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 43 మంది, బైపీసీ విభాగంలో 38 మంది విద్యార్థులు 88 శాతం మార్కులు సాధించారు. సెకండ్ ఇయర్‌లో ఎంపీసీ విభాగంలో 60 మంది, బైపీసీ విభాగంలో 48 మంది విద్యార్థులు 80 శాతం మార్కులు సాధించినట్లు వెల్లడించారు. మొదటి సంవత్సరంలో బైపీసీ విభాగంలో సఫీయా 440లో 433 మార్కులు, ఎంపీసీ విభాగంలో ప్రియాంక 470లో 463 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు. సెకండ్ ఇయర్ ఫలితాల్లో బైపీసీ విభాగంలో ఆమెన తబస్సుమ్ 1000లో 994 మార్కులు, మునజ్జ మారియా 1000లో 984 మార్కులు సాధించగా, ఎంపీసీ విభాగంలో ఆశిత 1000లో 878 మార్కులు సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచారని తెలిపారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ ఏప్రిల్13:** పేకాట ఆడుతున్న పలువురుని అరెస్టు చేసినట్లు ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ సోమవారం తెలిపారు. విశ్వాసనీయ సమాచారం మేరకు ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కరీంనగర్ వెళ్లే హైవే పై గల తిరుమల గార్డెన్లో ఆదివారం అర్ధరాత్రి పేకాట ఆడుతున్న రత్నగిరి శంకర్ గౌడ్ ౦/శీ కాషా గౌడ్, వయసు 72 సంవత్సరాలు, కులం గౌడ్, వృత్తి :కళ్ళు వ్యాపారం =/శీ తొర్లికొండ గ్రామం జక్రాన్ పల్లి మండలం, సుంకరి మహేష్ ూ/శీ నడిపన్న, 42 సంవత్సరాలు, కులం ముదిరాజ్,వృత్తి రియల్ ఎస్టేట్ బిజినెస్ నివాసం శాస్త్రి నగర్ నిర్మల్, మాదారపు అభిలాష్ తండ్రి శ్రీనివాస్, వయసు 33 సంవత్సరాలు, కులము మున్నూరు కాపు, వృత్తి: రియల్ ఎస్టేట్ బిజినెస్ నివాసము దివ్యా నగర్ నిర్మల్, సయ్యద్ ఆసిఫ్ తండ్రి ఖదీర్ వయసు 45 సంవత్సరాలు కులం ముస్లిం వృత్తి రియల్ ఎస్టేట్ బిజినెస్ నివాసం మార్కెట్ ఏరియా బైంసా టౌన్, మెడిదల వెంకట గౌడ్ అలియాస్ రవి గౌడ్ తండ్రి లింభాగౌడ్ వయసు 50 సంవత్సరాలు, కులం గౌడ్, వృత్తి 25 వార్డ్ కౌన్సిలర్ ఆర్మూర్ మరియు రియల్ ఎస్టేట్ బిజినెస్ నివాసము మామిడిపల్లి ఆర్మూర్ తుమ్మల దత్తాద్రి తండ్రి ముత్తన్న, వయసు 46 సంవత్సరాలు, కులం మున్నూరు కాపు, వృత్తి మున్సిపల్ చైర్ పర్సన్ బైంసా టౌన్ నివాసము గణేష్ నగర్ బైంసా లను పట్టుకొని వారి వద్ద నుండి లక్ష 1,79,940, టయోటా ఇటియోస్ వెహికల్ నెంబర్ ూా 09 ఖీ= 4975 స్వాధీనపరచుకోనైన పరుచుకున్నట్లు ఆయన తెలిపారు. పేకాట ఆడుతున్న వారితో పాటు తిరుమల గార్డెన్లో పేకాట నిర్వహిస్తున్న శ్రీనివాస్ గౌడ్ పై కూడా కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## హెల్మెట్ లేకుండా రోడ్డెక్కొద్దు!

– సీట్‌బెల్ట్ తప్పనిసరి – మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ నగేష్








**మెదక్ జిల్లా, టేక్మాల్, ఏప్రిల్ 13 (సాక్ష్యం న్యూస్) :-** ప్రతి ఒక్క వాహనదారుడు సురక్షితంగా ప్రయాణాలు చేయాలని మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ మంచి నాగేష్ పిలుపునిచ్చారు. సోమవారం టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మెట్‌పల్లి గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ తలారి అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ ప్రత్యేక కార్యక్రమంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోడ్ సేఫ్టీపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ 9 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్ సేఫ్టీ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారి తీస్తుందని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా బైక్ నడపకూడదని, సీట్‌బెల్ట్ లేకుండా కారు నడపకూడదని స్పష్టం చేశారు. డ్రింక్ అండ్ డ్రైవ్ పూర్తిగా నిషేధమని, నియమాలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం జాయింట్ కలెక్టర్ నాగేష్‌ను గ్రామ సర్పంచ్, పాలకవర్గం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తులసిరామ్, ఆర్ఐ శ్రీకాంత్, పంచాయతీ సెక్రటరీ మౌనిక, ఉప సర్పంచ్ మాధవి నాగభూషణం, వార్డు సభ్యులు లక్ష్మి, కృష్ణవేణి, పెంటమ్మ, కరీం, అంగన్వాడి, ఆశా వర్కర్లు, గ్రామ నాయకులు రవిశంకర్, విటల్, రాందాస్, కిష్టయ్య, ఈశ్వరప్ప, రాజు, అనంత్, గడ్డం పాండు, గంగయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను
## ఆవిష్కరించిన ఓయూ వైస్ ఛాన్సెలర్



**సికింద్రాబాద్, ఏప్రిల్ 13 (సాక్ష్యం):** ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలో పోస్టర్, పాంప్లెట్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఓయూ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ కుమార్ మొలగరం పోస్టర్, పాంప్లెట్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించడం ఎంతో అవసరమని తెలిపారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశమున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా అగ్నిమాపక అధికారి-×× ఎ. శ్రీదాస్ మాట్లాడుతూ, ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్న వివిధ అవగాహన కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సమయంలో పాటించాల్సిన చర్యలపై సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మౌలాలి అగ్నిమాపక కేంద్రాధికారి కె. రామకృష్ణా రెడ్డి, సికింద్రాబాద్ అగ్నిమాపక కేంద్రాధికారి ఎస్. శంకర్, మౌలాలి అగ్నిమాపక కేంద్రానికి చెందిన లీడింగ్ ఫైర్ ఫైటర్స్ పి. గోవిందు, ఎ. సాయి కిరణ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ప్రజల్లో భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.



# గ్రామ పాలనలో సంచలన మార్పులు..!

– టేక్మాల్‌లో వార్డు సభ్యులకు భారీ శిక్షణ యజ్ఞం
– 5 రోజుల ప్రత్యేక శిక్షణతో గ్రామాల రూపురేఖలు మారే దిశగా కీలక అడుగు – పారదర్శక పాలనకు శ్రీకారం







**మెదక్ జిల్లా, టేక్మాల్, ఏప్రిల్ 13 (సాక్ష్యం న్యూస్):-** గ్రామ స్థాయి పరిపాలనను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది. గ్రామాల్లో ప్రజాపాలనను సమూలంగా మార్చే దిశగా టేక్మాల్ మండలంలో వార్డు సభ్యులకు భారీ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించడం ప్రాధాన్యత సంతరించుకుంది. సోమవారం టేక్మాల్ ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరం ప్రజాప్రతినిధులతో కిక్కిరిసిపోయింది. మండలంలోని గ్రామపంచాయతీలకు చెందిన వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై శిక్షణ పొందుతూ ఉత్సాహాన్ని చాటుతున్నారు. గ్రామ అభివృద్ధి, నిధుల సమర్థ వినియోగం, ప్రభుత్వ పథకాల కచ్చితమైన అమలు, పారదర్శక పాలన, ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం వంటి కీలక అంశాలపై అధికారులు సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు. ఈ శిక్షణలు సాధారణ తరగతులు కాదని, ప్రత్యేక ప్రణాళికతో రూపొందించిన సమగ్ర శిక్షణ యజ్ఞమని అధికారులు వెల్లడించారు. ఐదు రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమంలో ప్రతిరోజూ వేర్వేరు అంశాలపై లోతైన శిక్షణ ఇవ్వబడుతోంది. వార్డు సభ్యుల పనితీరును మెరుగుపరచడంతో పాటు గ్రామాల్లో బాధ్యతాయుతమైన పాలనను నెలకొల్పడమే ప్రధాన లక్ష్యంగా ఉంది. గ్రామాల్లో ప్రజలకు అత్యంత దగ్గరగా ఉండే వార్డు సభ్యులే ప్రభుత్వానికి అసలైన బలమని భావించిన ప్రభుత్వం, వారిని సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టింది. ఈ శిక్షణల ద్వారా అవినీతి తగ్గి, సేవల వేగం పెరిగి, ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరుతుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం టేక్మాల్ మండలంలో జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమం గ్రామ స్థాయిలో పెద్ద మార్పులకు నాంది పలుకుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ ఎంపీడీఓ రియాజుద్దీన్, అధికారులు మాధవ చారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై అప్రమత్తం అవ్వండి

– ప్రాణ రక్షణ మీ చేతుల్లోనే – టేక్మాల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం




**మెదక్ జిల్లా,టేక్మాల్, ఏప్రిల్ 13 (సాక్ష్యం న్యూస్):-** రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో, ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ సూచన మేరకు టేక్మాల్ మండల పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టేక్మాల్ మండలం ఎలకుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన రహదారి భద్రత అవగాహన కార్యక్రమం ప్రజల్లో చైతన్యం నింపింది.

**"జాగ్రత్తే జీవరక్షణ... నిర్లక్ష్యం ప్రాణహాని"**

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రోడ్డు మీద ప్రతి ఒక్కరూ నియమాలు పాటించడం అత్యవసరమని తెలిపారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, సీట్ బెల్ట్ లేకుండా కారులో ప్రయాణించడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని వివరించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పకుండా ధరించి వేగం నియంత్రణలో ఉండాలని మొబైల్ ఫోన్ ఉపయోగించవద్దు అని అన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయొద్దు అని ప్రజలకు అవగాహనా కల్పించారు.

**నియమాలు పాటిస్తేనే ప్రమాదాలకు అడ్డుకట్ట**

ప్రతి కుటుంబం సురక్షితంగా ఉండాలంటే, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. చిన్న చిన్న నిర్లక్ష్యాలు పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎలకుర్తి సర్పంచ్ దేవప్రసాద్, ఉప సర్పంచ్ వాణి, గ్రామ పంచాయతీ అధికారి కె. రమేష్, కార్యదర్శి సత్యనారాయణ, టేక్మాల్ పోలీస్ సిబ్బంది,వార్డు సభ్యులు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.


**గ్రామస్థాయిలో చైతన్యం పెంపు... భద్రతే లక్ష్యం**

గ్రామాల్లో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని అధికారులు తెలిపారు.

ప్రతి ఒక్కరూ రహదారి నియమాలు పాటిస్తూ, తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

– జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి(సాక్ష్యం)ఏప్రిల్ 13:** జన గణనలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11వ తేదీ నుండి నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్ లను రూపొందించాలని, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఇండ్ల గణన, జనగణన జాబితా ప్రకారం అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో దోహదపడతాయని తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరు కాగా, వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జన గణన కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని తెలిపారు. జిల్లాలో గుర్తించబడిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల సమన్వయంతో ఇండ్ల గణన ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు నియమించబడిన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు త్వరలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలను త్వరగా పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి(సాక్ష్యం)ఏప్రిల్ 13:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, ఇంచార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కన్నేపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దుర్గం సంతోష్ తమ కుటుంబానికి తాతల నుండి వస్తున్న భూమిని కొందరు అక్రమంగా పట్టా చేసుకున్నారని, ఈ విషయమై విచారించి అట్టి పట్టాను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం పోతపల్లి (అంకతపల్లి) గ్రామానికి చెందిన ఆపు నూరి రాయలింగు తనకు గ్రామ శివారులో గల భూమి రికార్డులలో పొరపాటు నమోదయిందని, సవరించి పట్టా మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాజీపేట మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన మెంద్రపు లక్ష్మి తన భర్తకు చెందిన భూమిని ఆయన మరణించిన తర్వాత తన భర్త తమ్ముడు అక్రమంగా పట్టా చేసుకొని ప్రభుత్వ లబ్ధి పొందుతున్నారని, ఈ విషయమై విచారించి తనకు రావలసిన వాటాను ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మాజీ కో ఆప్షన్ సభ్యుడు అన్వర్ ఖాన్ తన దరఖాస్తులో బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డ్ స్థలం కబ్జా విషయంలో హైకోర్టు డిస్పోస్ ఆర్డర్ అమలు పరచాలని కోరారు. చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన అయిత రామ్ రెడ్డి పత్తి సాగు చేసుకుంటున్న తనకు చెందిన భూమి నూతన రికార్డు పుస్తకంలో నమోదు కాలేదని, నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూర్ మండల కేంద్రానికి చెందిన పిల్లల మద్రి సంధ్య తాను వికలాంగురాలు, వితంతువును అని తనకు ఇల్లు నిర్మించుకునేందుకు స్థలాన్ని కేటాయించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమరి మండలం అందుగులపేట గ్రామానికి చెందిన చాట్ల సుగుణ తనకు వంశపారంపర్యంగా వస్తున్న భూమిలో సంవత్సరం క్రితం ఇల్లు నిర్మించుకున్నానని, ఈ ఇంటికి నెంబర్, ఎన్.ఓ.సి. ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం ఊరు మందమర్రి గ్రామానికి చెందిన పల్లె మల్లేష్ ఉట్నూర్ ట్రైబల్ కోర్టులో కేసు కొనసాగుతున్న భూమికి సంబంధించి జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 60 దరఖాస్తులు అందాయని, అందిన ప్రతి దరఖాస్తుల క్షేత్రస్థాయిలో పరిశీలించి సమన్వయంతో పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాక్ష్యం



### పోడు రైతుల ఇబ్బందులపై
## సీఎంని కలిసిన ఎమ్మెల్యే మురళి నాయక్



**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్‌హాసాక్ష్యం (ఏప్రిల్ 13)** ఆర్ ఓ ఎఫ్‌హా పట్టా కలిగిన రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న అటవీ శాఖ అధికారులు రైతులను ఇబ్బంది కలిగించవద్దని పోడు సాగు భూములకు విద్యుత్ సౌకర్యం కలిగించాలని సీఎం రేవంత్ రెడ్డి నీ కోరిన ఎమ్మెల్యే మురళి నాయక్ దేశంలోనే మొట్టమొదటిసారిగా గిరిజనులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లతో పాటు పోడు సాగు భూములకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను ఇచ్చిన ఘనత అప్పటి కాంగ్రెస్ ప్రధాని రాజీవ్ గాంధీకి దక్కుతుందని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టా కలిగిన పోడు రైతులను నానా ఇబ్బందులకు గురి చేశారని పోడు భూములలో ట్రెంచీల పేరిట గిరిజన భూములను లాక్కున్నారని ఎమ్మెల్యే మురళి నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా పాలనలో నియోజకవర్గంలో ఉన్నటువంటి గూడూరు, కేసముద్రం, నెల్లికుదురు, ఇనుగుర్తి, మహబూబాబాద్, మండలాలలో అర్హత కలిగిన పోడు సాగు రైతులకు తాము పంటలు పండించేందుకు బావులు తీస్తుండగా విద్యుత్ లైన్ ల కోసం బోరు బావుల కోసం రైతులు సిద్ధమవుతుండగా ఫారెస్ట్ అధికారులు అడ్డుకొని నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెంటనే ఆ రైతులకు ఇబ్బందులు కలిగించకూడదని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ సీఎం రేవంత్ రెడ్డి ని ,మంత్రి సీతక్క,రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ని కలసి విని వినతి పత్రం అందజేశారు.ఎమ్మెల్యే మురళి నాయక్ వినతి పత్రానికి స్పందించిన సీఎం రేవంత్ రెడ్డిహాసానుకూలంగా స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన అభివృద్ధికి హాఅాడు నేడు కృషి చేస్తుందని పోడు రైతులకు ఇబ్బందులు కలిగించకుండా అటవీశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు అంతేకాకుండా అవసరమైన పోడు సాగు రైతులకు విద్యుత్ సౌకర్యం లేని చోట సోలార్ విద్యుత్ సరఫరా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు అండగా ఉండేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఏ ఒక్క పోడు రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే మురళి నాయక్ పోడు రైతులకు బరోస కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు పాయం వెంకటేశ్వర్లు, వెద్న బొజ్జు తదితరులున్నారు.

### ఇందిరా మహిళా శక్తి
## పథకాలను సద్వినియోగం చేసుకోవాలి





**సూర్యాపేట జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం ( ఏప్రిల్ 13 ):** రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా సంఘాలకు అందజేస్తున్న పదకాలను సద్విని యోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు తెలిపారు.సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశం మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్, గృహనిర్మాణ శాఖ సంయుక్తంగా నేషనల్ అకాడమి ఆఫ్ కంస్ట్రక్షన్స్ (నాక్) ద్వారా ఇచ్చిన శిక్షణలో పాల్గొన్న లబ్ధిదారులకు అదనపు కలెక్టర్ చేతుల మీదిగా సర్టిఫికేట్స్ లను అందించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ గృహ నిర్మాణాల్లో సభ్యులను భాగస్వాములుగా చేస్తూ వారికి అదనపు జీవనోపాధిని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయించి నట్లు వివరించారు. సెర్ప్ ద్వారా సెంట్రింగ్ పనులలో అవగాహన కలిగిన మహిళా సంఘాల కుటుంబసభ్యులను గుర్తించి వారికి నాక్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. శిక్షణ పొందిన 30 మంది లబ్దిదారులకు ప్రభుత్వ సహకారముతో బ్యాంకు ఋణాలను అందజేసి సెంట్రింగ్ యూనిట్ ఎర్పాటు చేయించి గృహనిర్మాణ శాఖ ద్వారా వారికి ఇందిరమ్మ ఇండ్లకు సెంట్రింగ్ పనులు చేయించి వారికి ఉపాది అవకాశలు కల్పించడమే లక్ష్యం అని అన్నారు. దీంతో గ్రామాల్లో సెంట్రింగ్ పని చేయువారి కొరత తీరడంతో పాటు వారికి అదనపు జీవనోపాధి లబిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ అదనపు పథక సంచాలకులు సురేష్, హౌసింగ్ ఎ.ఇ, అబ్దుల్, నాక్ సెంటర్ అడిషినల్ డైరెక్టర్ చింతమల్ల రమేష్, డీపీఎం అరుణ్ కుమార్, ఏపీఎం నగేష్ పాల్గొన్నారు.

## ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి





**సూర్యాపేట జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం ( ఏప్రిల్ 13 ):** జన గణనలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11వ తేదీ నుండి నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్ లను రూపొందించాలని, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం,మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఇండ్ల గణన, జనగణన జాబితా ప్రకారం అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో దోహదపడతాయని తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ కే సీతారామారావు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, కమిటీలు నియమాలపై "ప్రజాపాలన

– ప్రగతి ప్రణాళిక 99,రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామ సభల నిర్వహణ







**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం (ఏప్రిల్ 13)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జిల్లాలోని (482) గ్రామపంచాయతీలలో రోడ్డు సేఫ్టీ,హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపడం,డ్రంక్ అండ్ డ్రైవ్,మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు ,రోడ్ల వెంబడి ముండ్ల కంపలు, తొలగించడం, ప్రధాన కూడళ్లలో డ్రంక్ అండ్ డ్రైవ్ రోడ్డు భద్రత పై బ్యానర్లు ఫ్లెక్సీలు ప్రదర్శించడం,గ్రామస్థాయి రోడ్డు సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయడం,ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం,సర్పంచ్ అధ్యక్షతన చైర్మన్గా గ్రామస్థాయి రోడ్ సేఫ్టీ కమిటీలను నియమించుకోవడం జరిగింది.జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,జిల్లా ఉన్నతాధికారులు కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో రోడ్ సేఫ్టీ యాక్షన్ ప్లాన్, తీసుకోవలసిన చర్యల గురించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# ఆర్మూర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం





**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 13:**ప్రజల రక్షణ సురక్షిత లో భాగంగా లినిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐపిఎస్ ఆదేశాల మేరకు సోమవారం ఉదయము ఆర్మూర్ పట్టణంలోని స్థానిక అశోక్ నగర్ కాలనీ లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేశారు. ఎలాంటి సందర్భంలోనూ ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ రాదని, రాత్రి సమయాలలో అనవసరంగా తిరగరాదని. ఈవ్ టీజింగ్ మహిళలను వేధించడం లాంటివి చేయకూడదని.గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. బయటి రాష్ట్రాల నుండి గాని బయట దేశాల నుండి వచ్చిన వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఇళ్లను అద్దెకు ఇవ్వాలని,, వారు ఎలాంటి నేరాలకు పాల్పడిన యజమానులపై కూడా కేసులు నమోదు అవు తాయని ఈ సందర్భంగా ప్రజలను చైతన్య పరుస్తూ ఈ విషయాలను గుర్తుంచుకోవాలని సూచించారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొని కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 45 ఇండ్లు ను సోదా చేశారు. సరైన ధ్రువపత్రాలు లభించని 48 ద్విచక్ర వాహనాలు, 7 ఆటోలు,1కార్ తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనుమానితులుగా ఉన్న వ్యక్తులను సోదాలు చేయడం జరిగింది.ఫింగర్ ప్రింట్ పరికరం ద్వారా 35 మందిని గుర్తించారు. అలాగేనంబర్ ప్లేట్ ట్యాంపరింగ్, మోడిఫైడ్ సైలెన్సర్లను బిగించిన వాహనాలు, నెంబర్ ప్లేట్ లేని15 వాహనాలు, 2 ఆటోలు పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగిం ది ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్, ఆర్మూర్ డివిజన్ ప్రత్యేక పోలీసులు, తదితరులు పాల్గొన్నారు

## జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి





**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం (ఏప్రిల్ 13)** జన గణనలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11వ తేదీ నుండి నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.ప్రక్రియ నిర్వహణలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్ లను రూపొందించాలని,ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం,మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఇండ్ల గణన, జనగణన జాబితా ప్రకారం అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో దోహదపడతాయని తెలిపారు.సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ హాజరు కాగా, వీడియో కాన్ఫరెన్స్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జన గణన కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని తెలిపారు. జిల్లాలో గుర్తించబడిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఎన్యుమరేటర్లు,సూపర్వైజర్ల సమన్వయంతో ఇండ్ల గణన ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఇందు కొరకు నియమించబడిన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు త్వరలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, సిపిఓ శ్రీనివాసరావు,ఎస్ఓ అశోక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

### సీఎం సహాయ నిధి
## చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**ఏటూరునాగారం, ఏప్రిల్ 13, (సాక్ష్యం);** ఏటూరునాగారం మండల కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ ప్రజాపాలనలో బాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం ఆ పార్టీ నాయకులు చేపట్టారు. ఇందులో బాగంగా మండల కేంద్రంలో వివిధ ప్రమాదాలు, ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రులలో చికిత్స చేయించుకుని ఆర్థికంగా చితికిపోయిన కొన్ని కుటుంబాలు ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్నారని వారికి సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం వచ్చిందని కాంగ్రేస్ పార్టీ నాయకులన్నారు. మండల కేంద్రంలో 14 మంది లబ్ధిదారులకు గాను 3,39000 వేల రూపాయలను చెక్కుల ద్వార బాదితులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ ఎండీ ఖలీల్ ఖన్, మండల నాయకులు చిటమట రఘు, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ సిరాజ్, మండల సహాయ కార్యదర్శి ఉమ్మనేని రమేష్, కే రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగ
## ఫలాలను పరిరక్షించుకోవాలి

**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం (ఏప్రిల్ 13)** స్వతంత్ర భారతావణికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో ఎందరో పెద్దలు అందించిన రాజ్యాంగ ఫలాలను రక్షించుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ న్యాయ సహాయన్యాయవాది పిలుపునిచ్చారు.సోమవారం సాయంత్రం సంస్థ ఆధ్వర్యంలో మహబూబాబాద్ బాలల సంరక్షణాలయంలో రాజ్యాంగ హక్కులు మరియు విధులపై అవగాహన కల్పించారు.భారతదేశంలో తయారయ్యే ప్రతి చట్టము రాజ్యాంగానికి అనుగుణంగా ఉండవలసిందేనని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి రాజ్ కృష్ణ తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ హక్కుల కోసం పోరాడటం తో పాటు తమ విధులను కూడా సక్రమంగా నిర్వహించాలని అన్నారు. సంక్షేమ రాజ్యమైన భారత దేశంలో సాంఘిక ఆర్థిక ఇతర వివక్షతలకు గురి అయిన వారికి న్యాయ సేవాధికార సంస్థల ద్వారా ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. ఉచిత న్యాయ సహాయానికై టోల్ ఫ్రీ నెంబర్ 15100 ను వినియోగించుకోవచ్చు అన్నారు. కార్యక్రమం లో శరణాలయ ఇన్చార్జ్ లోకేష్ పాల్గొన్నారు

## ప్రతి పౌరుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

– ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య





**హనుమకొండ 13 ఏప్రిల్ (సాక్ష్యం)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ""అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు ఈ నెల 13 నుండి 18 వరకు హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల పరిధిలో నిర్వహించబడుతున్నాయి.ఈ నేపథ్యంలో సోమవారం హనుమకొండలోని కాలోజి కళాక్షేత్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై ప్రసంగిస్తూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్, రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

### ప్రజలకు రోడ్డు ప్రమాదాల పై
### అవగాహన కల్పిస్తున్న నేరడుగోమ్ము ఎస్సై నాగేంద్రబాబు



**దేవరకొండ: ఏప్రిల్ 13 (సాక్ష్యం)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక సందర్భంగా ఈరోజు నేరేడు గోమ్ములో రోడ్డు భద్రత వారోత్సవాలు గురించి సబ్ ఇన్స్పెక్టర్ నాగేంద్రబాబు మాట్లాడుతూ. రోడ్డు భద్రత విషయంలో బండ్లు తోలేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అలాగే మందు తాగిబండి నడపొద్దు అని హెల్మెట్ లేకుండా ద్విచక్రమానాలు నడపద్దని. మైనర్లకు వాహనాలు. ఇవ్వవద్దనిఅన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు జెడ్పిటిసిలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారులకు స్నేహ హస్తం అందించిన సీపీ



**హనుమకొండ 13 ఏప్రిల్ (సాక్ష్యం)** అరైవ్ అలైవ్ కార్యక్రమములో భాగంగా ఎల్కతుర్తి మండలం చింతల్ పల్లి గ్రామ సభకు గ్రామంలోకి అడుగిడుతున్న వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కు స్కూల్ బస్ లో వెళ్ళుతున్న విధ్యార్ధులు ఒక్కసారిగా బస్ కిటికీ ద్వారం నుండి పోలీస్ కమిషనర్ తో కరచాలనం కోసం విధ్యార్ధులు తమ చిట్టి చేతులను ముందుకు చాచగా పోలీస్ కమిషనర్ సైతం వెంటనే స్పందించి చిన్నారులకు కరచాలనం చేస్తూ ముందుకు సాగిపోవడంతో విధ్యార్ధులు ఒక్కసారిగా కేరింతలతో బస్ లో సందడి చేశారు.

## నూతన పాఠశాల భవనం నిర్మించాలి

రెగ్యులర్ టీచర్‌ను కెటాయించాలి

– రోడ్డెక్కిన విద్యార్థులు



**నూగురు వెంకటాపురం, ఏప్రిల్ 13, (సాక్ష్యం) ;** సమస్యలు పరిష్కరించాలని రోడ్డు పై బైటాయించి ధర్నా చేపట్టిన విద్యార్థులు. మండలంలోని భోదపూరం ప్రాధమికోన్న పాఠశాల సమస్యల వలయంగా మారిందని విసిగెక్కిన విద్యార్థులు సోమవారం రోడ్డు పై బైటాయించి నిరసన తెలిపారు. అంతేకాకుండా పాఠశాల శిథిలావస్థలో ఉండడంతో వెంటనే ఆ భవనాన్ని తొలగించి నూతన భవన నిర్మాణం చేపట్టాలని విద్యార్థులు నినాదాలు చేస్తూ రోడ్డెక్కారు. అంతేకాకుండా పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి రెగ్యులర్ టీచర్లను నియమించాలని కోరుతూ స్కూల్ బ్యాగులతో ప్రధాన రహదారి పై బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈ నిరసన కారణంగా ప్రధాన రహదారి పై వాహనాల రాకపోకలకు కొంతసేపు అంతరాయం కలిగింది. తమ సమస్యలు పరిష్కరించే వరకు వెనక్కి తగ్గేది లేదని విద్యార్థులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## విద్యుత్ కార్మికుల సమ్మె 6వ రోజు కొనసాగింపు



**నర్సంపేట, ఏప్రిల్ 13 (సాక్ష్యం న్యూస్ ):** నర్సంపేట పట్టణంలో విద్యుత్ కార్మికుల సమ్మె సోమవారం 6వ రోజుకు చేరుకుంది. టీవీ ఏఈ జేఏసీ నర్సంపేట డివిజన్ చైర్మన్, కన్వీనర్ దేవేందర్, సాంబయ్య, మొగిలిల భాను ప్రకాష్ ఆధ్వర్యంలో కార్మికులు పెద్ద సంఖ్యలో సమ్మెలో పాల్గొన్నారు. తమ హక్కుల సాధన కోసం కార్మికులు ఆందోళన కొనసాగిస్తూ నినాదాలు చేశారు. ఈ సమ్మెకు మద్దతుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఎండీ సలీం పాషా హాజరై కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ శాఖలో అన్‌మ్యాన్ ఆర్టిజన్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మెను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, శంకర్, మోహన్, అర్జీ, సదానంద్, జితేందర్, కొలిపాక రాజు, రఫీ, మణిదీపక్, తదితరులు పాల్గొని సమ్మెకు మద్దతు తెలిపారు.

## విద్యుత్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

– నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట ఏప్రిల్ 13 ( సాక్ష్యం న్యూస్ ) :** నర్సంపేట పట్టణంలోని విద్యుత్ కార్యాలయం ముందు కొనసాగుతున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సందర్శించి, విద్యుత్ కార్మికుల సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఆర్టిజన్స్, అన్‌మ్యాన్డ్ కార్మికులు, పీస్ రేట్, స్పాట్ బిల్, హమాలి కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత 6 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా విధులు బహిష్కరించి సమ్మె నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25 వేల మందికి పైగా వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న విద్యుత్ కార్మికులు సమ్మెలో ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో విద్యుత్ కార్మికుల పాత్ర కీలకమని గుర్తుచేశారు. వారి న్యాయమైన డిమాండ్లకు తాను ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటానని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో విద్యుత్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ తీసుకొచ్చిన నిర్ణయాన్ని కోర్టులో అడ్డుకున్నారని, అనంతరం కోర్టు కూడా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైందని పేర్కొన్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు పాదయాత్ర సమయంలో విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సుమారు 25 వేల మంది విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని నిలబెట్టుకోలేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న ఈ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కార్మికుల సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కళ్ళపెల్లి రవీందర్ రావు , జిల్లా నాయకులు, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు, కౌన్సిలర్లు, పట్టణ పార్టీ బాధ్యులు, వార్డు అధ్యక్షులు, పట్టణ నాయకులు, విద్యుత్ కార్మిక సంఘాల నాయకులు, జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజావాణి పిర్యాదుల పై అధికారులు సత్వరమే చర్యలు

– అదనపు కలెక్టర్ సీతారామా రావు






**సూర్యాపేట జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం ( ఏప్రిల్ 13 ):** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 40 దరఖాస్తులు,మున్సిపాలిటీ 13,డిపిఓ 5, డి డబ్ల్యు ఓ 2, మిగిలిన 35 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 95 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, డిఆర్డిఓ అడిషనల్ పీడీ సురేష్ ఇతర జిల్లా అధికారులు,తదితరులు హాజరైనారు

## కోర్టు బార్ అసోసియేషన్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**ఖేడ్ ఏప్రిల్ 13( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ హాల్‌లో భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను అధ్యక్షులు ఈ. మారుతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఈ. మారుతి రెడ్డి, కోశాధికారి ఎస్. సాయిలు, సీనియర్ న్యాయవాది భోజి రెడ్డి, న్యాయవాది మోహీద్ పటేల్, పోతుల సుధాకర్ తదితరులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన

### టెమ్రీస్ నారాయణఖేడ్ జూనియర్ కళాశాల విద్యార్థిని ఆమెన తబస్సుం



**ఖేడ్ ఏప్రిల్ 13( సాక్ష్యం న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ఫలితాల్లో బై.పి.సి (దీఖూజ) ఆంగ్ల మాధ్యమం విభాగంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, నారాయణఖేడ్ లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీకి చెందిన విద్యార్థిని ఆమెన తబస్సుం కల్హేర్ మండలం సంగారెడ్డి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయిలో టాపర్‌గా నిలిచింది. తన నిరంతర కృషి, అంకితభావంతో ఆమె ఈ అరుదైన ఘనత సాధించింది. ఆమెన తన పదో తరగతిలో 10/10 గ్రేడ్ సాధించగా, ఇంటర్ మొదటి సంవత్సరంలో 437/440 మార్కులు, తాజాగా వెలువడిన ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 994/1000 అత్యధిక మార్కులను సొంతం చేసుకుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆమె సాధించిన ఈ మార్కులు ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాయి. తన విజయం వెనుక తల్లిదండ్రులు ఇంతియాజ్ బేగ్ , ఆయెష బేగం ప్రోత్సాహం మరియు కాలేజీ ప్రధానోపాధ్యాయురాలు డి.మంజుల ,ఇతర ఉపాధ్యాయులు అందించిన బోధన ఉందని విద్యార్థిని తెలిపింది. భవిష్యత్తులో డాక్టర్ అయి, గ్రామీణ ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని ఆమె వెల్లడించింది."మీ అద్భుతమైన రచన శైలి మరియు అంకితభావంతో మీరు ఈ స్థాయికి చేరుకోవడం గర్వకారణం. ఆమే భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని కోరుకుంటున్నారు తల్లిదండ్రులు. "మీ విజయం నిరంతరం కొనసాగాలి. మీరు ఇంకా ఉన్నత స్థానాలకు చేరాలి."

## ప్రతి విఫలం విజయానికి పునాది

– డాక్టర్ దిగ్గే బాబు



**ఖేడ్ ఏప్రిల్ 13( సాక్ష్యం న్యూస్)** ప్రతి విఫలం విజయానికి పునాది అని గుర్తుంచుకోవాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జీవితంలో విజయానికి పరీక్షల ఫలితాలు మాత్రమే ప్రమాణం కాదని, ఒకసారి విఫలమయ్యామని జీవితమే ముగిసిపోయిందని భావించడం తప్పని అన్నారు. పట్టుదల, కృషి ఉంటే మళ్లీ ప్రయత్నించి మంచి ఫలితాలు సాధించడం సాధ్యమేనని తెలిపారు. ఇటీవల పరీక్షల ఫలితాల నేపథ్యంలో కొంతమంది విద్యార్థులు నిరాశకు గురై తప్పు ఆలోచనలు చేస్తున్నట్లు గమనిస్తున్నామని, అలాంటి ఆలోచనలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు ధైర్యం చెప్పి మానసికంగా బలంగా నిలబెట్టాలని కోరారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి, లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

## అగ్నిమాపకశాఖ అగ్ని నివారణ పట్ల అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ



**సూర్యాపేట జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం ( ఏప్రిల్ 13 ):** అగ్నిమాపకశాఖ నియమాలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా హోటల్ నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలని అదనపు కలెక్టర్ కె.సీతారామరావు సూచించారు..అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు అగ్ని నివారణ పట్ల అవగాహన పోస్టర్లను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటళ్లలో అగ్నిమాపక పరికరాలు అన్ని వేళలా పని చేసేలా ఉంచాలని, ప్రతి అంతస్తులో మెట్ల ద్వారాలు, అగ్నిమాపక పరికరాల స్థానం తెలిపే ఎస్కేప్ ప్లాన్ ఉంచాలని తెలిపారు. ఎయిర్ కండిషనర్ ద్వారా మంటలు వ్యాప్తి చెందకుండా డ్యాంపర్స్ ఏర్పాటు చేయాలని వాటిని ఆటోమేటిక్ డిటెక్టివ్ సిస్టంకు అనుసంధానం చేయాలని సూచించారు. విద్యుత్ వైరింగ్, స్విచ్ లు మరియు ఇతర పరికరాలు క్రమం తప్పకుండా చెక్ చేసుకోవాలని ఏమైనా లోపాలు ఉంటే సరి చేసుకోవాలని అన్నారు. సిబ్బంది అందరికీ హోటల్ ఎక్విప్మెంట్ పై శిక్షణ ఇవ్వాలని తెలిపారు. తరచూ మాక్ డ్రిల్స్ నిర్వహించాలని అగ్నిప్రమాద లాంటి అత్యవసర సమయంలో ఏ విధంగా ప్రవర్తించాలో శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు. వంట గదిలో అగ్నిప్రమాదం జరగకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ముఖ్యంగా ఎల్పిజి, సిలిండర్లో ఇతర వస్తువులు భద్రపరిచే చోట తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. హోటల్లో బస చేసే ముందు అని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా ప్రమాద సమయంలో బయటకు వెళ్లే మార్గాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోస్టర్ ఆవిష్కరణలో అగ్నిమాపక శాఖ అధికారి జానయ్య ముఖ్య ప్రణాళిక అధికారి కిషన్, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, అడిషనల్ పి.డి. సురేష్, డిఎంఓ నాగేశ్వర శర్మ, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, జిల్లా స్పోర్ట్స్ అధికారి వెంకట్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టేక్మాల్ మండలంలో తహసీల్దార్ సిబ్బంది నిర్లక్ష్యం

– 19 రోజులు గడిచినా ధ్రువపత్రాలు లేవు – "సర్వర్ డౌన్" సాకుతో టేక్మాల్ మండల ప్రజలతో ఆటలు!












**మెదక్,టేక్మాల్, ఏప్రిల్ 13, (సాక్ష్యం న్యూస్ ): –** టేక్మాల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో పరిస్థితి రోజురోజుకీ విషమంగా మారుతోంది. కులం, నివాసం, ఆదాయ ధ్రువపత్రాల జారీ విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన గడువులు పూర్తిగా పక్కనపెట్టి, సిబ్బంది నిర్లక్ష్య ధోరణితో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మీసేవా ద్వారా దరఖాస్తులు సమర్పించిన పౌరులు కార్యాలయానికి చేరుకున్న వెంటనే "సర్వర్ డౌన్... రేపు రండి" అనే ఒకే సమాధానం వినిపిస్తోందని బాధితులు వాపోతున్నారు. అయితే ఆ "రేపు" ఎప్పటికీ రాకపోవడంతో, ప్రజలు వారాల తరబడి తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**"సర్వర్ డౌన్"... లేక బాధ్యత డౌన్?**

ప్రతిరోజూ అదే సాకుతో పనులు వాయిదా వేయడం పై ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. టెక్నాలజీ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారా? లేక సిబ్బంది బాధ్యతారాహిత్యాన్ని దాచేందుకు ఈ సాకా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**కార్యాలయం చుట్టూ తిరుగుతున్న జనాలు – పనులు మాత్రం నిలిచిపోయాయి**

**విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, అడ్మిషన్ల కోసం...**

**నిరుద్యోగులు ఉద్యోగ దరఖాస్తుల కోసం...**

**పేద కుటుంబాలు ప్రభుత్వ పథకాల కోసం...**

అందరికీ అవసరమైన ఈ ధ్రువపత్రాలు రాకపోవడంతో మండల కార్యాలయం వద్ద ప్రజలు రోజులు గడుపుతున్నారు. "ఒక సర్టిఫికెట్ కోసం ఎన్ని సార్లు రావాలి? ఎన్ని రోజులు తిరగాలి?" అంటూ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**పర్యవేక్షణ ఎక్కడ? బాధ్యత ఎవరిది?**

మండల కార్యాలయంలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం, సిబ్బంది పనితీరుపై నియంత్రణ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల సేవ కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థ... ప్రజలకు భారంగా మారిందా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**బాధితుడి వాపోతూ..**

"తహసీల్దార్ కార్యాలయానికి వస్తున్నా... ప్రతి సారి 'రేపు రండి... సర్వర్ డౌన్ ఉంది' అని చెబుతున్నారు. ఇలా ఎన్ని రోజులు తిరగాలి? మా పనులు అన్నీ ఆగిపోయాయి," అంటూ టేక్మాల్ మండలం ఎల్లుపేట గ్రామానికి చెందిన పోతారాజు సురేందర్ ఆవేదన వ్యక్తం చేశాడు.

## నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి జిల్లా అధ్యక్షురాలు ఉమా,భరత్ చందర్ రెడ్డి








**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం (ఏప్రిల్ 13)** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలోని బంజారా గ్రామనికి చెందినటువంటి లబ్ధిదారులు, ఆరాల సురేష్ ఎ/శీ సుజాత ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశల కార్యక్రమంలో పాల్గొన్న,మహబూబాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఉమా,డిసిసి మాజీ అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి పేదలకు గౌరవప్రదమైన పక్కా గృహాలను అందించడం,ప్రతి కుటుంబానికి వారి స్వంత స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షలు రూపాయలను ఇస్తున్నామన్నారు. పేద కుటుంబాలు, ముఖ్యంగా దళితులు, గిరిజనులు, వికలాంగులు మరియు భూమిలేని వ్యక్తులకు విడతల వారికి కచ్చితంగా వారికి ఇల్లు ఇచ్చి ఈ యొక్క ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడు ఇందిరమ్మ నిర్మించుకునే విధంగా కృషి చేస్తానన్నారు,అదేవిధంగా ఈ విడతలో ఇందిరమ్మ ఇల్లులు రాని ప్రతి ఒక్కరికి రెండో విడతలో కచ్చితంగా సమకూచితమైన స్థానాన్ని కల్పించి వారి యొక్క ఇందిరమ్మ ఇల్లును కట్టుకునే వారి కలను నెరవేరుస్తామన్నారు. ఈ యొక్క కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడు బడుగు బలహీన పేద వర్గాలకు అండదండగా ఉంటుందన్నారు. ఈ యొక్క కార్యక్రమం అనంతరం గ్రామ సర్పంచ్ మాలోత్ హరికృష్ణ డిసిసి అధ్యక్షురాలు ఉమా అదేవిధంగా జిల్లా మాజీ అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి నీ శాలువతో సత్కరించారు. ఈ యొక్క కార్యక్రమంలో,బంజారా గ్రామ సర్పంచ్, మాలోతు హరిక్రిష్ణ, నెల్లికుదురు మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి,హలో బ్రదర్ మండల నాయకులు ఆకుతోట సతీష్, గ్రామ అధ్యక్షులు అనిల్, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వారాల సుధాకర్ అజ్జు రెడ్డి,వీరభద్రం.వెంకన్న కాంగ్రెస్ పార్టీ మహిళా మణులు, కార్యకర్తలు పాత్రికేయ మిత్రులు,తదితరులు పాల్గొన్నారు.



# హార్దిక్ పాండ్యకు లక్షల్లో జరిమానా..

వాంఖడే స్టేడియంలో ఆదివారం జరిగిన పోరులో ముంబై ఇండియన్స్ జట్టు అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. ప్రస్తుత సీజన్‌లో 20వ మ్యాచ్‌లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడిన ముంబై, 22 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. గతేడాది విజేతగా నిలిచిన బెంగళూరు జట్టు అద్భుత ప్రదర్శనతో ఈ సీజన్‌లో తన మూడవ విజయాన్ని నమోదు చేయగా, ముంబైకి ఇది వరుసగా మూడవ పరాజయం. సొంత మైదానంలో ఎదురైన ఈ ఓటమి జట్టు ప్రతిష్టను మసకబార్చింది. ఈ ఘోర పరాజయం తర్వాత కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు మరో చేదు వార్త అందింది. నిర్ణీత సమయంలో ఓవర్లను పూర్తి చేయడంలో విఫలమైనందుకు (స్లో ఓవర్ రేట్) భారత క్రికెట్ నియంత్రణ మండలి అతనిపై కఠిన చర్యలు తీసుకుంది. ఐపీఎల్ క్రమశిక్షణ నియమావళి ప్రకారం, ఒక మ్యాచ్‌లో ఓవర్ల వేగాన్ని పాటించకపోతే జట్టు కెప్టెనే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఈ మేరకు హార్దిక్ పాండ్యాకు 12 లక్షల రూపాయల జరిమానా విధిస్తున్నట్లు నిర్వాహకులు అధికారిక ప్రకటన విడుదల చేశారు. కేవలం ఓటమి మాత్రమే కాకుండా, హార్దిక్ తీసుకున్న కొన్ని నిర్ణయాలు కూడా విమర్శలకు దారితీశాయి. అనుభవజ్ఞుడైన బౌలర్ శార్దూల్ ఠాకూర్‌ను పది ఓవర్ల తర్వాత రంగంలోకి దించడంపై క్రీడా విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు. శార్దూల్ తన మొదటి ఓవర్‌లోనే వికెట్ తీసి సత్తా చాటినప్పటికీ, అతనికి ఆలస్యంగా బౌలింగ్ ఇవ్వడం వల్ల ప్రత్యర్థి జట్టు భారీ స్కోరు సాధించే అవకాశం లభించింది. సోషల్ మీడియాలో సైతం అభిమానులు హార్దిక్ కెప్టెన్సీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. క్రికెట్ నిబంధనల ప్రకారం, పరిమిత ఓవర్ల మ్యాచ్‌ల్లో 20 ఓవర్లను ఒక నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి. ఒకవేళ నిర్ణీత సమయం దాటినప్పటికీ ఓవర్లు పూర్తి కాకపోతే, అది క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా పరిగణిస్తారు. ఆదివారం నాటి మ్యాచ్ ముగియడానికి సాధారణం కంటే ఎక్కువ సమయం పట్టడంతో ప్రేక్షకులు కూడా ఇబ్బంది పడ్డారు. అందుకే తొలి తప్పుగా పరిగణిస్తూ హార్దిక్‌కు ఈ జరిమానా విధించారు.




## కెప్టెన్సీ నాకు కొత్త కాదు: ఇషాన్ కిషన్

కెప్టెన్సీ తనకు కొత్త కాదని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ఇషాన్ కిషన్ అన్నాడు. అండర్ 19 స్థాయి నుంచి తాను కెప్టెన్సీ చేస్తున్నానని గుర్తు చేశాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో ఉప్పల్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. టాస్ సందర్భంగా మాట్లాడిన ఇషాన్ కిషన్ తుది జట్టులో రెండు మార్పులు చేసినట్లు వెల్లడించాడు. 'మా తుది జట్టులో రెండు మార్పులు చేశాం. ప్రఫుల్ హింగే జట్టులోకి వచ్చాడు. నేను చాలా కాలంగా కెప్టెన్సీ బాధ్యతలు నిర్వహిస్తున్నాను. గతంలో భారత అండర్-19 జట్టుతో పాటు నా రాష్ట్ర జట్టుకు కూడా కెప్టెన్‌గా వ్యవహరించాను. సారథ్యం ఆట పట్ల మరింత ఏకాగ్రతతో ఉంచడంతో పాటు పరిస్థితులపై మంచి అవగాహన ఉండేలా చేస్తుంది. కెప్టెన్సీ అనేది వ్యక్తిగత ప్రదర్శన కంటే జట్టు ప్రదర్శనకే ప్రాధాన్యతనిస్తుంది. జట్టు కోసం మరిన్ని విజయాలు సాధించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. కెప్టెన్‌గా ఉంటూ జట్టు కోసం బాగా రాణిస్తే అది ఆటగాడి పరిణతిని చూపిస్తుంది. గత కొన్నేళ్లుగా సారథిగా నా ప్రదర్శన నేను మళ్ళీ భారత జట్టులోకి పునరాగమనం చేసేందుకు సహాయపడింది.'అని ఇషాన్ కిషన్ పేర్కొన్నాడు.మరోవైపు టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్ బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. ఇది మాకు కొత్త వికెట్. ఇది కొత్త వికెట్. ఇప్పటి వరకు వాడని పిచ్. కాబట్టి ఆరంభంలో కాస్త నెమ్మదిగా ఉండే అవకాశం ఉంది. ఈ మైదానంలో మేం చాలా సార్లు లక్ష్యాలను ఛేదించాం. 2024లో తృటిలో ప్లే ఆఫ్స్ అవకాశం కోల్పోయాం. ఈసారి అలా జరగకూడదని కోరుకుంటున్నాం. తుది జట్టులో రెండు మార్పుల ఉన్నాయి. బ్రిజేష్ స్థానంలో తుషార్ దేశ్‌పాండే వచ్చాడు. హెట్మెయర్‌కు విశ్రాంతి ఇచ్చి, ప్రిటోరియస్‌కు అవకాశం ఇస్తున్నాం.

## అంపైర్ తీరు పట్ల రోహిత్ శర్మ తీవ్ర అసహనం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 కీలక దశకు చేరుకుంది. ఆదివారంతో ప్రతి జట్టు కూడా నాలుగేసి మ్యాచ్‌లను ఆడేశాయి. ఇక ఆదివారం డబుల్ హెడర్స్ జరిగింది. మధ్యాహ్నం జరిగిన పోరులో లక్నో సూపర్ జెయింట్స్‌పై గుజరాత్ టైటాన్స్ నెగ్గగా.. రాత్రి జరిగిన హై స్కోరింగ్ పోరులో ముంబై ఇండియన్స్‌పై ఆర్సీబీ ఘనవిజయం సాధించింది. ముంబై ఇండియన్స్‌కు ఇది హ్యాట్రిక్ ఓటమి కావడం విశేషం. ఇక మ్యాచ్ సమయంలో రోహిత్ శర్మకు కోపం వచ్చింది. అది కూడా అంపైర్‌పై. తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. ఆ తర్వాత మ్యాచ్ ఆడుతూ గాయపడ్డాడు కూడా. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో 4 వికెట్లకు 240 పరుగులు చేసింది. అనంతరం ముంబై ఇండియన్స్ ఛేజ్‌కు దిగే సమయంలో అంపైర్లు బ్యాటర్ల బ్యాట్‌లను చెక్ చేశారు. ఈ క్రమంలో రోహిత్ శర్మ బ్యాట్‌ను చెక్ చేసే సమయంలో చెకింగ్ పరికరం బ్యాట్ మధ్యలో స్ట్రక్ అయ్యింది. ఆ పరికరం.. బ్యాట్ ఒక ఎండ్ నుంచి మరొక ఎండ్‌కు ఆగకుండా వెళ్లాలి. కానీ, రోహిత్ శర్మ బ్యాట్‌ను చెక్ చేసే సమయంలో చెకింగ్ పరికరం ఇరుక్కుపోయింది. పలుమార్లు అంపైర్ బలంగా పరికరాన్ని నెట్టే ప్రయత్నం చేశాడు. అయినప్పటికీ



అది వెళ్లలేదు. దాంతో అసహనానికి గురైన రోహిత్ శర్మ.. మీరు తప్పుగా పెడుతున్నారంటూ అంపైర్‌కు సూచించాడు. చివరకు డ్రెస్సింగ్ రూం నుంచి తిలక్ వర్మ వచ్చి చెకింగ్ పరికరంతో బ్యాట్‌ను చెక్ చేయగా.. అప్పుడు పరికరం ఒక ఎండ్ నుంచి మరొక ఎండ్‌కు వెళ్లి వచ్చింది. ఈ క్రమంలో తిలక్ వర్మ కూడా అంపైర్‌కు ఏదో చెబుతాడు. బహుశా ఎందుకు ఆ పరికరం ఇరుక్కుపోయిందనే దానిపై వివరణ ఇచ్చినట్లున్నాడు.అయితే దీనిపై అభిమానుల్లో భిన్నాభిప్రాయాలు వస్తున్నాయి. పక్కన ఉన్న రికెల్టన్ బ్యాట్‌ను చెక్ చేసినపుడు చెకింగ్ పరికరం సులభంగా కదిలింది కదా.. రోహిత్ బ్యాట్ విషయంలో ఎందుకు కదల్లేదంటూ కామెంట్స్ పెడుతున్నారు. రూల్స్ అందరికీ ఒకేలా ఉండాలంటున్నారు. రోహిత్ బ్యాట్ విషయంలో ఏదైతే జరిగిందో అది వేరే ప్లేయర్‌కు జరిగి ఉంటే బ్యాట్ మార్చాలని అంపైర్లు తెగేసి చెప్పేవారని కానీ, అక్కడ రోహిత్ కాబట్టి అతడు ఏమన్నా పడాల్సి వస్తుందని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. క్రికెట్‌కు ఇది మంచిది కాదని.. రూల్స్ విషయంలో అక్కడ ధోని ఉన్నాడా? లేదంటే కోహ్లీ ఉన్నాడా.. రోహిత్ ఉన్నాడా? అని చూడరాదని.. అందరినీ ఒకేలా ట్రీట్ చేయాలంటూ కామెంట్స్ చేస్తున్నారు. బ్యాట్ క్లియరెన్స్ వచ్చిన తర్వాత రోహిత్ శర్మ క్రీజులో మెరుపులు మెరిపించలేకపోయాడు. 13 బంతుల్లో 19 పరుగులు చేశాడు. అనంతరం రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు.బ్యాటింగ్ చేస్తూ రోహిత్ శర్మ తొడ కండరాల గాయంతో ఇబ్బంది పడ్డాడు. ఫిజియోల సాయంతో బ్యాటింగ్ కొనసాగించే ప్రయత్నం చేసినా.. తీవ్ర నొప్పితో విలవిలలాడాడు. దాంతో అతను రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. దాంతో 57 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యానికి బ్రేక్ పడింది.

# టీ20లో విరాట్ కోహ్లీ రికార్డ్

విరాట్ కోహ్లీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో రికార్డులు సృష్టిస్తున్నాడు. ముంబై ఇండియన్స్ జట్టుపై ముంబై వేదికగా ఆడుతూ అరుదైన ఘనత సాధించాడు. ముంబై ఇండియన్స్ పై వెయ్యి పరుగులు చేసిన మొదటి క్రికెటర్‌గా కోహ్లీ చరిత్రలో నిలిచాడు. ఛాంపియన్స్ లీగ్ టీ20, ఇండియన్ ప్రీమియర్ లీగ్ రెండింటిలోనూ కలిపి ముంబై జట్టుపై కింగ్ కోహ్లీ వెయ్యి పరుగులు పూర్తి చేశాడు. ఈ ఘనత సాధించిన ఏకైక క్రికెటర్‌గా నిలిచాడు. వాంఖడే మైదానంలో ఆదివారం రాత్రి జరుగుతున్న మ్యాచ్‌లో 20 పరుగులు చేయడంతో కోహ్లీ ఈ ఘనత సాధించాడు. ఈ విషయంలో అతను భారత బ్యాటర్లు కేఎల్ రాహుల్, శిఖర్ ధావన్‌లను అధిగమించాడు. ఈ జాబితాలో ఏబీ డివిలియర్స్, డేవిడ్ వార్నర్ ఎక్కువ దూరంలో లేరు. విరాట్ రికార్డు మాత్రం చారిత్రాత్మకమైనది. ఎందుకంటే అతను ఒకే జట్టు తరపున ఆడుతూ ప్రత్యర్థి జట్టుపై ఏకంగా వెయ్యి పరుగులు పూర్తి చేశాడు. కేఎల్ రాహుల్ ముంబైకి వ్యతిరేకంగా వెయ్యి పరుగులు చేయడానికి కేవలం 23 పరుగుల చేరువలో ఉన్నాడు. అయితే కోహ్లీ మాత్రం ఒకే జట్టుకు ఆడుతూ ఈ ఫీట్ నమోదు చేసిన ఏకైక క్రికెటర్. ముంబై: రన్ మేషిన్ విరాట్ కోహ్లీ 2026లో రికార్డులు సృష్టిస్తున్నాడు. ముంబై ఇండియన్స్ జట్టుపై ముంబై వేదికగా ఆడుతూ అరుదైన ఘనత సాధించాడు. ముంబై ఇండియన్స్ పై వెయ్యి పరుగులు చేసిన మొదటి క్రికెటర్‌గా కోహ్లీ చరిత్రలో నిలిచాడు. ఛాంపియన్స్ లీగ్ టీ20, ఇండియన్ ప్రీమియర్ లీగ్ రెండింటిలోనూ కలిపి ముంబై జట్టుపై కింగ్ కోహ్లీ వెయ్యి పరుగులు పూర్తి చేశాడు. ఈ ఘనత సాధించిన ఏకైక క్రికెటర్‌గా నిలిచాడు వాంఖడే మైదానంలో ఆదివారం రాత్రి జరుగుతున్న మ్యాచ్‌లో 20 పరుగులు చేయడంతో కోహ్లీ ఈ ఘనత సాధించాడు. ఈ విషయంలో అతను భారత బ్యాటర్లు కేఎల్ రాహుల్, శిఖర్ ధావన్‌లను అధిగమించాడు. ఈ జాబితాలో ఏబీ డివిలియర్స్, డేవిడ్ వార్నర్ ఎక్కువ దూరంలో లేరు. విరాట్ రికార్డు మాత్రం చారిత్రాత్మకమైనది. ఎందుకంటే అతను ఒకే జట్టు తరపున ఆడుతూ ప్రత్యర్థి జట్టుపై ఏకంగా వెయ్యి పరుగులు పూర్తి చేశాడు. కేఎల్ రాహుల్ ముంబైకి వ్యతిరేకంగా వెయ్యి పరుగులు చేయడానికి కేవలం 23 పరుగుల చేరువలో ఉన్నాడు. అయితే కోహ్లీ మాత్రం ఒకే జట్టుకు ఆడుతూ ఈ ఫీట్ నమోదు చేసిన ఏకైక క్రికెటర్. ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో విరాట్ కోహ్లీ 4 వేర్వేరు జట్లపై వెయ్యికి పైగా పరుగులు చేశాడు. కోహ్లీ చెన్నై సూపర్ కింగ్స్‌పై 1174 పరుగులు చేయగా, పంజాబ్ కింగ్స్‌పై 1159 పరుగులు చేశాడు. కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌పై కూడా వెయ్యికి పైగా పరుగులు చేసి సరికొత్త రికార్డులు నమోదు చేస్తున్నాడు. ముంబై ఇండియన్స్‌తో ఆదివారం జరుగుతున్న మ్యాచ్‌కు ముందు విరాట్ కోహ్లీ ముంబై ఇండియన్స్‌పై 922 పరుగులు చేశాడు. ఇతర టోర[illegible]లలోనూ ముంబైపై పరుగులు చేశాడని తెలిసిందే. ముంబైకి వ్యతిరేకంగా వెయ్యి పరుగులు పూర్తి చేయడానికి ఆదివారం జరిగిన మ్యాచ్‌లో 78 పరుగులు చేయాల్సి ఉంది. చరిత్రలో 8 వేలు లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసిన ఏకైక బ్యాటర్ కోహ్లీనే.






# ఐపీఎల్ నుంచి రోహిత్ శర్మ ఔట్.. !?

ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఆదివారం సాయంత్రం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ లో ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్‌కు చేదు జ్ఞాపకాన్ని మిగిల్చింది. డిఫెండింగ్ ఛాంపియన్ బెంగళూరు చేతిలో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న సంగతి తెలిసిందే. దీంతో ఇప్పటి వరకు 4 మ్యాచ్ లు ఆడిన ముంబై టీం కేవలం ఒక్క మ్యాచ్ లోనే గెలిచి, 3 మ్యాచ్ లు ఓడిపోయింది. ఈక్రమంలో ముంబై జట్టుకు మరో బిగ్ షాక్ తగిలింది. రోహిత్ శర్మకు తొడ కండరాల గాయం (హామ్‌స్ట్రింగ్) కావడం జట్టును మరింత కష్టాల్లోకి నెట్టింది. ఇన్నింగ్స్ ప్రారంభంలో 13 బంతుల్లో 19 పరుగులు చేసిన రోహిత్, క్రీజులో ఉన్నంతసేపు అసౌకర్యంగా కనిపించాడు. ముంబైలోని విపరీతమైన ఉక్కపోతకు తోడు గాయం తీవ్రత పెరగడంతో, ఫిజియోతో చర్చించిన అనంతరం ఆయన మైదానాన్ని వీడాల్సి వచ్చింది.మ్యాచ్ ముగిసిన తర్వాత వెస్టిండీస్ ఆటగాడు షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ మాట్లాడుతూ, రోహిత్ గాయం ఎంత తీవ్రంగా ఉందో ప్రస్తుతానికి ఖచ్చితంగా చెప్పలేమని పేర్కొన్నాడు. ఇది అభిమానుల్లో కొంత ఆందోళన రేకెత్తించింది. అయితే, తాజాగా అందుతున్న నివేదికల ప్రకారం రోహిత్ శర్మకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. సోమవారం నాడు ఆయనకు స్కానింగ్ పరీక్షలు జరుగుతాయని, ఆ ఫలితాల ఆధారంగానే తదుపరి మ్యాచ్‌లలో ఆయన భాగస్వామ్యంపై స్పష్టత వస్తుందని సమాచారం. పంజాబ్‌తో మ్యాచ్‌కు దూరం కానున్నారా?: ముంబై ఇండియన్స్ తమ తదుపరి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. అయితే, జట్టు యాజమాన్యం రోహిత్ విషయంలో ఎటువంటి రిస్క్ తీసుకోవాలని అనుకోవడం లేదు. ఒకవేళ గాయం స్వల్పమైనది అయినప్పటికీ, ముందు జాగ్రత్త చర్యగా పంజాబ్‌తో జరిగే మ్యాచ్‌లో ఆయనకు విశ్రాంతినిచ్చే అవకాశం ఉంది. ఐపీఎల్ సుదీర్ఘమైన టోర్నీ కావడంతో, కీలకమైన చివరి దశ మ్యాచ్‌ల కోసం రోహిత్‌ను సంపూర్ణ ఆరోగ్యంతో ఉంచాలని ముంబై యోచిస్తోంది.రోహిత్ శర్మ వంటి అనుభవజ్ఞుడైన ఆటగాడు దూరం కావడం ముంబై బ్యాటింగ్ లైనప్‌కు పెద్ద లోటు. ఓపెనింగ్‌లో ఆయన ఇచ్చే మెరుపు ఆరంభాలు జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తాయి. ఇప్పుడు ఆయన స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారు, ముంబై తిరిగి విజయాల బాట ఎలా పడుతుంది అనేది ఆసక్తికరంగా మారింది. అభిమానులు మాత్రం తమ అభిమాన ఆటగాడు త్వరగా కోలుకుని మైదానంలోకి అడుగుపెట్టాలని కోరుకుంటున్నారు.

## కొత్త వివాదంలో చిక్కుకున్న యుజ్వేంద్ర చాహల్

టీమిండియా లెగ్ స్పిన్నర్, ప్రస్తుతం పంజాబ్ కింగ్స్ తరఫున ఐపీఎల్ 2026లో ఆడుతున్న యుజ్వేంద్ర చాహల్ ఓ కొత్త వివాదంలో చిక్కుకున్నాడు. బోల్డ్ నటిగా పేరు తెచ్చుకున్న తానియా ఛటర్జీ.. చాహల్ తనకు ఇన్‌స్టాగ్రామ్‌లో పర్సనల్ మెసేజ్ పంపాడంటూ సంచలన ఆరోపణలు చేసింది. దీనికి సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా



వైరల్ అవుతోంది. ఈ వీడియోలో ఆమె తన ఫోన్‌ను మీడియా ప్రతినిధులకు చూపిస్తూ.. చాహల్ తన ఫోటోకు స్పందిస్తూ .."ఆప్ క్యూట్ హో" (మీరు చాలా క్యూట్‌గా ఉన్నారు) అని మెసేజ్ చేసినట్లు పేర్కొంది. ఉల్లు, గందీ బాత్ వంటి ఓటీటీ సిరీస్‌ల ద్వారా పాపులర్ అయిన తానియా ఛటర్జీ.. ఈ విషయాన్ని కెమెరాల ముందు బయటపెట్టారు. చాహల్ పంపిన మెసేజ్ ను తాను చాలా ఆలస్యంగా చూశానని.. అందుకే చాహల్‌కు రిప్లై ఇవ్వదని తానియా వివరించారు. ఈ సమయంలో కెమెరామెన్లు ఆమెను ఆటపట్టిస్తుండగా.. తానియా సిగ్గుపడుతూ కనిపించారు. అయితే ఈ ఆరోపణలపై యుజ్వేంద్ర చాహల్ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వలేదు.ఈ వార్త బయటకు రాగానే నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయి కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. కొందరు యుజ్వేంద్ర చాహల్ ప్రవర్తనను తప్పుబడుతూ విమర్శలు గుప్పిస్తుంటే.. మరికొందరు మాత్రం ఇది కేవలం పబ్లిసిటీ కోసమే చేస్తున్న చౌకబారు పని అని కొట్టిపారేస్తున్నారు. ప్రస్తుతం ఏఐ కాలంలో ఇలాంటి ఫేక్ చాట్‌లు సృష్టించడం పెద్ద కష్టమేమీ కాదని.. వార్తల్లో నిలవడానికి నటి ఇలాంటి పనులు చేస్తోందని చాహల్ అభిమానులు మండిపడుతున్నారు. గతంలో ధనశ్రీ వర్మతో విడిపోయిన తర్వాత యుజ్వేంద్ర చాహల్ వ్యక్తిగత జీవితం తరచుగా వార్తల్లో నిలుస్తూనే ఉంది.వ్యక్తిగత జీవితంలో వివాదాలు ఉన్నప్పటికీ.. మైదానంలో యుజ్వేంద్ర చాహల్ పంజాబ్ కింగ్స్



తరఫున కీలక పాత్ర పోషిస్తున్నారు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక వికెట్లు(224) తీసిన బౌలర్‌గా రికార్డు సృష్టించిన యుజ్వేంద్ర చాహల్‌ను పంజాబ్ కింగ్స్ రూ.18 కోట్లకు రీటైన్ చేసుకుంది. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో పంజాబ్ జట్టు ఈ సీజన్లో అద్భుతంగా రాణిస్తూ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉంది. తన తదుపరి మ్యాచ్‌లో భాగంగా ఏప్రిల్ 16న వాంఖడే స్టేడియంలో పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్టుతో తలపడనుంది.

# అట్టహాసంగా "తెరచాప" చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ - ఏప్రిల్ 17న విడుదల

అనన్య క్రియేషన్స్ బ్యానర్ పై కైలాష్ దుర్గం నిర్మాతగా తెరకెక్కుతున్న చిత్రం 'తెరచాప'. జోయల్ జార్జ్ దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంలో నవీన్ రాజ్ శంకరపు, పూజ సుహాసిని, శ్రీలు ముఖ్యపాత్రలో నటించగా రాజీవ్ కనకాల, పృధ్వీరాజ్, జగదీష్ ప్రతాప్ బండారి, ఫిష్ వెంకట్, జబర్దస్త్ అశోక్, నాగి, అప్పారావు, రైసింగ్ రాజు, రాజేష్ భూపతి, నాగ వంశీ, శ్రీనివాస్ నేస, చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషించారు. అజీమ్, వెంకట్ సినిమాటోగ్రాఫర్లుగా పనిచేసిన ఈ చిత్రానికి ప్రజల్ క్రిష్, ఎం.ఎల్ రాజా సంగీతాన్ని అందించారు. రాజు బొడసింగి ఎడిటింగ్ చేయగా జీవన్ జార్జ్ కోరియోగ్రఫీ చేశారు. ప్రమోషన్స్ కి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. సాంగ్స్, టీజర్, ట్రైలర్ కి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఏప్రిల్ 17వ తేదీన ఈ సినిమా విడుదల కానున్న సందర్భంగా చిత్ర బృందం అట్టహాసంగా ప్రీ రిలీజ్ వేడుక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నటుడు రాజీవ్ కనకాల మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి



వచ్చిన మీడియా మిత్రులకు, అతిధులకు, ప్రేక్షకులకు అందరికీ నా నమస్కారం. నిర్మాత కైలాష్ గారు ఎంతో కష్టపడి తన సొంతదైన డబ్బును మా పై, జార్జ్ పై, అలాగే నవీన్ పై ఉన్న నమ్మకంతో సినిమా చేశారు. ఈ సినిమాలో నాతోపాటు ఎందరో సీనియర్ నటులు నటించారు. అలాగే కొత్త వారు కూడా నటించారు. మండుట ఎండలో సముద్ర తీరాన ఇసకలో చెప్పులు లేకుండా నటించడం అనేది ఎంతో కష్టమైన పరిస్థితి. అటువంటి పరిస్థితులలో కూడా నవీన్ రాజ్ చాలా కష్టపడి నటించారు. శారీరకంగానే కాకుండా మానసిక ఒత్తుడులు ఎన్ని ఉన్నా కూడా ఆయన వాటిని ఎదిరించి నిలబడ్డారు. అంత కష్టపడి నటించినా ఈ సినిమాను తన తండ్రికి అంకితం చేస్తున్నాను అని నాతో అన్నప్పుడు నేను ఎంతో ఆనందపడ్డాను. ఇటువంటి ఇవ్వాలని ప్రేక్షకులంతా ఎంకరేజ్ చేసి ఈ సినిమాను గణ విజయం చేస్తారని నమ్ముతున్నాను" అన్నారు. 30 ఇయర్స్ పృధ్వీరాజ్ మాట్లాడుతూ... "నేను ఇప్పటికీ ఎన్నో చిత్రంలో నటించినప్పటికీ ఈ సినిమా నాకు ప్రత్యేకమైనది. ఈ చిత్ర బంధం అంతా కలిసి ఎంతో కష్టపడి సముద్ర తీరాన మత్స్యకారుల జీవితాలు ఎలా ఉంటాయో ప్రజలందరికీ తెలిసే విధంగా చేశారు. నా కూతురు శ్రీలు ఈ సినిమాలో ఒక ముఖ్య పాత్ర పోషించడం అలాగే నేను ఆ సినిమాలో భాగం కావడం నాకు ఈ సినిమా పట్ల మరింత ప్రత్యేకతను పెంచింది. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు.



## "తిమ్మరాజుపల్లి టీవీ" ప్యూర్ సస్పెన్స్ డ్రామా మూవీ

**సినిమా ఆద్యంతం నెక్స్ ఏం జరుగుతుంది అని సీట్ ఎడ్జ్ లో కూర్చుని చూస్తారు- దర్శకుడు వి. మునిరాజు**

న్యూ టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తూ హీరో కిరణ్ అబ్బవరం సుమైర స్టూడియోస్ తో కలిసి తన కేఏ ప్రొడక్షన్స్ పై నిర్మిస్తున్న సినిమా "తిమ్మరాజుపల్లి టీవీ". తేజ వేల్పుచర్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంతో సాయి తేజ్, వేద జలంధర్ హీరో హీరోయిన్స్ గా పరిచయమవుతున్నారు. "తిమ్మరాజుపల్లి టీవీ" చిత్రంతో వి.మునిరాజు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే పీరియాడిక్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా ఈ నెల 17న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు దర్శకుడు వి.మునిరాజు. – దర్శకుడు కావాలనేది నా కల. ఇండస్ట్రీకి వచ్చాక జాబ్ కోసం ఆన్ లైన్ ఎడిటింగ్ చేయడం మొదలుపెట్టాను. కొంతకాలం ఆన్ లైన్ ఎడిటింగ్ చేస్తుంటే డైరెక్షన్ అనే కలకు దూరంగా ఉండిపోతున్నా అనిపించింది. దాంతో ఒక స్క్రిప్ట్ అనుకుని దాన్ని ఊరికి వెళ్లి అక్కడి వాళ్లతో డెమో షూట్ చేశాను. తిరిగొచ్చి ఇక్కడ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ చేయించాను. ఆ తర్వాత మీటర్ మూవీ షూటింగ్ టైమ్ లో కిరణ్ అబ్బవరం గారు పరిచయం అయ్యారు. ఆయన ఏం చేస్తున్నావు అని అడిగారు. అలా మాటల్లో నా డెమో మూవీ గురించి చెప్పాను. ఆయనకు నచ్చి కథ ఏంటని అడిగారు. స్క్రిప్ట్ చెప్పాక పూర్తిస్థాయిలో డెవలప్ చేయి మనం మూవీ చేద్దామని అన్నారు. అలా "తిమ్మరాజుపల్లి టీవీ" మూవీకి తొలి అడుగులు పడ్డాయి – "తిమ్మరాజుపల్లి టీవీ" కథకు స్ఫూర్తి నేను చిన్నప్పుడు చూసిన ఘటనలే. నేను చూసిన మనుషుల క్యారెక్టర్ లు, వారి భావోద్వేగాలు, నా చిన్నప్పటి అనుభవాలు ఇవన్నీ ఈ మూవీలో చిత్రీకరించాను. నేను తెరపై ఒక చెప్పాలనుకున్నప్పుడు అది నా ఊరి కథే ఎందుకు కాకూడదు అనిపించింది. మా ఊరికి మొదటిసారి టీవీ వచ్చినప్పుడు మాఊరికి దగ్గరలోని థియేటర్ కదిలి వచ్చిందా అనే భావన నాలో కలిగింది. ఇది ప్రతి ఊరి కథ. 40 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ టీవీ నేపథ్యంగా నేను చూసిన ఘటనలు చూసే ఉంటారు. ఊరి మనుషులు, వారి మధ్య అహం వంటి అంశాలు చూపిస్తూనే చివరలో మంచి ఎమోషనల్ కంటెంట్ చెబుతున్నాం. – ఈతరం జెన్ జీ కిడ్స్ కు కూడా మా సినిమా బాగా నచ్చుతుంది. ఎందుకంటే ఈతరం పిల్లలకు అప్పటి మన క ల్చర్, స ంప్రదాయాలు తెలియవు, అప్పుడు మనమంతా ఎలా ఉండేవాళ్లమో తెలియదు. కాబట్టి మా సినిమాలోని వాతావరణం అంతా వాళ్లకు కొత్తగా ఉంటుంది. ఈతరం పిల్లలు చూడని ప్రపంచం, చూడని విషయాలు మా మూవీలో ఆకట్టుకుంటాయి. – ప్యూర్ సస్పెన్స్ డ్రామా



చిత్రమిది. సినిమా ప్రారంభం నుంచి చివరి వరకు నెక్ట్స్ ఏం జరుగుతుంది అని సీట్ ఎడ్జ్ లో కూర్చుని చూస్తారు. చివరకు మంచి ఎమోషనల్ ఫీల్ తో థియేటర్ నుంచి బయటకు వస్తారు.రాయలసీమ నేపథ్యంగా కథ సాగుతుంది. మా ఊరు తిమ్మరాజుపల్లి. అదే ఊరిలో రియల్ లొకేషన్స్ లో షూటింగ్ చేశాం. మీరు చూసే పాటలన్నీ మా ఊరు చుట్టుపక్కల రూపొందించినవే. – రియలిస్టిక్ అప్రోచ్ తో ఈ సినిమాను తెరకెక్కించాను. కమర్షియల్ సినిమాల మేకింగ్ స్టైల్ వేరు. నేను సాధ్యమైనంత సహజంగా, అలాంటి వాతావారణంలో సినిమాను తెరకెక్కించాను. సైరత్, జునూన్ లాంటి మరాఠీ చిత్రాలు నాకు ఇష్టం. అలాగే సత్య చిత్రాన్ని కనీసం వందసార్లు చూసి ఉంటా. మేకింగ్ పరంగా మా మూవీ సర్ ప్రైజ్ చేస్తుంది. ఆరేడు నిమిషాల సింగిల్ టేక్ సీన్స్ చేశాం. కిరణ్ అబ్బవరం లాంటి ప్రొడ్యూసర్ దొరకడం నాకే కాదు మా టీమ్ అందరి అదృష్టం. ఇలాంటి చిన్న చిత్రానికి ఇంత మంచి రిలీజ్ ఇస్తున్నారు. నన్ను కిరణ్ గారు చాలా బిలీవ్ చేశారు. ఆయన నాపై పెట్టుకున్న నమ్మకంతో మరింత బాధ్యతగా సినిమాను తెరకెక్కించాను. కంటెంట్ బాగున్న ఎన్నో చిన్న చిత్రాలను ప్రేక్షకులు ఆదరించారు. కొత్త వాళ్లం మేము చేసిన ఈ సినిమా న్యూ ఏజ్ ఫిలిం మేకింగ్ గా పేరు తెచ్చుకుంటుంది. – మా మూవీలో నటించిన వారిలో ఏపీ తెలంగాణ నుంచి పలు జిల్లాల నుంచి వచ్చిన వారున్నారు.సురభి వంటి నాటకాల నుంచి వచ్చిన ఆర్టిస్టులున్నారు. ఈ సినిమా నాలాంటి ఎంతోమంది కొత్త వాళ్ల కల.మా మూవీ సక్సెస్ అయితే మరింతమంది కొత్త వాళ్లను నిర్మాతలు నమ్మే పరిస్థితి ఏర్పడుతుంది. అవకాశాలు పెరుగుతాయి. మా సన్నిహితులు, తెలిసిన వాళ్ల కోసం కొన్ని షోస్ వేసుకున్నాం. మూవీ చూసినవాళ్లందరికీ నేను చెప్పాలనుకున్న పాయింట్ కనెక్ట్ అయ్యింది. – పర్ ఫార్మెన్ పరంగా ప్రతి ఆర్టిస్ట్ చాలా బాగా చేశారు.హీరో హీరోయిన్స్ సహా అందరి నటన ఆకట్టుకుంటుంది. మీకు మూవీలో ప్రతి ఒక్కరూ కీలకమైన క్యారెక్టర్ లాగే అనిపిస్తారు. అట్మాస్ సహా టెక్నికల్ గా క్వాలిటీగా మూవీ చేశాం. ప్రతి పాట దేనికది భిన్నంగా ఉండేలా ప్లాన్ చేసుకున్నాను. ప్రస్తుతం ఐదారు కథలు సిద్ధం చేసుకున్నాను. మన చుట్టూ ఉన్నస్టోరీస్ ను తెరకెక్కించాలనేది నా కోరిక.

## సెన్సార్ కార్యక్రమాల్లో "ఆర్ కే దీక్ష" మూవీ,

అతి త్వరలో రిలీజ్ : దర్శక నిర్మాత డా. ప్రతాని రామకృష్ణ గౌడ్

ఆర్ కె ఫిలిమ్స్, సిగ్ధ క్రియేషన్స్ బ్యానర్‌లో డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ దర్శక నిర్మాతగా డి ఎస్ రెడ్డి సమర్పణలో ఢీ, జోడి ఫేమ్ అక్సఖాన్, అలేఖ్య రెడ్డి హీరోయిన్స్ గా, కిరణ్ హీరోగా నటిస్తున్న చిత్రం "ఆర్ కే దీక్ష". ఈ చిత్రంలో తులసి, అనూష,కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ ఇతర కీలక పాత్రలు పోషించారు. "ఆర్ కే దీక్ష" సినిమా ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. ఈ చిత్రాన్ని త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తామని దర్శక నిర్మాత డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో హీరోయిన్ అక్సాఖాన్ మాట్లాడుతూ – "ఆర్ కే దీక్ష" మూవీలో నటించే అవకాశం కల్పించిన రామకృష్ణ గౌడ్ గారికి థ్యాంక్స్. ఈ మూవీ తర్వాత వీరి కాంబినేషన్ లోనే మహిళా కబడ్డీ మూవీ చేస్తున్నాను. "ఆర్ కే దీక్ష" సినిమాలో నంది నంది అనే సాంగ్ చేశాను.ఈ పాట నంది అవార్డ్స్ నేపథ్యంగా సాగుతుంది. ఈ పాట మీ అందరినీ బాగా ఆకట్టుకుంటుంది. మా చిత్రానికి మీ సపోర్ట్ అందించాలని కోరుకుంటున్నా అన్నారు. నటి తులసి మాట్లాడుతూ – నేను ఈ చిత్రంలో హీరోయిన్ ఫ్రెండ్ క్యారెక్టర్ లో నటించాను. ఈ మూవీలో అక్సాఖాన్, అలేఖ్యరెడ్డి కాంబినేషన్ లో నా సీన్స్ ఉంటాయి. "ఆర్ కే దీక్ష" సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు. చిత్ర సమర్పకులు డీఎస్ రెడ్డి మాట్లాడుతూ– దీక్ష పట్టుదలగా పనిచేస్తే ఏదైనా సాధించగలం అనే మంచి సందేశాన్నిస్తూ ఈ చిత్రాన్ని నిర్మించాం. ఈ చిత్రంలో నటించిన ప్రతి ఒక్కరూ మంచి గుర్తింపు తెచ్చుకుంటారు. వాళ్లు తమ పర్ ఫార్మెన్స్ లతో మిమ్మల్ని ఆకట్టుకుంటారు. దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన జవాన్లను కీర్తిస్తూ ఒక మంచి దేశభక్తి గీతాన్ని మా సినిమాలో రూపొందించాం. త్వరలోనే ఈ చిత్ర రిలీజ్ డేట్ ను ప్రకటిస్తాం అన్నారు. దర్శకనిర్మాత డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ – మా "ఆర్ కే దీక్ష"



సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ పనులు జరుగుతున్నాయి.సెన్సార్ కార్యక్రమాలు పూర్తి కాకుండా రిలీజ్ డేట్ అనౌన్స్ చేయలేం కాబట్టి ఆగాం. త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తాం. నిర్మాతగా నాకు ఇది 44వ సినిమా, దర్శకుడిగా 9వ సినిమా. ఈ చిత్రంలో నాలుగు ఫైట్స్, నాలుగు సాంగ్స్ ఆకట్టుకుంటాయి.ఫైట్స్ రవి మాస్టర్ అద్భుతంగా కొరియోగ్రాఫ్ చేశారు. అలాగే సాంగ్స్ లో ఒక పాట స్పెషల్ గా మన జవాన్ల ధైర్యసాహసాలను త్యాగాన్ని చెబుతూ రూపొందించాం. ఆ పాటను మధుప్రియ పాడింది. అలాగే నంది నంది అనే పాటలో అక్సాకాన్ డ్యాన్సులు హైలైట్ అవుతాయి. ఆమె డ్యాన్సులతో పాటు ఫైట్స్ కూడా చేసింది. ఈ సినిమా నిర్మాణంలో డీఎస్ రెడ్డి గారు మాకు సపోర్ట్ గా నిలిచారు. విలన్ గా జమ్మూ కాశ్మీర్ కు చెందిన రోహిత్ శర్మ నటిస్తున్నారు. పలు ఇంజినీరింగ్ కాలేజ్ లు, రామానాయుడు స్టూడియోలో చేసిన సీన్స్ అన్నీ చాలా బాగా వచ్చాయి. ఈ చిత్రంతో కిరణ్, అక్సా ఖాన్, అలేఖ్య రెడ్డి, తులసి అందరికీ మంచి పేరుస్తుంది. దీక్ష సినిమా రిలీజ్ అయ్యాక మహిళా కబడ్డీ మూవీ స్టార్ట్ చేస్తాం. అన్నారు.

## సమ్మర్‌లో మూడు కొత్త సినిమాలు

ఈ వేసవి వేడిలో ప్రేక్షకులకు కూల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించేందుకు టాలీవుడ్‌లో చిన్న సినిమాలు సిద్ధమవుతున్నాయి. విలేజ్ కామెడీ ఎంటర్‌టైనర్స్ నుంచి ప్రేమ కథల వరకు విభిన్న జానర్లతో థియేటర్లలో



సందడి చేసేందుకు కొన్ని ఆసక్తికర చిత్రాలు ఏప్రిల్ మూడో వారంలో విడుదలకు రెడీ అయ్యాయి. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నిర్మాతగా పరిచయం అవుతున్న తొలి చిత్రం తిమ్మరాజుపల్లి టివి. 90ల నాటి నేపథ్యంలో రూపొందిన ఈ విలేజ్ కామెడీ ఎంటర్టంల్గ÷నర్ అప్పటి జీవనశైలిని, గ్రామీణ వాతావరణాన్ని గుర్తు చేసేలా ఉ ండబోతోంది. కొత్త ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దాదాపు కొత్త నటీనటులతో ఈ సినిమాను తెరకెక్కించారు. సాయితేజ్, వేద జలంధర్ హీరో హీరోయిన్లుగా పరిచయం అవుతుండగా, దర్శకుడు వి. మునిరాజు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా ఏప్రిల్ 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. విభిన్న కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న హీరో తిరువీర్ నటిస్తున్న తాజా చిత్రం పాపం ప్రతాప్. ఈ సినిమాలో పాయల్ రాధాకృష్ణ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఓ జంట జీవితంలో కేవలం నాలుగు రోజుల్లోనే ఎదురయ్యే సమస్యల చుట్టూ కథ తిరుగుతుందని సమాచారం. దర్శకుడు ఎస్పీ దుర్గా నరేశ్ తెరకెక్కించిన ఈ చిత్రంలో అజయ్ ఘోష్, రఘుబాబు, ప్రసాద్ బెహర వంటి నటులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా కూడా ఏప్రిల్ 17న విడుదల కానుంది. యువ హీరో నాగశౌర్య నటించిన 'బ్యాడ్ బాయ్ కార్తీక్' చిత్రం ఈ వారం ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు రామ్ దేశినా తెరకెక్కించిన ఈ యూత్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో హీరోయిన్‌గా విధి నటించింది. దాదాపు మూడు సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న ఈ సినిమా చివరికి విడుదలకు సిద్ధమైంది. ఏప్రిల్ 17న థియేటర్లలో రిలీజ్ కానుండగా, యూత్ ఆడియన్స్‌ను ఆకట్టుకునే అంశాలతో రూపొందిన ఈ మూవీపై మంచి అంచనాలు ఉ న్నాయి. ఇదే రోజున 'తెరచాప' అనే మరో చిన్న సినిమా కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం పెద్ద సినిమాల మధ్య చిన్న సినిమాలకు అవకాశాలు తగ్గుతున్నప్పటికీ, మంచి కథ, సహజమైన నటన ఉ ంటే ప్రేక్షకులు ఆదరిస్తారని మేకర్స్ నమ్ముతున్నారు. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్, యూత్‌ను టా÷-గ్గ÷ట్ చేస్తూ ఈ సినిమాలు తెరకెక్కడం విశేషం. ఏప్రిల్ మూడో వారం థియేటర్లలో చిన్న సినిమాల సందడి మొదలవుతుండగా, వీటిలో ఏ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందో చూడాలి.

## మెగా బ్రదర్ నాగబాబు చేతుల మీదుగా "చిరంజీవి" సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్

కికు యనమల, కశిష్ ఖాన్ జంటగా నటిస్తున్న సినిమా "చిరంజీవి". ఈ చిత్రంలో తనికెళ్ల భరణి,ఈశ్వరీ రావు, గోపరాజు రమణ,శ్రీకాంత్ భరత్, వైవా రాఘవ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను కికు ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై దీప్తి నడిమింటి నిర్మిస్తున్నారు.సాయి వెంకట్ దర్శకత్వం వహిస్తున్నారు."చిరంజీవి" సినిమా వేసవి విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా ఈ చిత్ర టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను మెగా బ్రదర్ నాగబాబు చేతుల మీదుగా లాంఛ్ చేశారు.ఈ సందర్భంగా నాగబాబుకు చిత్ర బృందం కృతజ్ఞతలు తెలిపారు. డెక్స్ట్రో కార్డియా (కుడివైపు గుండె ఉండే అరుదైన పరిస్థితి)తో ఉండే చిరు అనే యువకుడు తన జీవితంలో ఎదురైన సంఘర్షణలను, సవాళ్లను, అరుదైన పరిస్థితిని ఎలా తట్టుకుని నిలబడ్డాడు , తను అనుకొన్నవి ఎలా సాధించాడు అనేది ఈ చిత్రంలో ఆద్యంతం ఇంట్రెస్టింగ్ గా, ఇన్స్ పైరింగ్ గా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు సాయివెంకట్. ప్రేక్షకులను ఎంగేజ్ చేసే అన్ని ఎలిమెంట్స్ తో సమ్మర్ రిలీజ్ కు రాబోతోందీ చిత్రం. త్వరలోనే "చిరంజీవి" సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నారు.

## #గోపీచంద్33 కు పవర్ ఫుల్ టైటిల్ 'భరతవర్ష'- ఎపిక్ గ్లింప్స్ రిలీజ్

హీరో టి. గోపీచంద్, సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చారిత్రక యాక్షన్ డ్రామా #గోపీచంద్33తో తన కెరీర్‌లో ఒక కొత్త శకంలోకి అడుగుపెడుతున్నారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ నిర్మాత శ్రీనివాస చిట్టూరి నిర్మాణంలో, పవన్ కుమార్ సమర్పణలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్, గోపీచంద్ కెరీర్ లో అత్యంత ప్రతిష్టాత్మక చిత్రాలలో ఒకటిగా రూపుదిద్దుకుంటోంది. చిత్ర నిర్మాతలు పవర్ ఫుల్ గ్లింప్స్ ద్వారా సినిమా టైటిల్‌ను ఆవిష్కరించారు. క్రీ.శ. 642 నేపథ్యంలో సాగే ఈ గ్లింప్స్, శూల భూమిలో ప్రారంభమై, అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో కట్టిపడేసింది. భారీ యుద్ధ సన్నివేశాలు, యుద్ధంలో ఆరితేరిన యోధుల క్లోజప్‌లు, కత్తులు, గొడ్డళ్లు, అగ్నిజ్వాలల మధ్య జరిగే పోరాటాలు కనువిందు చేసే విజువల్ ఫీస్ట్ ని అందించాయి. భరత భూమికి



(భారతదేశానికి) ప్రతీకగా నిలిచే 'భరత వర్ష' టైటిల్ రివిల్ కావడం పవర్ ఫుల్ గా వుంది. "భరతవర్ష" చిత్రం అద్భుతమైన విజువల్స్, ప్రొడక్షన్ డిజైన్, గత యుగాన్ని ఎంతో నైపుణ్యంతో పునర్నిర్మించిన తీరు అద్భుతంగా వుంది. దర్శకుడు సంకల్ప్ రెడ్డి తన విజన్ ని అద్భుతంగా ప్రతిబింబిస్తూ, భారత చరిత్రలో ఎక్కువగా పరిశీలించని ఒక అధ్యాయాన్ని గొప్పగా ఆవిష్కరించారు. భారీ స్థాయి, భావోద్వేగపూరిత కథనం, గొప్ప యాక్షన్ సన్నివేశాలతో ఈ చిత్రం ఆకట్టుకునేలా రూపుదిద్దుకుంటోంది. హీరో గోపీచంద్ ఈ చిత్రంలో యోధుడి పాత్ర కోసం కంప్లీట్ ట్రాన్స్ఫర్మేషన్ అయ్యారు. ఆయన ఫిజిక్, నటన, స్క్రీన్ ప్రెజెన్స్—అన్నీ కలిసి పాత్రను ఎంతో నిజాయితీగా కనిపించేలా చేశాయి. ఇది ఆయన గత చిత్రాల నుండి పూర్తిగా భిన్నమైన పాత్రగా నిలుస్తోంది. హీరోయిన్‌గా రీతూ వర్మ నటిస్తున్నారు. టెక్నికల్ గా ఈ చిత్రం అత్యున్నత స్థాయిలో రూపొందుతోంది. సినిమాటోగ్రాఫర్ సౌందర్ రాజన్ చారిత్రక వాతావరణాన్ని ఎంతో జీవంగా చూపించగా, ప్రొడక్షన్ డిజైనర్ చిన్న ఆనాటి కాలాన్ని ప్రతిబింబించే సెట్స్‌ను సృష్టించారు. అనుదీప్ దేవ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ విజువల్ ఎమోషన్ ని మరింత ఎలివేట్ చేసింది. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ నిర్మాణ విలువలు అద్భుతంగా వున్నాయి. భారీ స్థాయి, నిజాయితీతో కూడిన కథనం, ఎమోషన్స్ అన్నీ కలిసిన "భరత వర్ష" ఒక గొప్ప చారిత్రక చిత్రంగా రూపుదిద్దుకుంటోంది. షూటింగ్ దాదాపుచివరి దశకు చేరుకోగా, పోస్ట్ ప్రొడక్షన్ వేగంగా కొనసాగుతోంది. భరత వర్ష భారతీయ సినిమాల్లో గుర్తుండిపోయే హిస్టారికల్ డ్రామాగా నిలవబోతోంది.

Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/A2380